ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక



4 అణాలు

18-6-'52



ଶିଳ୍ପୀ - [illegible]

సంవత్సర చందా
రు. 12-0-0
విడిప్రతి 4 అ.

ఆంధ్రపత్రిక
సచిత్రవారపత్రిక
Founder : K. NAGESWARA RAO

సంపుటము 44
సంచిక 41
18-6-52


నందన జ్యేష్ఠ బహుళ ఏకాదశి బుధవారము

వ్యాఖ్యలు, విమర్శలు :

రేషనింగ్, కంట్రోళ్ల రద్దు

మద్రాసు రాష్ట్రంలో ఆహార ధాన్యాలపై కంట్రోలు, రేషనింగ్ ఎట్టకేలకు ఎత్తివేశారు. ఈ సుదినం కోసం ధాన్యం ఉత్పత్తి చేసేవారు, ఆ ధాన్యాన్ని వినియోగించుకొనేవారు, ధాన్యసేకరణలోను, ఆహారధాన్యాల పంపిణీలోను నియుక్తులైవున్న అధికారులు యిన్ని ఏండ్లుగా ఎదురు చూస్తున్నారు. ధాన్యంపై కంట్రోలు అమలులో వున్నంత కాలమూ, వుత్పత్తిదారుడు తను పడ్డకష్టానికి తగినంత ఆదాయం రావటంలేదని ఆందోళన పడేవాడు. తప్పని సరిగా తన పంటలో హెచ్చుభాగాన్ని ప్రభుత్వాధికారులకు అప్పగించి, అందుకుగాను తనకు రావలసిన రొక్కంకోసం కనిపెట్టుకు కూర్చొని నానా యాతనలు పడేవాడు. ధాన్యంసేకరించబోయిన అధికారులకైనా అన్నిచోట్లా ఒకేమాదిరి ఆదరణ లభించిందనటానికి వీలులేదు. అంత కష్టంతో సేకరించిన ధాన్యమైనా రాష్ట్రం మొత్తానికి ఎన్నడూ చాలేదు. అందువల్ల విధిగా రేషన్ చెయ్యవలసివచ్చింది. ఎవరికి కావలసినంతవారు కొనుక్కోవటానికి వీలులేకుండా 'యిచ్చినంతతోనే సరిపెట్టుకోండి, లేకపోతే వుపవాసం వుండండి' అంటే ఎవరూ అందుకు ఒప్పుకోరు. ఆ విధంగా రాష్ట్ర సమష్టి శ్రేయస్సుకోసమే ఏర్పడినదే అయినా, రేషనింగ్ విధానం అందరి దృష్టిలోనూ అవాంఛనీయమే అయింది. నానాదేశాల నుంచీ నానా రకాల బియ్యం తెప్పించి, ఒకవారం 8 ఔన్సులు, ఆ పైవారం 5 ఔన్సుల చొప్పున యిస్తూవుంటే బియ్యం మీదే ప్రతికేవాళ్ళకు వైరాగ్యం తోచింది.

ధాన్యం రవాణాలపైఅన్ని రకాల నిబంధనలున్నా అడపతడపా అయా ప్రాంతాల నుంచీ బియ్యం, రేషనింగ్ ప్రాంతాలలోకి ప్రవహిస్తూనే వుండేది. అలా దొంగిచాటుగా, చేరవెయ్యటంవల్ల అధికారుల హస్తగతమైన బియ్యం అదృశ్యమైపోతూ వుండగా అన్ని గండాలూ తప్పించుకు వట్టణాలకు వచ్చిన బియ్యం ధరలు హెచ్చుగా వుంటటంలో ఆశ్చర్యం లేదు. ఎంత హెచ్చుధర అయినా తలలు తాకట్టు పెట్టి అన్నగత ప్రాణులైనవారు ఆ బియ్యాన్ని కొన్నారు; వస్త్రాలు గడువు కొన్నారు. ఏవిధంగా చూసినా ఎవరి విషయం ఆలోచించినా అందరికీ కంటక ప్రాయంగావుంటున్న రేషనింగ్,



ముఖ్యమంత్రి
శ్రీ సి. రాజగోపాలాచారిగారు

కంట్రోళ్లు తొలగిపోయాయన్న వార్త వినటానికి చాలా సొంపుగా వుంటుంది

రేషనింగ్ కంట్రోలు ఏ దేశంలో అయినా అమలులో వున్నాయంటే, ఆ దేశంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడి వున్నాయనేది సూత్రప్రాయమైన అర్థం. అలాంటప్పుడు మనదేశంలో యీ రేషన్ కి ఏండ్లకు పైగా అమలులో వున్నదంటే మూ ఎనిమిది ఏండ్ల పొడుగునా మన రాష్ట్రంలో అంతటి అసాంతర పరిస్థితులు వుంటూనేవున్నాయా? ఆ అసాంతర పరిస్థితులు ఏమిటి? మొదట్లో కొన్ని సంవత్సరాలు యుద్ధంతో సరిపోయింది. యుద్ధం ముగిసేక అయినా పరిస్థితి బాగుపడుతుందేమో అనుకొంటే ప్రకృతి ప్రతికూలించి వరుసగా 5 ఏండ్లపాటు వానలు కురవలేదు. అసలు, మనదేశంలోకల్లా బియ్యం విషయంలో, మద్రాసు, బీహారు - యీ రెండు రాష్ట్రాలే బాగా తరుగురాష్ట్రాలు. అవి కాక మనదేశం మొత్తానికి సంబంధించి

ఈవారం ముఖ్యవిషయాలు

చిన ఆహార స్వయం పోషకత్వాన్ని గురించి ప్లానింగ్ కమిషన్‌వారు వెలిబుచ్చిన అభిప్రాయం ప్రకారం ఎటూ, మన దేశంలో కంట్రోళ్ళు అనులో వుండటం తప్పనిసరి. మద్రాసు ముఖ్యమంత్రి రాజాజీ గతసంవత్సరం నాటి రాత్రి రేషనింగ్ ఎత్తివేస్తామంటూ చేసినటువంటి ప్రకటన చేసే నిమిషం వరకూ లేని ఆహారపరిస్థితి అలాగే వుండగా, అంతలో రేషనింగ్ ఎత్తివేసి ప్రభుత్వం తనబాధ్యతలను తప్పించుకోవటానికి వీలుగా వచ్చిన మార్పులు ఏమిటన్న ప్రశ్న వస్తున్నది.


ఈ ప్రశ్నకు రాజాజీ కొంతవరకు సమాధానాలు యిచ్చారు. మొదటి కారణం, రాష్ట్రంలో తక్కువ లభిస్తున్న [illegible] బియ్యం నిలవవుంటోంది. మరొక 2 లక్షల టన్నుల బియ్యం కేంద్ర ప్రభుత్వం నుంచి మనరాష్ట్రానికి రానున్నది. [illegible] ప్రకారం ఈ మొత్తం కనీసం [illegible] నెలల [illegible] [illegible] అందబోతున్నది. అంతేకాక [illegible] సంబంధించి [illegible] కొన్ని వున్నాయి. ప్రజల జీవితావసర వస్తువులతో వ్యాపారం చేయటానికి కూడా హృదయం వుండాలంటుంది, పాప భీతి వుంటుందని [illegible] అంటారు. అ

[illegible] ఎంతవరకు నిజమో తెలియదు. మనకు [illegible] వస్తుంది. రాజాజీ అయినా అనుమానాలు [illegible] [illegible] ప్రాణాలు [illegible] విషయంలో [illegible] వ్యక్తి కాదు. ప్రస్తుతం [illegible] విషయంలో [illegible] [illegible] ఎవరివల్లను అంత పెద్ద [illegible] చేయగలిగారు [illegible] రేషన్ ఎత్తివేయటానికి మంచి అవకాశమని రాజాజీ భావించి వుండవచ్చు.

రేషనింగ్ అమలులో వున్న రోజుల్లోనే [illegible] గడ్డు రోజులుగా వుండేవి. దేశంలో కరువు [illegible] [illegible] పంటలు [illegible] ఇవన్నీ విస్మరించరాని యథార్థ విషయాలే అయినా రాజాజీ అంతటి మేధావి అర్థాంతరంగా రేషన్ ఎందుకు ఎత్తివేశారా అని విస్మయం [illegible] [illegible] ఆహారశాఖ మంత్రి [illegible] చేసిన హెచ్చరిక మరింత

ఆశ్చర్యాన్ని కల్పించవచ్చు కూడా.

ఎవరు ఎంత [illegible] ప్రజల ఆహారానికి, నాయకుల రాజకీయాలకు [illegible] వుండటం తప్పదు. [illegible] ఎన్నికల ఫలితాలను [illegible] [illegible] బియ్యం విషయంలో ప్రజలు పడుతున్న యిబ్బందులు ప్రతి [illegible] ప్రచారానికి పెద్ద ఆలంబన [illegible] [illegible] రాజాజీ రేషనింగ్ ఎత్తివేయటంలో [illegible] పార్టీలవారు ఏకకంఠంతో [illegible] కమ్యూనిస్టులు మాత్రం [illegible] పనిఅంటున్నారు. [illegible] పోరాటం [illegible] (ప్రకటన చెయ్యలేదు.) రాష్ట్రంలో వున్న ఆహార పరిస్థితి అంత నిరుత్సాహజనకంగా వుంటే కేంద్రం కూడా [illegible] రాష్ట్ర ప్రభుత్వం బియ్యంకోసం [illegible] [illegible] [illegible] ప్రజలకు [illegible] పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ప్రచారసమయాల్లో [illegible] బ్లాక్ మార్కెట్ [illegible] బ్లాక్ మార్కెటు



[illegible] 7వ తేదీన ఢిల్లీకి తిరిగివచ్చిన సందర్భంలో భారత సాంస్కృతిక ప్రతినిధివర్గానికి ఢిల్లీ విమానాశ్రయంవద్ద మిత్రులు స్వాగతమిచ్చినప్పటి చిత్రం. ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన శ్రీమతి విజయలక్ష్మీ పండిట్, దుర్గాబాయి, ఆచార్య నరేంద్రదేవ్, ఎం. చలపతిరావు ప్రభృతులు ఇందులో వున్నారు.

చేసే అవసరమే లేకపోతే ధరలు వాటి అంతట అవే ఉత్పత్తి వినియోగాల నిష్పత్తి ననుసరించి సర్దుబాటు కాగలవనీ ప్రజలలో ఒక ఆశ ప్రబలింది. ఆ విధమైన ప్రచారం చేసినవారి ఆశలు, వారి ప్రచారాలను నమ్మిన ప్రజల ఆశలు ఎంతవరకు సరిఅయినవో ఇప్పుడు రాజాజీ ప్రయోగించిన యీ అస్త్రంతో ఋజువు కాగలవు.

వర్తకులలో స్వార్థం పెచ్చుపెరిగి బహిరంగ మార్కెట్టులో ప్రజల కొనుగోలుకు కావలసినంత ధాన్యం రాకపోతుందేమోనని రాజాజీ ప్రత్యామ్నాయమైన మరి కొన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్రాన్నంతటినీ ఆరుమండలాలుగా విభజించారు. ఒక్కొక్క మండలంలోనూ కొన్ని తరుగు జిల్లాలను, ఒకటి రెండు మిగులు జిల్లాలతో జతపరిచి, యీ మండలంలో ఆహారధాన్యాలు ఎక్కడికి పడితే అక్కడకు, ఎంత అంటే అంత, రవాణా చేసుకోవచ్చునని ప్రభుత్వం అనుమతించింది. ఒక మండలంనుంచి మరొక మండలానికిధాన్యం తెచ్చుకోవాలంటే మాత్రం పెర్మిట్లు కావాలి. అదైనాభారీమోతాదులు అయితేనే. నెత్తిమూటలు తెచ్చుకొనేవారికి యిక్కడకూడా ఎటువంటి అభ్యంతరం వుండదు. ఇలా అవ్వందువల్ల కృష్ణా, పశ్చిమగోదావరిజిల్లాల విషయంలో కొంతపేచీ రాకమానదు. ఈరెండు జిల్లాలు హైదరాబాదు సరిహద్దునవున్నాయి. హైదరాబాదులో బియ్యం రేషన్ హీనంగా వుంటున్నది. అంటే—ఈరెండు జిల్లాలలోని వర్తకులు వీలున్నంతమటుకు నెత్తిమూటలద్వారా అటు ఆ హైదరాబాదు రాష్ట్రంలోకే బియ్యాన్ని చేరవేసి ఎక్కువ సంపాదించాలని పాటుపడతారు కానీ, ఎక్కడో చెంగల్పట్టులో ప్రజలకు తిండిగింజలు దొరకటంలేదని వాళ్లు ఎంతమాత్రమూ తహతహ పడరు. మండలాల విభజన విషయంలోకూడా ఒక చిన్న పేచీ వున్నది. రాళ్లు పండుతున్న రాయలసీమ జిల్లాలు నాలుగింటికీ, ఎక్కువభాగం మెట్టప్రాంతమే అయివున్న గుంటూరుజిల్లా ఒక్కటీ బియ్యం ఎలా సరఫరాచేయగలదో అర్థం కావటంలేదు.

వెనుక 1947 లో ఒకసారి యిలానే కంట్రోలుఎత్తివేశారు. మళ్ళా ఆరునెలలు గడవకుండానే తిరిగి కంట్రోళ్లు అమలు జరపక ప్రభుత్వానికి తప్పలేదు. అదంతా వ్యాపారస్థుల చలవే. వ్యాపారస్థుల మనస్తత్వం 1947 లో ఎల్లావుందో యిప్పుడూ అలానే వుంటుంది కానీ, వేరేవిధంగా వుంటుం దనుకోవటానికి వీలులేదు. ఈ వర్తకుల చేతుల్లో యిప్పుడు అంతగా రొక్కం లేకపోవటం నిజమే కావచ్చుకానీ, నలుగురు వర్తకులూ కూడ బలుక్కొని వీలైనన్ని విధాల నగదు పోగుచేసి ప్రజల నోటినుంచి అన్నాన్ని దూరంగా తీసుకుపోగలరు. రేషన్ ఎత్తివేశాం కనుక యిక ప్రజల తిండిసమస్యను గురించిన బాధ్యత మాకేమీ లేదని కూర్చోక, ప్రభుత్వం యిలాంటి చర్యలను పసిగట్టి ముందుగా నిర్దాక్షిణ్యంగా అణచివేయక పోతే దేశం అల్లకల్లోలం కాకతప్పదు.

ఆంధ్రరాష్ట్ర సమస్య:

రోజురోజుకీ పత్రికలలో వచ్చే ప్రకటనలను చూస్తుంటే ఆంధ్రరాష్ట్రం మనకు దగ్గరకు వస్తున్నదో, దూరం పోతున్నదో తెలియటంలేదు. ఇకనైనా రాష్ట్రం వస్తే బాగుండునని మనం ఎలా అనుకుంటున్నామో, రాష్ట్రవిభజనచేసే అధికారం వున్న ప్రధాని నెహ్రూ ప్రభృతులుకూడా యీ సమస్య త్వరగా తీరిపోతే బాగుండునని వారూ అనుకొంటున్నారు. ఈ అనుకోటాలన్నీ ఏకమైతే ఆంధ్రరాష్ట్రం రావచ్చు. ఆంధ్రరాష్ట్ర విభజనకు అడ్డంగా వున్న ఆ ఒకటి రెండు అంతరాయాలు తీరిపోతే ఆంధ్రరాష్ట్రం రావటం తేలికేనని నెహ్రూ అన్నారు. ఆ అంతరాయాలు చిన్నవి కావు; చాలా పెద్దవి. ఆంధ్రరాష్ట్రం ఇన్నేళ్లుగా రాకపోవటానికి, ఇంకా ఎన్నేళ్లయినా రాకుండాపోవటానికీ ఆ రెండు అంతరాయాలే చాలు. మద్రాసు వదులుకొంటే మూడు నెలల్లో రాష్ట్రం తెప్పిస్తామని సంజీవరెడ్డిగారు అనేకసార్లు అంటున్నారు. మద్రాసులోని ఆంధ్రులు, ఆంధ్రనాయకులు మాకు మద్రాసులేని ఆంధ్రరాష్ట్రం అక్కరేలేదు పొమ్మన్నారు. ఎవరేమంటున్నా స్వామీ సీతారాం మాత్రం మళ్ళా


(46–వ పేజీ చూడండి)

రచయితలకు మనవి

రచయితలు తమ రచనలను సిరాతో కాగితానికి ఒకే వైపున వ్రాసి పంపవలెనని మనవి. తమ రచనలను త్రిప్పి పంపగోరువారు, మూడు కాన్ల స్టాంపులను రచనలతోనే చేర్చి పంపవలెనని కోరుతున్నాము. అలా స్టాంపులను రచనలతో చేర్చి పంపనిచో త్రిప్పిపంపుట సాధ్యముకాదు.

కొంతమంది తమ రచనలను ఏ కారణములవల్ల ప్రచురించలేదో ప్రశ్నిస్తూ లేఖలు వ్రాస్తున్నారు. అట్టి కారణాలను వివరించుట సాధ్యముకాదని రచయితలు గుర్తింపవలెనని ప్రార్థిస్తున్నాము.

—సంపాదకుడు.



"ఏమండీ మిమ్మల్నే"

"............"

"పిలుస్తుంటే పలుకరేమండి"

"............"

"రాత్రింబగళ్లు రాతతప్పితే రాగిదమ్మిడి వచ్చేదిలేదు."

ఆఖరుమాట అమరయ్య చెవిలోదూరిన అరగంటకు తలయెత్తి భార్య ముఖములోకి సాభిప్రాయముగా చూచాడు. చిట్కా, అవర్జాలతో చిరకాలమునుంచి చివికిపోయిన అమరయ్యబుర్రకు భార్యమాటల లోని భావము బోధపడక, ఆమెవంక అర్థ రహితంగా చూస్తూ "అయితే! అసలు విషయం ఏమిటి?" అని అడిగాడు.

"ధరలన్నీ పూర్తిగా పడిపోయినయ్యట. చూచారా" అంది భార్య భ్రమరాంబ, చేతి లోని వార్తాపత్రిక భర్త కందిస్తూ. ధరలు పడిపోవటమువల్ల ఏ పట్టణములోని వర్తకుల కెంత నష్టము కల్గిందీ అంచనాలతో ఉన్న ఆ శీర్షికవంక అతను ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

"అయితే చూడండి! ధరలన్నీ పూర్తిగా తగ్గిపోయినయికదా, రోజూ మీరు వెచ్చాలు తెచ్చేకొట్లో మామూలు రేట్లే వేస్తున్నాడేమండి" అంది పద్దుపుస్తకము తీసి చూస్తూ.

"బజార్లో ధర తగ్గితే, మనకు మాత్రం వస్తువులధర తగ్గించడూ? నీ పిచ్చి కాకపోతే"

"మీ పిచ్చిలో సగము నాకూ అబ్బింది. పిచ్చిగాకపోతే ధర పడిపోయిందో అని దేశమంతా గోలపెట్టుంటే మామూలు రేట్లకే మనకెందు కంట గట్టాడు"

అమరయ్య ఆలోచనలో పడ్డాడు. భార్య చెప్పింది నిజమేమో అనిపించింది- లేకపోతే పత్రికలవాళ్లు కేంపట్టింది పనికి మాలిన రాతలు రాయటానికి? కాస్తో కూస్తో చదువుకుని వ్యాపారానుభవం ఉన్న తన కంటె భార్య నయమనిపించింది.

"అడిగిన మాటకు సమాధానం చెప్పకుండా ఆలోచనలో పడటం మీకెప్పుడూ అలవాటే. పాలు, పెరుగువాళ్లు నా ప్రాణాలు తీస్తున్నారు. ఫస్టు తారీఖుపోయి పదిరోజులయినా మీకు యింకా జీతంరాలేదు. ఇవ్వాళయినా జీతమడిగి తీసుకుని రండి."

"నన్నుమాత్రం ఏంచెయ్యమంటావు చెప్పు. రాత్రింబగళ్లు యంత్రంలాగ పని చేస్తున్నా జీతం యివ్వవచ్చేసరికి షావుకారుకి కష్టంకల్గి ఏవో సాకులు చెప్పి కాలయాపన చేస్తాడు. ఇవ్వాళ గట్టిగా అడిగి వస్తాను. సరేనా" అన్నాడు చేతిలోని అవర్జా పుస్తకాన్ని అవతలపెట్టూ.

"నాకు కట్టుకోటానికి సరైన గుడ్డలేదు సరేకదా, పిల్లలకయినా షట్టుమని రెండు చొక్కాలు లేవు. ఎప్పుడడిగినా ధరలు మండిపోతున్నై, తగ్గంగానె తెస్తానంటారు. ప్రక్కయిళ్లవాళ్ళంతా పదేసి చీరెలు కొనుక్కున్నారు. ప్రక్కభాగంలోని పంకజాక్షి పట్టుచీర కొనుక్కుంది. పెరుగుపోసే పేరిందేవి నెక్లెస్ చేయించుకున్నది. మనకంటె అదే నయం. నగలు, నాణ్యాలు లేకపోతే మానె కడుపునిండా భోజనంకూడా లేదు. బట్టలకు కూడా ధర తగ్గి కొనేవాళ్లు లేక గోలపెట్టు న్నారుట. ఇవ్వాళ పనిదానికయినా ఒక చొక్కాగుడ్డ పట్టుకురండి"

భార్య ఉపన్యాసము విని ఒక్క నిట్టూర్పువిడిచాడు. తన పూర్వచరిత్ర అంతా ఒక్కసారి గుర్తుకు వచ్చింది.

అమరయ్య తండ్రి అయిదెకరాల మాగాణీ, ఆరుదూలాల మండువా లోగిలి కొడుక్కు అప్పగించాడు. స్కూల్ ఫైనల్ దాకా చదువు చెప్పించి మంచి సంబంధం చూసి పెళ్లిచేసి కళ్లుమూశాడు. తండ్రి పోవటంతో సంసారబాధ్యత నెత్తినపడ్డది. పుట్టి పెరిగిన ఊళ్ళోనే ఉండి వ్యవసాయము చేస్తూ కాలము గడుపుదామనుకున్నాడు. పల్లెటూరి రాజకీయాలలో పడకుండా ప్రక్కకు తప్పుకోటం సాధ్యము కాదని తెలుసుకోటానికి అతని కెంతో కాలం పట్టలేదు. పంటకాల్వ తగాదా దగ్గరనుంచి, పక్కా రాజకీయాలవరకు ఆ గ్రామములోని రెండు ముఠాలవారికి ప్రముఖపాత్ర ఉంటుంది. ఆ పార్టీలలో చేరకుండా ఆ గ్రామములో ఉండటం అసంభవం. ఉన్న ఊరువదిలి ఉద్యోగ ప్రయత్నంమీద పడ్డాడు. డిగ్రీలు ఉన్నవారికే దిక్కులేని ఈ రోజుల్లో అమరయ్యకు మొర ఆలకించేవాడే అగుపించలేదు. బస్తీ కాపురానికీ, ఉద్యోగమిప్పిస్తామన్నవారి ఉదరాలు నింపటానికీ అయిదెకరాలు ఆఖరయింది. భార్య వంటిమీద బంగారంకూడా హారతి కర్పూరంవలె హారించిపోయింది.

ఆఖరికి నలభైరూపాయల జీతంమీద షావుకారుగుమాస్తా గిరీ దొరికింది. సంవత్సరానికి రూపాయిచొప్పున జీతం వృద్ధిఅయింది. అయిదు సంవత్సరాలు నెమ్మోడ్చిపనిచేస్తే అయిదురూపాయల జీతం పెరిగింది. ఉదయం ఏడుగంటలనుంచి రాత్రి ఏడుగంటలవరకు కొట్లో పని చెయ్యటం, రాత్రి యింటికివచ్చి రాతపని చూట్టం అతగాడి నిత్యవిధులు. గవర్నమెంటువారి ఉత్తరువుప్రకారం పనిచేయవలసినది ఎనిమిది గంటలే. కాని అది ఎక్కడా అచరణలో ఉండదు.

"ఆలోచనకు అంతులేకుండా ఉంది. ఏడుగంటలు కావస్తున్నది. కొట్టుకు వెళ్ళండి" అన్న భార్య మాటలు, ఆలోచనా సముద్రములో ఉన్న అమరయ్యను ఒడ్డుకు చేర్చినై.

"చూడు భ్రమరం! ఇవ్వాళ జీతము తీసుకుంటాను. జీతముతోపాటు ప్రతిఏడు నాకు యిచ్చేబోనసుకూడా యివ్వమని అడుగుతాను. వచ్చేటప్పుడు నీవు కోరిన వన్నీ తెస్తాను, సరేనా"!

"ఒకనెల జీతమేమిటండీ బోనసు; కార్మికులకు మూడు, నాల్గు నెలల బోనసు యిస్తారని వార్తాపత్రికల్లో వేస్తారే; మీ కారు ఒకనెలేనా యిచ్చేది?"

"నీవు రోజూ పేపరుచదవటంకూడా నా ప్రాణంమీదకే వచ్చింది ఇచ్చేవాళ్లు నాల్గు నెలలుకూడా యిస్తారు. ఇవ్వనివాళ్లుకూడా యిచ్చినట్లే చెప్తారు. అది అంతా అంకెల గారడీ. నీకు అర్థంకాదు"

"నాకు అర్థంగాకపోయినా అధికార్ల కర్థం కాదుటండీ?"

"వాళ్ళ కర్థమయినా కానట్లే ఉంటారు. ప్రభుత్వదృష్టికిగాని, ప్రజల దృష్టికిగాని రాని త్రిశంకుస్వర్గాలు మా వుద్యోగాలు"

"ఏదైతే నాకెందుకుగాని వచ్చేటప్పుడు మాత్రం నే చెప్పినవి మర్చిపోకండి"

సంచి చేత్తో పట్టుకుని అరువిచ్చే చిల్లర కొట్టువైపు దారితీశాడు భార్య మాటలు నెమరు వేసుకుంటూ.

"చూడు సుబ్బయ్యా! ధరలన్నీ తగ్గిపోయినా నీవు తగ్గించటంలేదే"

"అదేమిటండి; పేరుకోసం పేపర్లో వేసుకోటమే కాని, తగ్గించి అమ్మేసన్నాసి ఎవరండి! ఎక్కువరేటు పెట్టికొనితగ్గించి అమ్మితే యిల్లువాకిలి అమ్ముకోవాల్సిందే బాబూ"

"కిరసనాయిలు ఊళ్ళో కొంచెం తక్కువగా ఉందని తెలియగానే కాయకు అణా పెంచి అమ్మావుకదయ్యా. ధర పెంచేటప్పుడు లెక్క అవుసరం లేదనుకుంటా"

"వ్యాపారం అంటే ఏమిటిబాబూ! అణాడబ్బులకోసం అఘోరింపేగా! అది మీకు వేరే చెప్పాలా! అయినా ధరతగ్గిందన్నారు. మర్నాడే మళ్ళీ పెరిగిందన్నారు. మాబోటి చిన్నకొట్లవాళ్ళకు తెలిసేసరికే అంతా అయిపోయింది. వ్యాపారంలో వేలు, లక్షలు లాభాలుంటయ్యనుకుంటారు. వెనక్కి తిరిగి చూసుకుంటే ఏమీ ఉండదు. అది సరేకాని బాబూ! క్రిందటినెలలో వాడుకున్న బాపతు అలాగే ఉండిపోయింది. ఈ నెలలో బాకీ మళ్లీ పెరిగిపోతున్నది. జీతం రాంగానే అంతా సర్దకపోతే బాగుండదు బాబూ"

కోమటి ఉపన్యాసం సాంతం కాక ముందే సంచి పట్టుకు సందుదాటాడు అమరయ్య. ఎదురుగా బట్టలకొట్టు కన్పించింది. ఆలోచిస్తూ లోపలి కడుగుపెట్టాడు.

"షావుకారుగారు! పిల్లలకు పనికొచ్చే చొక్కాగుడ్డ చౌకలో ఏమన్నా ఉందా"

"లేకేమండి! గజము రెండున్నర"

"అదేమిటండి అంత ధర చెప్తారు అల్కరకంగూడా! ధర తగ్గిపోయి బట్ట కొనేవాళ్ళేలేరని అనుకుంటున్నారే"

"అదేగుడ్డ అయిదురూపాయ లమ్మాము. ధరతగ్గటంవల్లే ఆరేటు కివ్వటం. అయినా బతిమాలి అమ్మాల్సినంత బట్ట మాదగ్గర లేదు కోటాలు రాక గోలపెట్టుంటే మిగిలిపోయిందని మీ రంటున్నారు."

(46-వ పేజీ చూడండి)

సీరియల్ నవల

రెండు మహానగరాలు

చార్లెస్ డికెన్స్

16

అడపాదడపా పంటచేలు; మధ్యమధ్య, మాసికలు మాసికలుగా, నాసిరకం గడ్డిధాన్యాలు: చెదురుచెదురుగా అక్కడక్కడ యిలకరుచుకుపోయిన వంగపాదులూ గట్రా; ఆ పొలాలూ, ఆ పొలాలమీద పనిచేస్తున్న ఆడా మగా మనుషులూ అంతా అదో ఊసురోమంటూ నిర్జీవంగా కనుపించుతారు. అతి నిరాశగానూ, అతి అయిష్టంగానూ తప్పనిసరి కర్మక్రింద బ్రతుకుతున్న వాళ్లులా వున్నారు.

జమీందారు కోచ్‌బండి ఆ చేలమధ్యగాబడి, కొండగుట్టమీది కెక్కుతోంది. బండిలో కూర్చున్న జమీందారుముఖం కళకళలాడుతోంది. ఆ సొగసు సహజంగా ఆయనలోనుంచి ప్రభవించిందిగాదు. అస్తమయ సూర్యకాంతులు ఆయన ముఖంమీద పడుతున్నయ్.

బండి కొండ గుట్టమీదికి చేరగానే, సంజకాంతులు సరాసరి బండిలోకి చొచ్చుకువచ్చి జమీందారు వళ్ళంతా ధగధగ లాడుతోంది. జమీందారు తన అరిచేతులు చూసుకుని: 'ఈ కాంతి యెంతసేపుంటుంది? వెంటనే నశించిపోతుంది' అనుకున్నాడు.

నిజంగా సూర్యుడు అప్పటికే అర్థార్థం గర్భంలో మరుగుపడ్డాడు. జమీందారు బండి కొండమీదినుంచి క్రిందికి దిగుతోంది. సూర్యబింబం కూడా బండితోపాటు క్రిందికి దిగిపోతోంది. బండి కొండమొదట్లోకి దిగేసరికే సూర్యబింబం, సాంతం అదృశ్యమై మసకచీకట్లు అలుముకుంటున్నయ్.

కొండ దిగగానే శిథిలావస్థలోవున్న ఒక చిన్న పల్లెటూరు. గ్రామంచుట్టూ తుప్పలూ, దుబ్బూ, కొండలూ, గుట్టలూ, దారీ డొంకాలేని బంజర్లూ బీళ్ళూ. ఆ గ్రామంలో ఒకచర్చి, ఒక పిండిమిల్లు; ప్రక్కనున్న చిన్నికొండగుట్టమీద ఒక జైలూ కావలసిన అన్ని హంగులూ వున్నయ్.

ఆ గ్రామంలో కూడా ఒక వీధి వుంది—ఆ వీధిలో ఒక బ్రాందీషాపూ, ఒక తోళ్ళకార్ఖానా, ఒక సత్రం, గుర్రాలశాలా అన్నీ వున్నయ్—ఆ బీదగ్రామానికి తగిన బీదపద్ధతిలోనే గ్రామంలోవున్న యావన్మందీ గర్భదరిద్రులే. గుమ్మాల్లో కూర్చుని కొందరు స్త్రీలు చచ్చువుల్లిపాయలూ గట్రా తరుగుతూ వంట ప్రయత్నంలో వున్నారు. ఏది దొరికితే అది తిని బ్రతకవలసివుంది గనక ఆకూ అలమూ గడ్డీ గాదం వీధిమధ్యవున్న కుళాయి దగ్గిర కడిగి శుభ్రంచేసుకుంటున్నారు. వాళ్ళు అల్లాంటి బీద స్థితిలో వుండటానికి కారణమేమిటి అంటే, అది ఎంతోదూరం పరిశోధనచేసి తెలుసుకోవలసిన గడ్డుసమస్యేమీ గాదు; ప్రభుత్వానికి కట్టాలిసిన పన్నులూ, చర్చికి కట్టాలిసిన పన్నులూ, జమీందారుకు కట్టవలసిన పన్నులూ, స్థానికంగా కట్టవలసిన పన్నులూ, కేంద్రానికి కట్టవలసిన పన్నులు యిక్కడ కట్టవలసిన పన్నులూ అక్కడ కట్టవలసిన పన్ను యివన్నీ తడిసి మొప్పందుమై—గ్రామాలకు గ్రామాలే కర్పూరంలా హరించిపోయి ఆ స్థితికి వచ్చేసినై.

ఆ గ్రామంలో పిల్లాజల్లా అంతగా కనుపించరు. కుక్కలు కూడా లేవు! ఇక ఆగ్రామంలో మిగిలిన ఆడా, మగా అందరి ముఖాలమీదా ఒకటే లిపి: ప్రాణం నిలుపుకోవటానికి సరిపోయేమాత్రం, కనిష్ఠప్రమాణంలో తిండి సరిపెట్టుకుని గ్రామంలో బ్రతకాలి—లేదా పన్ను ఎగబెట్టి కొండగుట్టమీది జైల్లో ఖైదీలుగా నశించిపోవాలి; మరో గత్యంతరం లేదు.

జమిందారు బండివచ్చి సరాసరి ఆవీధి మొగిలోవున్న పోస్టాఫీసు గేటుముందు ఆగింది. ప్రక్కనున్న కుళాయిదగ్గిర గడ్డీ గాదం ఉసుముకుంటున్న జనమంతా ఎక్కడిపనులు అక్కడ వదిలేసి బండిచుట్టూ మూగి జమీందారువంక చూస్తున్నారు. ఆయనకూడా వాళ్ళముఖాల వంకే చూస్తున్నాడు. దారిద్ర్యంతో క్రుంగిపోయిన మహాదైన్యం ఆ ముఖాల్లో విస్పష్టరేఖలుగా కనుపించుతున్నా, ఆయనకు మాత్రం అర్థం కావటంలేదు. తను ముందు పిల్లి కూనల్లా బిక్కముఖాలు వేసి, నిల్చునున్న ఆ జనం వంక తీవిగా చూస్తున్నాడు. తాను, నిన్నటిదినం, చక్రవర్తి దర్బారు తాలూకు బడా ప్రభువు సముఖంలో యెలా దేబెముఖం బెట్టి నిల్చున్నాడో, ఇప్పుడు వీళ్ళంతా ఆయనముందు అలానే నిల్చునున్నారు. ఇంతలోనే, జుట్టంతా తెల్లబడిపోయిన రోడ్డు బాగుజేసే కూలి వాడొకడొచ్చి, బండిచుట్టూ మూగివున్న జనంలో కలిశాడు.

ఆ రోడ్డుకూలీని చూడగానే జమీందారు తన నౌకర్ను కేకబెట్టి: 'ఒరేయ్! ఆవెధవను ఇలా లాక్కురా' అన్నాడు.

వాణ్ణి ముందుకు లాక్కొచ్చి నిల్చోబెట్టారు. సంగతేమిటో విందామని చుట్టూవున్న జనం మరింత ముందుకు తోసుకొచ్చి నిల్చున్నారు.

'ఒరేయ్! నువ్వు నాకు రోడ్డుమీద కనుపించావు గాదురా?' అన్నాడు జమీందారు.

'ఔను దొరా'—

'కొండమీదకూడా కనుపించావు గాదూ?

'చిత్తం దొరా'—

'ఏమిట్రా బండివంక అంత పరీక్షగా చూశావ్?'

'మడిసి దొరా?'—అంటూ, వంగి బండిక్రిందికి తొంగి చూస్తున్నాడు. అక్కడున్న వాళ్ళంతా కూడా, యేం వుందా అని బండిక్రిందికి తొంగిచూస్తున్నారు.

అనువాదం: తెన్నేటి సూరి

'మనిషేవిఁట్రా పందీ ?—ఏఁవిటలా బండిక్రిందికి చూస్తున్నావ్ ?'—

'మడిసి సాఁవీ—ఆడ బండిక్రింద కాడిగొలుసుబట్టుకు యేలాడతా వుండాడు.'

'ఎవడు వాడూ ?'—

'మడిసేనండీ'—

'ఛీ ఛీ!—ఈ అజ్ఞానం వెధవల్ని ఏం జెయ్యాలి—వాడి పేరేవిఁటో చెప్పేడవరా బడ్డూ !'

'ఆడి పేరేందో యెట్టా తెలుత్తది సామీ—ఆడి మొహఁ వేనా ఎప్పుడూ చూడందే—ఈపరగణాలో ఆణ్ణి యెప్పుడూ నేను చూడలేదనుకోండి దొరా !'—

'గొలుసు బట్టుకు వేళ్ళాడట యేవిఁట్రా—ఉరిబోసుకు చావటానికి గాదుగదా ?'

'అదేనండి సాఁవీ ఇసిత్తరం—గొలుసుమీన ఆడితల ఈమైన యేలాడబడి వుండది'

బండిప్రక్కనే ఆనుకుని, తల వ్రేలవేసి అభినయించి చూపించాడు.

'ఎలా వున్నాడురా'—

'ఒళ్ళంతా దుమ్ముగొట్టుకుని మిల్లులో పనిజేసేవోడికన్నా కనాకష్టంగా వుఁడాడండీ—తస్సాదియ్యా పెద్ద భూతమల్లే, తెల్లగా బారుగా వుండాడండీ'—

ఆ వర్ణన వినేసరికి అక్కడవున్నవాళ్ళందరికీ హడలుబుట్టుకొచ్చింది. జమీందారు మెదడులోకూడా మరో భూతమేదైనా పుట్టుకొస్తోందేమోనని, ఆయనముఖంవంక పరీక్షగా చూస్తున్నారు.

'బలేపని చేశావురా నాయనమ్మ !—వాడెవడో దొంగవెధవ నా బండిని వెంటాడుతుంటే కళ్ళతో చూసికూడా, మెదలకుండా వూరుకున్నావన్నమాట—ఎందుకురా దాకలా అంత లావు నోరుంది యేడవనా ?—గాబెల్లీ గారూ ! ఆ వెధవని మెడబట్టి అవతలికి గెంటండి'—

గాబెల్లీ ఆవూరి పోస్టుమాస్టరు. పోస్టుమాస్టరు ఉద్యోగంతో అనేక యితర చిల్లరఅధికారాలుకూడా వహించుతూ 'డు. ఇందాకటినుంచీ జమిందారుపక్కనే నిల్చుని ఈ ణాలో సాయపడుతున్నాడు. అధికార దర్పంతో గాబెల్లీ, చొక్కా ముంజెయ్యి బట్టుకొని యివతలికి లాగి, పోరా ! పో ! అని ఒక్కతోపు తోశాడు.

'గాబెల్లీగారూ ఆ దొంగవెధవ గనక యీరాత్రి తలదాచు 'వటానికి గ్రామంలో ప్రవేశించితే, పట్టుకు కాళ్ళూ చేతులూ కట్టెయ్యండి; వాడి సంగతేవిఁటో నిజం తేలేదాకా వదలకండి' అన్నాడు జమిందారు.

'చిత్తం వాడి సంగతేవిఁటో కనుక్కోందే పోనిస్తామా?—తమ సెలవైనతరవాత.'

'ఒరేయ్ ! ఆ దొంగవెధవ యెటు పారిపోయాడురా ?—ఏడీ యీతట్టు పర్ల వెధవేడీ ?'

తట్టు పర్లవెధవ, బండిక్రిందదూరి, తనతోపాటు బండిక్రింద దూరిన వాళ్ళకు ఆ గొలుసు చూపిస్తున్నాడు. మరో అయిదారుగురు మనుషులు బండిక్రిందికి జొరబడి ఆతట్టు పర్లవెధవను యివతలికి పడలాక్కొచ్చి మళ్ళా జమీందారుముందు నిల్చోబెట్టారు.

'ఒరేయ్ ! బడ్డూ !—ఆ దొంగవెధవ ఎప్పుడు పారిపోయాడురా—బండి కొండగుట్టమీద ఆగినప్పుడేనా ?'

'పారిపోవటంగాదు సాఁవీ ! కొండ కొమ్ముమీదనుంచి జారి తల్లకిందుగా పాతాళానికి పడిపోయిండు సామీ !'—

'ఆ సంగతేవిఁటో కనుక్కోండి గాబెల్లీగారూ!—ఒరేయ్! గుర్రాల్ని పోనీ !'—

బండిక్రింది ఆరుగురూ, గొర్రెలమందలా యింకా బండి క్రిందనే కూర్చునున్నారు. హఠాత్తుగా చక్రాలు కదలినై. ప్రాణాలతో యివతలబడటం బ్రహ్మప్రళయమైంది. బండి రివ్వున సాగి ఊరిబయటికొచ్చేసింది. అక్కడనుంచీ మరో కొండగుట్ట ఎక్కవలసివచ్చి, కొంచెం మందగమనానపడ్డది. గుర్రాలు బండిని కొండమీదికి లాగలేక సదమదమౌతున్నయ్. వసంతఋతువు కావటంచేత చుట్టుపట్లనున్న చెట్లనుంచి తియ్యటి వాసనలు వ్యాపించుతున్నయ్. గుర్రాల మొహాలచుట్టూ తుండీగలు ముసురుతున్నయ్. కోచ్‌వాలా బండిదిగి గుర్రాలప్రక్కనే నడుస్తూ వాటిని హుషారిచ్చి పైకెక్కించుతున్నాడు.

కొండమీదికి కొంతదూరం సాగినతరవాత అక్కడ చిన్ని శ్మశానం తగిలింది. అక్కడ ఒక శిలువా, దానిమీద కొయ్యలో చెక్కిన యేసుక్రీస్తు బొమ్మా వుంది. అది పని చేతగాని నాటు శిల్పి యెవడో చెక్కినబొమ్మ; యేసుక్రీస్తుని యెరగనివాడు కావటంచేత బక్కచిక్కిన తన రూపంలోనే ఆ బొమ్మను చెక్కాడు.

పరమ దురదృష్టానికి చిహ్నమైన ఆ బొమ్మముందు, అంతకంటే దురదృష్టవంతురాలైన ఒక స్త్రీ మోకరిలివుంది. బండి చక్రాల చప్పుడువిని తల పైకెత్తి చూచింది. లేచి గబగబా బండి దగ్గిరికి పరుగెత్తుకొచ్చింది.

'ఎవురో ననుకుండాను తవురేనా దొరా?—మనివి'—

'మనివీ—గినివీ— ఎప్పుడూ ఏదోఒక మనివి — చెప్పి యేదూ'—

'కరుణించండి సాఁవీ !—నా పెనివిటి — అడివిదగ్గిరుంటే కాపలావాడు లేడండీ.'—

'ఏవిటి?—ఆ వెధవ, పన్ను లేవో ఎగబెట్టాలని చూస్తున్నాడన్నమాట.'—

'పన్నులన్నీ కట్టేశాడు సామీ—చచ్చిపోయిండు.'—

'అవును చచ్చిపోతాడు—దానికేవిఁటి ?—వాణ్ణి బ్రతికించి నీకు వప్పజెప్పమనా నువ్వనేది ?—'

'లేదుబాబూ !—ఆణ్ణి ఆ పచ్చగడ్డి దిబ్బలేదుండీ—ఆణ్ణి పాతేసిర్రు—'

'అయితే—'

'అసువంటి దిబ్బలు యీడ యెన్నో వుండై—'

'వుంటే—'

మనిషికి వయస్సెంతో లేకపోయినా బాగా ముసలిదిగా కనుపించుతోంది. లోపలనుంచి పొర్లుకొస్తున్న దుఃఖాన్ని బలవంతాన మ్రింగుకుంటోంది. బొమికెలు తేలిపోయిన చేతివ్రేళ్ళు దీనంగా నలుపుకుంటూ మొరబెడుతోంది—'

'దొరా ! నా మనివిఁ కుశంత ఆలకించండి—నా పెనివిఁటి

(47-వ పేజీ చూడండి)

చెల్లని రూపాయి

కృష్ణయ్య: ఏమే! ఏం చేస్తున్నావ్. విర్ఘూముకీ కంటిల్లు దాటి ఇవతల పడటానికి తెమలదా ఏం - నా చేతికర్ర ఎక్కడుంది?...

రామమ్మ: వస్తున్నానండి - ఇదుగో అత నొస్తాడు కదా అని మడిగట్టుకొనే కూర్చున్నాను.

కృష్ణయ్య: ఇంకా భోజనం కాలేదా?

రామమ్మ: ఎల్లాగండీ! మొగాళ్ళ భోజనాలు కాందే ఆడవాళ్ళు ఎల్లా కూర్చోం! అతగాడు రాందే అది కూర్చోదాయెను, పిల్లలను విడిచి పెద్దదాన్ని నాకేం తొందర...

కృష్ణయ్య: ఔనులే, నీ పిల్లలూ నీ అల్లుడూ నీకుంటే చాలునాయెను, ఇవతల నాకేం కావాల్సినా నేనే ఏడ్చుకోవాలి! అయినా ఇంత పొద్దుపోయినదాకా ఈయనగారు ఇంకా ఎక్కడున్నట్లు! దమ్మిడీ సంపాదన లేదు, క్షణం తీరిక లేదన్నట్లుంది—

రామ: మీకు పుణ్యముంటుంది గాని మళ్ళీ రోజూ మొదలు పెట్టకండి. ఇప్పటికే అది లోపల లోపల కుళ్ళి కుళ్ళి ఏడుస్తూంది...

కృష్ణ: ఏడుపు కూడా ఎందుకు-ఓ పెద్దవాళ్ళమాట వినటం, ఆ పద్ధతులూ, ఉంటే ఏవన్నా చెప్పవచ్చును. అప్పుడు గుమాస్తా పరీక్షకు కట్టమంటే తెగ నీల్గాడు. తాను ఐ. సి. యస్. అవుతానని, కాకపోతే వ్యాపారం పెడతాననీ, స్వతంత్ర జీవనం తప్ప తనకక్కర్లేదనీ, - పోనీ ఆ తర్వాత మాత్రం! అప్పుడు తాసిల్దారు కొత్తపరిగున్న ఆయన వచ్చాడు, ఏ టెంపరరీ ఉద్యోగమైనా క్షణంలో దొరికేపని—"ససేమిరా నేను తాలూకా ఉద్యోగం చెయ్యనంటే చెయ్యనని" బిగిశాడు.

రామమ్మ: అబ్బ పోనిద్దురూ, నిత్యం అదంతా ఎందుకు? పోనీ ఇప్పు డిప్పించరాదూ మీకు స్వాధీనంలో ఉన్న ఉద్యోగమేదో - అతనేం చెయ్యనంటం లేదుగా -

కృష్ణయ్య: ఎల్లా వస్తాయ్, ఆయనగార్కి నామర్దా అయెను, ఆ డిస్ట్రిక్టు బోర్డుమెంబరు వెంకయ్యగార్ని నాల్గుమాట్లు కొత్త కలుసుకొని చూసినా అంటేఉహూ. తనలాంటి చవటల్ని నలుగుర్నేసుకొని కూరట్లు కొట్టుకుంటూ కూర్చుంటేఉద్యోగాలొస్తాయీ...

(కృష్ణయ్య కూతురు జానకి ప్రవేశం - నిరుద్యోగి శేఖరం భార్య)

జానకి: ఇదిగో నాన్నా చేతికర్ర; అమ్మా ఆయనవస్తే నేను పెడతానుగాని నువ్వు భోంచెయ్యి.

కృష్ణయ్య: ఏం! నువ్వు మాత్రం ఉండటం దేనికి, నిత్యం ఉంచేదానికి. ఏమే అమ్మాయి, ఆ వెంకయ్యగార్ని చూడమని నువ్వన్నా చెప్పపోనీ!

జానకి: చూశారట నాన్నా. మొన్న ఎప్పుడో పొద్దున్నే వెళ్లారుట; ఆయన పశువుల కొట్టంలో పాలేరాడితో మాట్లాడుతూ ఎంతసేపటికీ బైటికి రాలేదట' చివరకు ఆ పాలేరే ఈయన్నక్కడికి తీసికెళ్లాడట.

కృష్ణయ్య: అంతలోనే నామర్దా వచ్చేసిందా ఏమిటి? వెళ్ళింది అడుక్కోటానికైనా, మహారాజుల్ని చూసినట్లు [illegible]డ లేదని నీల్గితే ఎల్లా—

జానకి: అబ్బే అదేం లేదు వెళ్లారట - ఎవరు,ఏమిటి, అని అన్నీ అడిగాడుట- ముందు మీపేరు చెప్పలేదట.

కృష్ణయ్య: ఎల్లా చెప్పకొంటాడు - నాతో సంబంధమే ఆయనగార్కి నామోషీ వేస్తుంటే - ఎలా...

జానకి: లేదు తరవాత చెప్పారట - ఏం ప్యాసయ్యావని అడిగారట - బి. ఎ. అని చెప్పారట - అంటే ఇంతకీ మెట్రిక్యులేషన్ అయిందా అన్నాడట - అదే బి. ఎ. అయానన్నారట. అప్పుడొక గొడ్డుకేదో జబ్బు చేసిందని చూస్తున్నాడట - గొడ్డుకి అవాలు గుండకొట్టి ఉండ మింగించటం మంచిదేనా అని అడిగాట్ట - ఆయన నాకు తెలియదన్నారట - అవళ్లాని వెటకారంగా నవ్వటం మొదలుపెట్టాడట - చదువుకొన్నోడికంటే చాకలాడు మేలంటూ ఆ పాలేరు అందుకొన్నాట్ట...

కృష్ణయ్య: అంతటితో ఆయన్ని నాల్గు ఝూడించేసి వచ్చాడు లాగుంది - ప్రజ్ఞ—

జానకి: అబ్బే లేదు, మీపేరుచెప్పి మీరు పంపించారని చెప్పారట—

కృష్ణయ్య: నిర్వాకమే! అల్లాంప్పుడు నా పేరు కూడా ఎందుకు పరుట తీసేసేందుకు—

జానకి: ఆయన కొంత నిదానించి, ఇప్పుడేం ఉద్యోగాలుంటాయ్, అయినా మళ్ళీ కనబడుతూండు అన్నాట్ట - ఈలోపల తన కుఱ్ఱాడు నాలుగోక్లాసు చదువుతున్నవాడికి ట్యూషన్ చెప్పతావా అని అడిగాడట, అంత చిన్నపిల్లలకు చెప్పలేనని వచ్చేశారట.

కృష్ణయ్య: ఘనకార్యం చేశాడు - బి. ఏ. లకు ఎం. ఏ లకు గానీ తను ట్యూషన్ చెప్పడు కాబోలు. అయినా ఆయనగారు పనికివచ్చే పనులెల్లా చేస్తాడు? అల్లా ట్యూషన్ పేరిట కొంత ప్రాపకం సంపాదించుకొని పైకిపోవాలి గాని—ఇప్పుడింతకీ ఇవాళ ఎక్కడికెళ్లాడు?

జానకి: ఏవో సారస్వత సభలుట- పెద్ద పెద్ద కవులూ, కథకులూ అంతా ఈ ఊరొచ్చారట. అక్కడికెళ్లారు.

కృష్ణయ్య: జోగీజోగీ రాసుకుంటే బూడిద రాలిందన్నట్టుంది; కూటికిటికాణా లేని పసవలతో తప్ప పనికొచ్చేవాడొక్కడితోటీ పరిచయం చేసికోటమే తెలియదాయె. ఇన్నాళ్ళబట్టి, పద్యాలూ, కథలూ పత్రికలలో వెలగబెట్టున్నాడు. పట్టుమని పదిరూపాయలు సంపాదించాడా! మొన్న జమీందారుగారింట్లో పెళ్ళికి నువ్వుకూడా నాల్గుపద్యాలు గిలకవోయ్ అని ఎవడో పరకో మునకూ గిట్టుతాయం మొహాంతిప్పేసి తన కాత్ర టాజాకవితా చేతకావన్నాడు. ఒహటి చేతా కనకా...

రామమ్మ: మీకెందుకు, మీ కూర్క రాదూ; వాళ్ళ మంచీ చెడ్డా వాళ్ళ చూసోక్కలేరట -

కృష్ణయ్య: నోరు మూసుకొందూ చెప్పొచ్చావుగాని - ఏడాదినుంచీ ఇంటిమీద పడి తింటుంటే భరించేవాడిని నాకు తెలుస్తుందిగాని - నీకేం పట్టుందీ- ఓహో అత్తగారండీ, అంటే ఉబ్బి తబ్బిబ్బవటం తప్ప -

రామమ్మ: ఏంచేస్తా మేమిటండీ - పిల్లనిచ్చుకొన్నాక, కష్టమయినా భరించాలి సుఖమైనా భరించాలి, -మీగు ఏమన్నా అంటే ఇప్పటికిప్పు

శ్రీ వి.డి. ప్రసాదరావు

అతను లేచిపోతా, నంటాడు.

కృష్ణయ్య: ఎవర్ని బెదరిస్తాడు. తిండికి పోతరాజు పనికి తిమ్మరాజు అని, మొన్న ఆ ప్రెస్ మేనేజరు కనబడి ర వ క్లాసు టెక్స్టు బుక్కులు వ్రాసియిస్తే, ఒక్కొక్క దానికి ముప్పై రూపాయలు చొప్పున ఇప్పిస్తానన్నాడు - ఉత్త తెలుగు, చంటి పిల్లలకు నాలుగు మాటలు గీకేసి నాలుగు రాళ్లు సంపాదించుకోవచ్చు-అబ్బే అల్లాంటి పనులు నేను చెయ్యను అని మొహం ముడిచేశాడు - అయినా తాటిచెట్టెక్కే వాడ్ని ఎంతవరకు తోస్తాం!

(శేఖరం ప్రవేశం)

శేఖరం: ఎంతవరకూ తోస్తారు! ఎక్కడి నుంచి క్రిందపడితే నడ్డివిరుగుతుందో అంతవరకూ తోసి వదుల్తారు...

కృష్ణయ్య: మాటలు నేర్చిన కుక్కను ఇస్కో అంటే ఇస్కో అందట.

శేఖ: ఔనులెండి క్షమించండి. జానకీ బయల్దేరు, ఇంటికెళ్దాం.

రామమ్మ: తొందరపడకు నాయినా! ఆయనల్లాగే అంటూ ఉంటారు. అయిన మాటలకేం అనుకోకు - లే, కాళ్లు కడుక్కొని భోంచెయి...

శేఖరం: అబ్బే, ఏంమాట లన్నారు! ఆయనఅయినా పెద్దవారు మంచికే చెప్తారు గాని!

రామమ్మ: కాదు నాయినా ఇందాకటి నుంచి అన్న మాటలు విని బాధపడ్డావు కాబోలు.

శేఖరం: (కటువుగా నవ్వి) ఇందాకటి నుంచీ అంటున్నారా? నాకు తెలియదు లెండి ఇప్పుడే వచ్చాను...జానకీ భోంచేశావా బయల్దేరు - అమ్మ ఉత్తరం వ్రాశారు. నిన్ను అక్కడ దిగబెట్టి-నేను పట్నం వెళ్తాను. ఇంటర్వ్యూకి రమ్మన మని ఉత్తరం వచ్చింది.

రామమ్మ: అయ్యో! శుభవార్త చెప్పావు కాదేం నాయినా. ముందు భోజనానికి లే..

కృష్ణయ్య: ఇప్పటికి ఇరవై ఇంటర్వ్యూ లయాయి.

రామమ్మ: మీరు ఊరుకొందురూ;


శేఖరం: నిజమే మామగారూ. ఇరవై అయాయి. ఈ మాటు ఉద్యోగం దొరికితే సరి లేకపోతే మీరు చెప్పినట్లు వెంకయ్య గారి పిల్లలకు నాల్గో క్లాసు ట్యూషన్లు, చెప్పే మూడో క్లాసు టెక్స్టుబుక్కులో వ్రాసికానో ఏపరకో సంపాదించుకొంటానులెండి.

జానకి: ముందు భోజనానికి లేవండి... అమ్మ యింకా భోంచెయ్యలేదు. మీకోసం కాచుకొని వుంది.

శేఖరం: నీ భోజనంఅయిందా-ముందు సర్దుకో.

జానకి: ఆలస్యంలేదు.

కృష్ణయ్య: ఎల్లా! ఇప్పుడు అమ్మాయిని అర్ధంతరంగా నిలుచున్న పళాన తీసి కెళతానంటే, ఎల్లా వీలవుతుంది. ఇప్పుడు రాదు అమా



జానకి : కాదు నాన్నా వెళ్తాను.

కృష్ణయ్య : వెళ్ళి ఏం తింటావ్ అక్కడ-ఏడాది పస్తులుపడుకొని పుట్టెడు రోగంతో ఇక్కడికి వచ్చావ్-ఇప్పుడు మళ్ళీ పస్తులుపడుకోటానికే గదా అక్కడికి.

రామమ్మ : అబ్బ, పెళుసుగా తప్ప మాట్లాడరేం. అదికాదు నాయనా కొత్త పసుపుకుంకం పెట్టి పంపించాలన్నా ఒక రోజు తీరిక ఉండొద్దూ...ముందు భోజనాలు చేయండి చూద్దాం.

కృష్ణయ్య : ఎందుకో మెలికకబుర్లనీ నువ్వు ఉద్యోగం చేస్తాంటేతప్ప అమ్మాయిని పంపించను-నాదోవను నేవెళ్తున్నా ఏమైనా చేసుకోండి (నిష్క్రమణ)

జానకి : అమ్మా నేను వెళ్తాను.

రామమ్మ: అల్లాగే వెళ్దువుగానిలే అమ్మా ఆయన పట్నం వెళ్ళాలి గనుక వెంటనే బయల్దేరినా - రేపో ఎల్లుండో, ఖానాన్న తీసికొచ్చి దిగబెడతారుగా, భోజనానికి రండి వడ్డిస్తున్నా. (లోపలికి వెళ్తుంది)

శేఖరం: (నిట్టూర్చి) జానకీ, పోనీ నువ్వు ఆగు, ఆయన చెప్పింది నిజమే. నా సంపాదన లేనంతకాలం నిన్ను తీసికెళ్లి ఏం చెయ్యను. పస్తులుండటమే కదా!

జానకి : మీరంతా ఉంటే నా కొక్కతెకేనా వచ్చింది? నేనూ అక్కడే ఉంటాను తీసుకెళ్ళండి.

(లోపల్నించి రామమ్మ కేక "అమ్మాయి, మడి గట్టుకోమనవే")

జానకి; లెండి — నేనూ పెట్టి సర్దుకొంటాను.

శేఖరం: వద్దులే! అంతగా అయితే అత్తగారు చెప్పినట్లు నెమ్మదిమీద వద్దువు గాని, పద లోపలికి పద...

— డవ రంగము

సులో హోటల్లో)
టర్, బిల్లు;
రణా సార్; నే చెబు
జర్ కిచ్చేయ్యమా...
రణా! రెండు ఇడ్లీ
క్కండి.
ప; రెండిడ్లీ రెండణా;
కాఫీ రెం(డణా; ఐస్
రణా, ఇదేమి నాకిచ్చి
స్ వాటర్ నే వడ
స్తే వద్దందును.
మకు తింటివి?
వి కదా అను
మకు నాకేమి

శేఖరం : మనుపు వీటికి ఛార్జి చేసేవారు కారే...

వెయిటర్ : మనుపు ఇడ్లీ కూడా ఊర్కే నే ఇస్తురా? అహ్హా హ్హా! ఆరోజులు వెళ్ళినవయ్యా పోయి మాట్లాడక దుడ్డు చెల్లించు - అరణా (అని గట్టిగా కేక వేస్తాడు)

శేఖరం : ఇదిగో మేనేజరు. రూపాయి, అరణా తీసుక్కుని చిల్లర యియ్యి.

మేనేజరు : ఈ రూపాయి చెల్లదు సార్.

శేఖరం : ఇది వెండి రూపాయే నే విక్టోరియా రూపాయి ఇది చెల్లకపోవట మేమిటి?

మేనేజరు : అవు; ఇప్పుడా రూపాయి చెల్లదు... వేరే దుడ్డు యియ్యిమా...

శేఖరం : ఎందుకు చెల్లదు; చెల్లకపోవట మేమిటి... (గట్టిగ కోపంతో)

మేనేజరు : ఏమయ్యా, దబ్బలాట కొస్తివా; ఇందాకటినుంచి తిని బిల్లుకి వెయిటర్‌తో తగాదా పెట్తివి. ఇప్పుడు రూపాయి చెల్లదంటే పోట్లాడుతా వేమి-వేరే రూపాయి ఇయ్యి...

శేఖరం : నాదగ్గిర వేరేరూపాయి లేదు.

మేనేజరు : లేదు! అది నాకు ముందుదా తెలుసు. సూటుబూటు వేస్తే మోసపోయి చెల్లనిరూపాయి పుచ్చుకొంటా మనుకొంటివి. ఇల్లాంటి టోపీ మనుష్యులను చాలామందిని చూస్తిమి గాని మాట్లాడక దుడ్డు చెల్లించి వెళ్లు...

శేఖరం : నాదగ్గిర నిజంగా ఇంకో రూపాయిలేదు. నేను అర్జంటుగా పోవాలి...

మేనేజరు: అమ్మా! దుడ్డుఇయ్యకుండా పోయేందుకు చాలా అర్జెంటుఉండాది... ఆ రూపాయి ఇక్కడపెట్టి; వెళ్ళి చిల్లర తెచ్చి ఇచ్చుకో...

శేఖరం : నాకు టైంలేదు నేను అర్జంటుగా ఇంటర్వ్యూకు పోవాలి...ఆ రూపాయి ఇక్కడ పెడ్తే బస్సు ఖర్చులు కూడా లేవు...

మేనేజరు : ఇంటర్వ్యూ కెళ్ళు, బే ఆఫ్ బెంగాల్‌లోకి వెళ్లు నాకేమి, నా దుడ్డుఇచ్చి వెళ్ళు, లేదా ఆ పెన్ ఇక్కడ పెట్టి, డబ్బు ఇచ్చి తీసుకుపో.

శేఖరం : అరణాలకోసం ఆరురూపాయల పెన్నిక్కడ పెట్టనా, పోనీ రసీదుయియ్యి.

మేనేజర్ : అమా! నువ్వు ఢిల్లీమింగినటు, నేను పెన్ మింగుతాననుకొంటివా, రసీదులేదు, గిసీదులేదు మాట్లాడక అక్కడ పెట్టివెళ్లు...

శేఖరం : పెన్ లేకుండా ఇంటర్వ్యూకి

కెళ్లనా-హుష్, రామ. సరే ఉంచు-ఏం పాడుకాలం...

మేనేజర్ : ఆ, పాడుకాలం ! ఏపాడుకాలం కాకుంటే నీవంటి కష్టమర్ వచ్చును! అధికప్రసంగం చెయ్యక వెళ్ళు...

శేఖరం: రామచంద్రా, రాఘవేంద్రా! (అంటూ బయటికి వస్తాడు. బస్సుస్టాండు దగ్గిర కార్లువెళ్తూన్న చప్పుడు...మనుష్యుల రద్దీ—)

ఒకడు : ఏమయ్యా ముందుకు తోసుకు పోతున్నావు క్యూలోనిల్చో. వెనక్కిరా..

శేఖరం : బాబ్బాబు నేను అర్జంటుగా ఇంటర్వ్యూకి పోవాలి.

ఒకడు : అందరికీ అర్జంటు పనులే - నూటు తొడిగావు, అంత సివిల్ పద్ధతులైనా తెలియవా...

శేఖరం: (నిట్టూర్చి) నిల్చుంటున్నా లే కోప్పడకు బాబు (కారు హార్న్, బస్సువచ్చిన చప్పుడు - హోల్డాన్-అన్న కేకలు—)

కండక్టరు : సరి, రైట్...

శేఖరం : హోల్డాన్ హోల్డాన్...

కండక్టర్ : ఎడమిల్లా ఫో రైట్ - (బస్సుపోతుంది)

శేఖరం : రామచంద్రా, ఇంక అరగంట టైముంది. (హారన్ చప్పుడు - మళ్ళీ బస్సు వచ్చింది. బస్సులో ఎక్కుతాడు:)

కండక్టర్ : ఉళ్ళ వాంగో పైకి పద సామీ... రైట్ పోనీ—

శేఖ : పారిస్ కొక టిక్కెట్టియ్యి...

కండక్టర్ : ఇరు! ఇరు! నీవు టిక్కెట్ తీసుకున్నావా సామీ, అక్కడ ఆయన, నువ్వు ఈ (టిక్కెట్లు, చిల్లర చప్పుడు,) ఏమి ఎక్కడకు పోవాలా...

శేఖరం : పారిస్...

కండ : రూపాయి మారదు...వేరే రూపాయి యియ్యి...

శేఖరం : ఏం ఎందుకు పడదు...గవర్నమెంటు సర్వీసు బస్‌లోనూ పడదా ;

కండక్టర్ : ఆహా! ఎక్కడా చెల్లక ఇక్కడికిదా తెస్తివా, ఇక్కడా పడదు, వేరెదుడ్డియ్యి...

శేఖరం : నాదగ్గిర వేరే రూపాయి లేదు...

కండక్టర్ : తేరగా ఎక్కుదామని వస్తివా - వేరే డబ్బియి...డ్రైవర్ హోల్డాన్...ఇక్కడ ఒక చెల్లని రూపాయి వచ్చినాడులే...

శేఖరం : అధిక ప్రసంగం చెయ్యకు...

కండక్టర్ : ఏమి అధికప్రసంగం - దుడ్డు లేక ఎక్కి ఇంకా మాట్లాడుతావు... దమ్మిడి ఇయ్యకుండా ఇల్లాగే కార్లెక్కి పారిస్ పోదామనుకుంటివా...పో మీ మినిస్టర్‌తో చెప్పుకో చెల్లని రూపాయి ఇస్తే ఎక్కనీయలేదని...

శేఖరం : కండక్టర్, నేను అర్జంటుగా ఇంటర్వ్యూకెళ్లాలి ;, పోనీ ఆ రూపాయి ఉంచేసుకొని పోనియ్యి...

కండ : ఈ చెల్లని రూపాయి నాకు లంచమా! ఇది గవర్నమెంటు సర్వీసు అయ్యా, నాదికాదు...ముందు దిగు వయ్యా, టైమైపోతోంటే...దిగినావా ! పో రైట్! (కారెళ్లి పోతుంది)

శేఖరం : ఛీ వెధవ బతుకు ఇంక నడిచి పోవాల్సిందే - పావు గంట టైమ్ లేదు - ఆరుమైళ్లు పోవాలి అందులో ఈ కొత్త బూడ్సులు...

* * *

(కంపెనీ ఆఫీసుముందు)

శేఖరం : (నిట్టూర్చి) అమ్మయ్య ! ఇప్పటికి వచ్చాను. ప్యూన్ ఈ కార్డు లోపల చూపిస్తావా...

ప్యూన్ : ఎవరుసార్ ఏం కావాలి ?

శేఖరం : ఇవాళ నన్ను ఇక్కడ ఇంటర్వ్యూకి రమ్మన్నారు.

ప్యూన్: అరె! అందరూ గంట క్రిందనే వచ్చిరే ఇంత ఆలస్యంగా వస్తివే...

శేఖ : అప్పుడే ఇంటర్వ్యూలు అయిపోయాయా ?

ప్యూన్ : అప్పుడే ఎక్కడ.. వంద మంది ఉండిరి. పోయి క్లెర్కుకి తెలుపుకొని ఆ జనంలోకూర్చొండి...అటు పొండి. ఆఁ. ఆయనే...

క్లర్కు : ఇప్పుడు వస్తివే.. అడ్మిట్ చేస్తారో చెయ్యరో...సరే నేను చెపుతాలే ..ఇంకా ప్రారంభం కాలేదు. అదిగో ఆ జనంలో కూర్చో.

శేఖ : ఇక్కడ ఎక్కడా కూర్చొనేందుకే లేదే...

రామూ : ఏరోయ్ శేఖరం.. ఇల్లా వచ్చావే నువ్వుకూడా ఇంటర్వ్యూకేనా ఏమిటి.. ఇంత ఆలస్యంగా వచ్చావేం ?

శేఖ : నువ్విల్లా వచ్చావేం?

రాము : ఆఁ... ఊర్కే చూద్దామనే వచ్చానులే...(రహస్యంగా)మాఅంకుల్‌కు కంపెనీ ఇంటర్వ్యూ కమిషన్ మెంబర్లు తెలుసులే. అందుకని నన్నొక అప్లికేషన్ పడెయ్యమన్నాడు. ఈఇంటర్వ్యూ కేవలం ఫార్మల్...నాకు న్యూరే. అరే... నువ్వెందుకొచ్చావురా పాపం. నాకు ఉత్తరం వ్రాస్తే పాపం నీకీ ఖర్చు తప్పేది.

శేఖ : ఎనిమిది ఉద్యోగాలున్నాయట కదా...

రాము: ఎనిమిదికి మూడువేల అప్లికేషన్లు వచ్చాయిట. వందమందిని ఇంటర్వ్యూకి

పిలిచారు. అసలు ఇంతకుముందే మను ష్యులు కూడా ఫిక్సెడ్...

(లోపల్నుంచి) మిస్టర్ ఎస్. రామూ - యస్. రామూ...

రామూ : హియర్ ప్లీజ్ ... వస్తున్నా మళ్లీ కలుస్తా బ్రదర్ - నెక్టై సరిగ్గా ఉందా హుం..(అంటూ టక్ టక్ మంటూ లోపలికి పోతాడు.)

(లోపల్నించి ఒక కాండిడేట్ వస్తూ)

కాండి : ఛీ...ఛీ.. అన్నీ తెగ లేశాను. ఛి...రాత్రి అంతా చదివిందంతా దండగై పోయింది. వెధవప్రశ్నలు వేశాడు. ఏమండీ మీరు చెప్పండి... నైలు పెద్దదా అమెజాన్ పెద్దదా? నేను అమెజాన్ అంటే వాళ్లు ముగ్గురూ కాదన్నారు.

శేఖరం : ఏమేం అడుగుతున్నారేమి టండీ...

కాండి : ఒకటేమిటండీ వాళ్ల ఇష్టం. ఈ రంగు నెక్టై వేశావేమి టన్నాడు. బూడ్సులమీద దుమ్ముందిట..... దులుపుకోలేదేమన్నా డింకో ఆయన. మీ బూడ్సులు తుడుచుకోండి. అదేమిటి (నవ్వుతూ) ఆ కాలి దీకాలికి ఈ కాలి దాకాలికి తోడిగారు. వాళ్లు చూస్తే మరీ చంపేస్తారు. సరిగ్గా తొడుక్కోండి.

శేఖరం : అందుకనే గాబోలు ఇందాకట్నుంచి కాళ్లు, చిచ్చులెత్తిపోయాయి. (విప్పి తొడుగుకొంటూ) ఇంకా ఏమడిగా రండి.

కాండి : దక్షిణాది ఆర్కిటిక్చరు పురాతనమా ఉత్తరాది ఆర్కిటిక్చరు పురాతనమా అని అడిగారు. నాకేం తెలుసు నా బొంద, ఏదో వాగేశాను. కాని పాపం వాళ్లూ కాదనలేదు. స్పోర్ట్సుమీద ఎక్కువ అడుగుతున్నారు జాగ్రత్త పడండి. ప్రపంచంలో ప్రముఖమైన వాటిని అగుడుతాడు బహుశా...

శేఖరం : అంటే...

కాండి : ఎవరెస్టు ఎత్తైన పర్వతము. ఆసియా అన్నిటికన్నా పెద్ద ఖండం. లండన్ పెద్దనగరం. జపాన్‌లో భూకంపా లెక్కువా.. ఇలాంటివి...

శేఖరం : ఇన్ని తెలిసిన మీకే ఇల్లా ఉంటే నా పని ఏం గాను.

కాండి : ఏమయేది ఏం ఉందిలెండి... అదృష్టం! ఏం చెప్తాం! విష్ యు గుడ్ లక్ వస్తా...

(లోపల్నించి కేక) శేఖరరావు... మిస్టర్ శేఖరరావ్...

శేఖరం : హియర్ ప్లీజ్ వస్తున్నా, అబ్బ వెధవ బూటు పట్టడంలేదు...... (ఇంటర్వ్యూ గదిలోకి వెళ్తాడు)

(ఇంటర్వ్యూయర్సు ముగ్గురూ ఏకకంఠంతో) హల్లో గుడ్ ఆఫ్టర్‌నూన్ టేక్ యువర్ సీట్...అల్లా కూర్చో,

శేఖరం : గుడ్‌మార్నింగ్ సార్స్. అఁ సారీ...గుడ్ ఆఫ్టర్‌నూన్ సర్స్.

ఇంటర్వ్యూ : అఁ...కూర్చో కూర్చో నీ పేరేమిటి...

శేఖరం : యస్. శేఖరరావు.

ఇంట : ఆంధ్రుడవా...కృష్ణా జిల్లా...

శేఖరం : ఔను సార్.

ఇంట : ఉహూ...వయస్సు ఇక్కడ ఉందిలే 24...బర్తు సర్టిఫికేట్ ఉందా... ఉహుఁ—అదేనా అంతకన్న గట్టి నిదర్శనం ఏమైనా ఉందా ?

శేఖ : అది మా ప్రిన్సిపాలుగా రిచ్చిందండి...

ఇంట : ఔనులే...ఖోర్తుఫారంఅప్పుడు మీ వాళ్లు చెప్పిందేగా...అంతకన్న జాతకచక్రం అవేమన్నా ఉన్నాయా...

శేఖరం : లేవండి.

ఇంట : సరే...బి. ఎ. లో నీసబ్జెక్టు...

శేఖరం : ఎకనమిక్స్ అండి.

ఇంట: దట్సుగుడ్! మంచిసబ్జక్టే—ఇంటర్మీడియేట్‌లో...

శేఖరం : మాథమిటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ అండి...

ఇంట : ఏం...మరి బి. ఎ. లో ఎకనమిక్స్ తీసుకొన్నావేం? అది గిట్టుబాటు కాలేదా...

శేఖరం : కాదండి...ఆ సబ్జెక్టులో సీటు లేదన్నారండి...

ఇంట 2: మంచిమార్కులొస్తే ఇస్తారే...

ఇం 1: రాలేదు గాబోలులెండి, పోనీ కదలేద్దాం...ఎకనమిక్స్ ఫస్టుక్లాసులో వచ్చావా ?

శేఖరం : జౌనండి.

ఇం 2: నువ్వు బి. ఎ. ప్యాసయి ఎన్నాళ్లయింది ?

శేఖరం : నాల్గు ఏళ్లు అయిందండీ...

ఇం 1 : ఇన్నాళ్ళూ ఏం చేస్తున్నావ్ ?

శేఖ : ఊళ్ళోనే ఉన్నానండి.

ఇం 3 · ఏం! ఉద్యోగం చెయ్యటాని కిష్టంలేదా ?

శేఖరం : (గుక్కిళ్లు మింగుతూ) కాదండి. దాదాపు పదిహేను ఇంటర్వ్యూల కెళ్లానండి.

ఇం 1 : ఎక్కడా పనికి రాలేదన్నమాట. హు!

ఇం : 2 బాడీ లైన్ బౌలింగ్ అంటే ఏమిటి ?

శేఖరం : (నట్టుతూ) బాడీ లైన్

బౌలింగ్ అంటే...బాడీలైను......బాడీలైను......

ఇం 1: క్రికెట్ ఎప్పుడైనా ఆడావా?

శేఖరం: లేదండి.

ఇం 1: పోనీ చూశావా?

ఇంట 2: క్రికెట్ అంటే చిమ్మటం, అనుకొంటున్నావేమో... (అహ్హహ్హ అని ముగ్గురు నవ్వుతారు శేఖరం గట్టిగా నిట్టూరుస్తాడు)

ఇం 3: నీకీ ఉద్యోగం వస్తే - అంటే ఇచ్చామని కాదు.. నీకు చెయ్యటానికేమైనా అభ్యంతరం ఉందా?

శేఖరం: లేదండి.

ఇం 1: కాస్ట్ అక్కౌంట్సు ప్యాసయావా?

శేఖరం: లేదండి.

ఇం 3: షార్టుహాండ్ టైప్‌రైటింగ్ ఏమన్నా వచ్చునా:

శేఖరం: (కొంచెం చిరాకత్తి) రావండి

ఇం 2: పోనీ—పెట్రోల్ నీటికంటె తేలికా బరువా?

శేఖరం: తేలికండి.

ఇం 3: పోనీలే ఆ మాత్రం తెలుసు గదా...పెట్రోల్ వాడే మోడర్న్ కార్లు ఐదింటి పేరు చెప్పు.

శేఖరం: (మాట్లాడడు.)

ఇం 3: పెట్రోల్ కాక ఇంకేమైనా కార్లల్లో వాడ్తారా...

శేఖరం: (కోపంతో మాట్లాడక గొంతు సవరించుకొంటాడు.)

ఇం 2: అతనికి తెలియదులెండి. ఇంకా ఏమిటి...నీ ఇతర క్వాలిఫికేషన్సులో కథలూ అవీ వ్రాశాను అని ఉంది. నీకు సారస్వతంలో మంచి ప్రవేశం ఉందా?

శేఖ: మంచి అని కాదండి కొద్దిగా ఉంది. చిన్న చిన్న కథలూ అవి వ్రాస్తానండి.

ఇం 1: పబ్లిష్ అయ్యాయా...ఎన్ని అయాయి?

శేఖ: ఒక యిరవైముప్ఫై దాకా అయాయి.

ఇం 2: ఇంకేం.. పేరున్న ఆథర్ వన్నమాట. అయితే దానివల్ల మంచి ఇన్‌కం కూడా వచ్చి ఉంటుంది. నీకీ చిన్న ఉద్యోగం ఎందుకు.

శేఖరం: చాలా పత్రికలు డబ్బు యియ్యవండి. కొన్ని యియ్యవండి.. ఇచ్చేవేమైనా ఉంటే ఐదు నెల్లకో ఆరు నెల్లకో ఒక పదిరూపాయలు వస్తాయండి.

ఇంట 1: నేను నమ్మను. మొన్న మా ఫ్రెండ్ స్ట్రాండ్ కొక పేజీ కథపంపాడు, వాళ్లు 400 రూపాలు పంపించారు. సరే... అంతటితో ఆపుదాం. బ్రిటిష్ ప్రధానమంత్రి ఈ మధ్య కామన్సులో ఒక బిల్లు పెట్టాడు. దానిమీద ప్రభుత్వ పక్షం ఓడిపోయింది. దాని వివరాలేమైనా చెప్పగలవా...

శేఖరం: అదేదో నాకు తెలియదండి.

ఇంట: నువ్వు సాహిత్యపరుడివన్నావుగా, పేపరు రెగ్యులరుగా చదవ్వా...

శేఖ: చదువుతానుగానండి. అది సరిగ్గా చదవలేదండి.

ఇంట 3: ఈ సంవత్సరం ఇండియా ప్రభుత్వం ఆదాయవ్యయాలు ఎంత?

శేఖ: 493 కోట్లు ఆదాయం...ఖర్చు..

ఇంట 3: నాలుగువందల తొంభైమూడు.. ఏమండీ ఆ ఫిగర్ కరెక్టా...తప్పను కుంటాను.

ఇంట 1: తప్పేననుకొంటాను చూడాలి. ఊఁ-ఈ ఏడు వింబిల్డన్ టెన్నిస్ ఛాంపియన్ ఎవరు?

శేఖ: (ఒళ్లు మండుకుపోయి) అయ్యా ఇవన్నీ ఈ ఉద్యోగం చెయ్యటానికి కావల్సినవేనా?

ఇంట: (అథార్టీతో) అబ్బాయి... పెద్దలయెడ మర్యాదగా ప్రవర్తించటం నేర్చుకో అది...ఉద్యోగం చేద్దామని వచ్చావా...లేక...

శేఖ: చేద్దామనే వచ్చానండి. కాని మీరు నీకు తెలియనివేవో చెప్పమన్నట్లు వచ్చిన కాండిడేట్‌నల్లా వెటకారం చేసి పంపిస్తున్నారు. పిల్లికి చెలగాటం...ఎలకకు ప్రాణపోకటం అన్నట్లుగా ఉంది. నేను ఈ ఇంటర్వ్యూకు నా భార్యనగలు తల్లినగలూ అన్ని తెగనమ్ముకొని ఒక్కొక్క ఇంటర్వ్యూకి వందరూపాయిలు చొప్పన ఖర్చు తగలేసుకొని, కడుపు మాడ్చుకొని వచ్చాను.

ఇం 1: నిన్ను రమ్మని మేం బతిమాలినట్లున్నామే? అయినా ఇలా అధిక ప్రసంగం చేస్తేనే పది పన్నెండు ఇంటర్వ్యూలలోను చెల్లని రూపాయివయి ఉంటావు.

శేఖ: లేదండి. ఇన్నాళ్లూ బిగబట్టుకొని నిదానంగానే ఉన్నానండి కానీ ఫలితం లేదండి. ఎప్పటికప్పుడు అధికారులు తమకు కావల్సినవార్ని గుర్తుపెట్టుకొని ధర్మంగా ఎన్నికపేరిట ఈ డంబాచారం అంతా నడుపుతున్నారు. వందలమందీ నాలాంటి దరిద్రులే ఈ ఎరలో వేలు తగలేసుకొని మీరు న్యాయవర్తనులని నమ్మి తలలమ్ముకొని వస్తున్నారు.

ఇం 2: అధిక ప్రసంగం చెయ్యకు. వేల అప్లికేషన్లువస్తుంటే కామన్‌సెన్స్ ఉన్నవాడెవడో లేనివాడెవడో చూసుకోకుండా

మేము ఈ ఉద్యోగం ఎల్లా ఇస్తామను కొన్నావ్... మేం న్యాయంగానే చేస్తున్నాం.

శేఖ: అల్లా అని ప్రమాణం చెయ్యగలరా?

ఇం 2: కీప్ క్వైట్! మేం నీముందర ప్రమాణాలు చెయ్యటానికి కూర్చోలే...

శేఖ: ఔను ఎందుకు చేస్తారు. అసెంబ్లీ మెంబరు అవటానికి ప్రమాణం చెయ్యాలి డిగ్రీ పుచ్చుకోటానికి ప్రమాణం చెయ్యాలి. కోర్టులో పెదవి మెదిపేందుకు ప్రమాణం చెయ్యాలి. న్యాయం విచారించే అస్సెసర్ల చేత కూడా జడ్జి ప్రమాణం చేయిస్తాడే. కాని మీకు ఒక్కొక్కరికి ఇద్దరు ముగ్గురూ మీ కాండిడేట్లే ఉండిరి. వాళ్ళ కిచ్చేందుకు ఈ భాగోతంఅంతా నడిపే మీరెల్లా ప్రమాణం చేస్తారు.

ఇంట 1: షటప్... ప్యూన్ సెక్ దిస్ ఫెలో ఔట్.... వీడిని బైటికి గెంటెయ్...

శేఖ: అక్కర్లేదు సార్ నే వెళ్తాను. గుడ్ బై, ఇంక ఇంటర్వ్యూకే గుడ్ బై, ఛీ... నీచుల్లారా... (నిష్క్రమిస్తాడు)

ఇంట: వాట్ ఎ స్కౌండ్రల్... చెల్లని రూపాయిగాడు... హుష్... ప్యూన్ నెక్స్ట్.

రంగము 3

(శేఖరం ఇల్లు)

శేఖరం: అమ్మా... ఈ రూపాయి చెల్లదట. ఈ బండి అబ్బికి నాల్గు అణాలు ఇచ్చి పంపించు...

తల్లి: వచ్చావా నాయనా, దా...... అమ్మాయ్ మీ ఆయన వచ్చాడు కాళ్లు కడుక్కొనేందుకు నీళ్లియ్యమ్మా...... ఇప్పుడే వస్తున్నా నాయనా...

జానకి: (ప్రవేశించి) కాళ్లు కడుక్కోండి.

శేఖరం: నువ్వు ఎప్పుడొచ్చావ్...

జానకి: ఏమైంది వెళ్లినపని.

శేఖరం: ఏమైంది... అక్కడే తేలిపోయింది. మునుపు ప్రతి ఇంటర్వ్యూకి సెలరోజులాగాక లేదు అని జవాబు వచ్చేది. ఈ మాటా బాధ లేకుండా అక్కడే తేల్చుకొని వచ్చేశాను.

జానకి: ఏం ఏమయిందీ ఏమిటి.

శేఖరం: ఏముంది... ఎప్పటిలాగే వెటకారంగా వెధవప్రశ్నలు వెయ్యటం ప్రారంభించారు. ఇంక ఉండబట్టలేక మొహంమీదే వాళ్లను నాల్గూ అనొచ్చాను. ఏం ఎందు కేడుస్తున్నావ్?

జానకి: ఏమీ లేదు..... మా నాన్న అన్నంతపని చేశారు. నాకూ మీలాగే కోపంవచ్చి, ఆయన్ని నాల్గు మాటలూ అని ఉన్న పళాన బయలుదేరి వచ్చాను. ఆయన వెళ్ళొద్దంటే వెళ్ళొద్దన్నారు. నాకు అభిమానం ఆగలేదు. ఇక్కడా మీరూ మునుపటి పద్ధతిలోనే ఉంటిరి. (కళ్ళనీళ్ళు)

శేఖరం: ఏం చేస్తావ్... చేసుకొన్న వాళ్ళం చేసుకొన్నంత అనుభవించాలి.

తల్లి: (ప్రవేశించి) బండివాడు వెళ్లాడు అబ్బాయి. లే.. స్నానంచెయ్యి, భోంచేద్దువుగాని, పట్నంలో సరిగ్గా తిండి తిన్నావా? అదేమిటే అమ్మాయి అల్లా కంటనీ రెడుతున్నావ్...

శేఖరం: నాకు ఉద్యోగం రాలేదని...

తల్లి: ఛాఛా... అదేమిటి అంతమాత్రానికే. ఇవాళ కాకపోతే రేపవుతుంది. రోజులు అట్టే ఉండిపోతాయా ఏమిటి?

జానకి: కాదు అత్తా ఆయన కోపం తగ్గించుకోలేక వాళ్లను తిట్టి ఉద్యోగం అక్కడే చెడగొట్టుకొన్నారట... పోనీ శాంతంగా ప్రయత్నిస్తే ఏమైనా అయేదేమో (గుక్కిళ్లు మ్రింగుతుంది)

శేఖరం: శాంతంగానే ప్రయత్నిద్దును. కాని, అక్కడో స్నేహితుడు చెప్పాడు. తనకీ ఇంకా ఏడుగురికీ ఈ ఉద్యోగాలు కేటాయింపబడ్డాయనీ నేను రావటం శుద్ధ దండగనీ ముందే చెప్పాడు. అసలే ఆవాళ అంతా చెల్లని రూపాయితో బ్రతుకు అస్తవ్యస్తమైపోయింది. అమ్మా నేనూ చెల్లని రూపాయినే అయాను.

తల్లి: ఎందుకౌతావు నాయనా చెల్లని రూపాయివి ఎప్పుడూ కావు. ఒకనాడు ధర ఎక్కువ పలుకుతుంది ఒకనాడు తక్కువ పలుకుతుంది. అంతేగాని నాణెం అన్నాక ఏదోమాదిరి చెల్లుబాటు కాకపోదు. కాకుంటే కోరికలు ఆశయాలు, అనుకొన్నంతా చెల్లాలంటే అమరకపోవచ్చునుగాని, సర్దుకు బ్రతకగలిగితే, ఎక్కడికక్కడే చెల్లగలం. ఏ లేందుకు ఊళ్లులేకపోతాయిగాని అనుకున్నతినేందుకు ఊళ్లులేవా...

శేఖరం: అవే లేవమ్మా... లేనిరోజులొచ్చాయి.

తల్లి: ఎప్పటికీ కాదు నాయినా, రెక్కలో బలం ఉన్ననాడు, నోట్లో నాలుక ఉన్నన్నాళ్ళూ, కలోగంజో తాగి బ్రతకలేకపోం! కాకుంటే బి. ఎ. నని మరిచిపోయి, ఏ సంపాదన అనువైతే ఆ సంపాదనకే ప్రయత్నించు. కాస్తనోట్లో ముక్కంటూ భగవంతు డిచ్చాడుకదా... నల్గురికీ చెప్పకొనైనా బ్రతకొచ్చు. రండి లోపలికి రండి... (వెళ్లుంది)

జానకి: (తేరుకొని) అబ్బా... నిజంగా అత్తగారికి ఎంత ధైర్యమండీ.

శేఖరం: అమ్మధైర్యమే నన్ను రక్షిస్తోంది. ఉద్యోగంలేదని ఊరంతా ఈసడించారుకాని అమ్మ ఒక్కనాడు ఒక్క మాటనలే. ఏపనైనాసరే చెయ్యినాయనా- అని అన్నమాట ఈనాటిదాకా, ఏనాడూ అనలే - ఈనాడైనా నిరుత్సాహపడితే చెప్పింది ధైర్యం...

జానకి: ఔనండి... ఆమె అల్లా చేసుకొస్తున్నారు గనుకనే కాపరం గుట్టుగా గడిచివస్తోంది. చెల్లని రూపాయలమనుకుంటే ఎల్లా...

శేఖరం: నిజమే జానకీ పద... రూపాయిలమనుకొంటే చెల్లకపోయాంగాని, చిల్లరగా చిల్లరగా చెల్లకేం...

తల్లి: (లోపల్నించి నీళ్లతోడానురా నాయనా.. అమ్మాయ్ విస్తరెయ్యి.)

శేఖ: వస్తున్నా అమ్మా.. పద జానకీ పద... (నిష్క్రమణ) ★



భిక్షాపాత్రలు



శ్రీ సి. వి. కృష్ణరావు

"మధ్యాహ్నం గిన్నెలో అన్నం బెట్టి వుంచాను; సాయంత్రం అంట్లు తోమటానికి వేసేటప్పుడు చూస్తే ఏమీ లేదు. ఏమైనట్లు? మీరు యింట్లో నే వున్నారుగా, నేను నిద్రపోతున్నప్పుడు."

"ఒక బ్రాహ్మణకుర్రాడు వస్తే పెట్టాను."

"మరిపచ్చడి పెట్టలేదేం?"

"మాపటికి మన కుండాలిగా?"

"ఇంత పిసినిగొట్టుతనం..."

"లేకపోతే యిక్కడ సత్రం బెట్టామా?"

"సత్రం బెట్టకపోతేమాత్రం అడుక్కుతింటానికి వచ్చిన వాళ్ళదగ్గరేనా మీ స్వలాభం?"

"ఐతే నీవు రోజుకు ఎంతమందికి బిచ్చం వేస్తున్నావు?"

"వచ్చిన వాళ్ళందరకు."

"ఎంతమంది సుమారు?"

ముగ్గురు నలుగురు"

... అంతమందికీ

... ని వున్నావంటే చాల ...శేనే"

...మందున్నారు గనుక, ఏదో వాళ్లు వస్తూనేవున్నారు; మనం ...తూనేవున్నాం"

ఎందుకు రభస అని వూరుకున్నా. లోకం తనవల్ల పోషింపబడుతున్న దను ...కున్నే వ్యక్తులకు మరీ మరీ చెప్పి లాభం లేదు. ఒక చతుర్భుజం వైశాల్యం గుణించినట్లు నేటి దారిద్ర్యావస్థ మేరకని పెట్టలేనిది అందువల్ల ఎంత దాతృత్వంవుంటే యీ దారిద్ర్యం రూపుమారగలదో చెప్పలేము. జనం అలా అనుకోక తమ దాతృత్వంవల్లనే దరిద్రులు బ్రతుకుతున్నారను కుంటారు.

*   *   *   *

ప్రొద్దున్న లేచి కాలకృత్యాలు తీరినాక బజారికెళ్లాను.

ఒక కొట్టుముందర గుడ్డివాళ్లిద్దరు పాకులాడుతూ పోతున్నారు. వారికి తోడువేళ్లు తెగిపోయిన కుష్ఠురోగి. మణికట్టుతో గిన్నె పట్టుకొని "అయ్యా బిచ్చం" అంటోంది ముష్టిది, షావుకారితో. వారిద్దరూ రోడ్డు చివర నిల్చున్నారు. షావుకారు ఒక పైస విసిరేశాడు. ఆ పైస కొట్టుముందున్నటి బండమీద పడ్డది.

చేతుల్లో గిన్నెకింద పడ్డది. వ్రేళ్లు లేని మొండిభాగాలు రెండు కాణీ అంచులమీద పెట్టి లేవనెత్తపోతోంది. రాదు. మళ్లా ప్రయత్నం. ఒకబెత్తెడు లేచాక మళ్లా క్రిందపడ్డది. షావుకారు చూస్తున్నాడు. నేనూ చూస్తూనే నిల్చున్నా.

మళ్లా మణికట్టు కాణీతో పరిశ్రమ చిక్కింది. నెమ్మదిగా తీసింది. గిన్నెలో వేయబోయింది. కిందబడ్డది. షావుకారు ముఖం చూశా.

దులపమంటున్నాడు గుమాస్తాని గాజు సామాన్లు. క్రిందపైస తీసి గిన్నెలో వేశా-షావుకారుముఖం అటు త్రిప్పుకొని వున్నాడుగా.

"ఆ బజార్న యింటావిడ ఎవరు పోయినా అణా యిస్తుంది. అటుబోండి" అన్నా.

"అయ్యా అటే పోతున్నామండి," అంది.

నేను అటు బజారువైపు వెళ్దామని కొంచం దూరం వెళ్లాక యింకో బిచ్చగాడు కనపడ్డాడు. అతనికి ఒకేకాలు—రెండోకాలు కర్ర—ఒకేచెయ్యి. రెండో చెయ్యి మొండిది.

"ఇదిగో యిది తీసికో."

గిన్నెలో వేయించుకొన్నాడు, తడబడుతూవచ్చి. "ఇటుచూడు ఒక పని జేస్తావ్?"

"ఏంధండి?"

"బిచ్చగాళ్ళు గుంపులుగా ఎక్కడుంటారు?"

"ఆ పెళ్లోరింటికాడ-ఏమన్నా దొరుకుద్దని."

"నీకో పావలా యిస్తా యీ పన్జెయ్"

"..........."


"ఈ బజారు చివర ఆయింట్లో ఎవడు పోయినా అణాయిస్తారని వాళ్ళతో చెప్పు-నేనూ నీ వెంబడివచ్చి దూరంగా నిలబడతా." అని పావలాబిళ్ళ వాడిగిన్నెలో పడేశా.

పదిగజాలు పోవటానికి పావుగంట గంటేడు. 'ఎవణ్ణి వుద్ధరిద్దామని పొద్దున్నే యీ వుద్యోగం పెట్టుకున్నా?' అనుకున్నా, అతనితో నడవలేక.

పెళ్లింట్లో నీళ్ళు గోడవెంబడి కాలువకు ఎక్కువై బజార్లపొర్లాయి. బజారంతా బురద - మురికినీళ్ళ బురద.

(39-వ పేజీ చూడండి)

అయిదెకరాలకోసం



ఉబుసుపోకకి నేనూ, మా స్నేహ బృందమూ, రామూర్తిగారి డాబా మీద సాయంకాలం కూర్చొని చల్లటిగాలి మేస్తూ లోకాభిరామాయణం పారాయణం చేస్తున్నాము. మా లోకాభిరామాయణంలో మేము చర్చించని విషయమంటూ ఉండదు. చిల్లర కొట్టు సుబ్బిసెట్టిదగ్గర నుంచీ, ఇండియా ప్రెసిడెంటు రాజేంద్ర ప్రసాదువరకూ, మా నిశిత విమర్శనకు గురి అయ్యేవాడు. ఆనాడు మాదృష్టి రాజకీయ బాధితులవేపు మళ్ళింది.

మా సుబ్బారావిలా అన్నాడు.

"ఆరోజుల్లో, క్విట్ ఇండియా ఉద్యమంలో, తెల్లవాళ్ళ హయాంలో ఒక్క రోజు జైలుకు షికారుగా పోయివచ్చి ఉంటే, అయిదెకరాల నిక్షేపమైన మాగాణి మన చేతుల్లో పడేదిగదా!"

"అదేమిటిలే, దేనికయినా అదృష్టముండాలి. చేసిన పనులు అలా కలిసిరావాలి" అన్నాడు రామూర్తి.

"అందరికీ ఇచ్చారంటావా, ఆ అయిదెకరాలయినా?" అన్నాడు సుందరం.

"దరఖాస్తు పెట్టుకొని వాడిది పాపం అనుకో, జైలుకుపోయినట్లు సర్టిఫికెట్లు పట్టుకొచ్చిన వాళ్ళకల్లా భూములు మంజూరయినయి" అన్నాడు సుబ్బారావు.

"ఏంరా కృష్ణారావూ, అన్నట్టు నీవు గూడా జైలుకెళ్లినట్టున్నావు? నీకూ ఏమయినా గిట్టిందా?" అన్నాను నేను.

"ఎప్పుడో మనవాళ్ళొచ్చి, అయిదెకరాలిస్తారని నేనప్పుడు జైలుకెళ్ళానా? వీళ్ళను దేబిరించటానికి? మనం ఫలాపేక్షతో దేనినీ చెయ్యమనుకో. మన కర్తవ్యంగా పనిచేస్తే బాగుంటుంది అని తోచింది. అమలులో పెట్టాం వెంటనే." అన్నాడు కృష్ణారావు.

మా స్నేహ బృందంలో కృష్ణారావు జైలుకెళ్లాడని చాలామందికి ఇదివరకు తెలియదు. ఆ జైలులో జీవితం, అక్కడ జరిగిన విశేషాలు పూసగుచ్చినట్లు చెప్పమని కృష్ణారావుని బలవంతపెట్టారు. కృష్ణారావు విధిలేక ఇలా చెప్పటం సాగించాడు. అందరం చెవులు నిక్కపొడుచుకొని, అతని చుట్టూ మూగి, దీక్షగా వింటానికి ఉపక్రమించాము.

... ...

నాతరహా మొదటినుంచి ఎలా ఉండేదో మీకు తెలుసుగా. మనం పట్టిన కుందేటికి మూడే కాళ్లు. మనం ఒక పని అనుకుంటే అది జరిగి తీరాల్సిందే.

అది, 1942 సం॥ అగస్టు నెల. గాంధీగారు 'క్విట్ ఇండియా' తీర్మానం ప్రవేశపెట్టారు. దేశంలో అన్నిమూలలా ఎక్కడ చూసినా 'క్విట్ ఇండియా' మారుమ్రోగుతున్నది. తెల్లవాళ్ళు దెయ్యపు కళ్ళతో పరిస్థితిని ఎప్పటికప్పుడు ఆకళింపు చేసుకుంటున్నారు. ఎక్కడ చూసినా పోలీసు వ్యానులు తెగతిరుగుతున్నాయి. దేశం అట్టుడికినట్టు ఉడికిపోతున్నది. ఈ దెబ్బతో అటో ఇటో తేలాలని యావన్మంది పట్టుదలతో ఉన్నారు.

అప్పటికి నాకు సుమారు ముప్పది సంవత్సరాలుంటాయి. యువకరక్తం నాలో ఉరకలు తీస్తున్నది. ఆ రోజుల్లో, మాకు గురువు జానకిరామయ్యగారు. ఆయన ఎలా ఏ వేళ ఏది చెయ్యమని చెప్తే అది చేసేందుకు నేను, మా జట్టు సిద్ధంగా ఉన్నాము. మా నాన్నగారు ప్రభుత్వోద్యోగిఅయినా ఆయనలో దేశభక్తి ప్రతి నరంలోనూ జీర్ణించి ఉంది. నేను ఈ దేశీయ ఉద్యమంలో పాల్గొంటూ ఉంటే ఆయన నన్ను ఎక్కువగా ఉత్సాహపరిచేవాడు.

మా గురువైన జానకిరామయ్యగారు ఉద్యమంలో ఉరకటానికి మాకు ఆజ్ఞ ఇచ్చి, ఒక నిర్ణీతమైన కార్యక్రమం చేతికిచ్చారు. మా బృందము జట్లుజట్లుగా చేరిపోయింది కార్యసాధనకు. నేను, గోపి ఒక జట్టు. మా పని ఆ రోజు రాత్రే మొదలుపెట్ట దలిచాము. గోపి ఎవరిదో సైకిలు తీసుకొచ్చాడు. తారుడబ్బా, కుంచె సంపాయించాం. రాత్రి పదిగంటలకి భోజనమూ ... కొన్నాము. ఇంకా ... ఊళ్ళో కనపడిన ... కాయంత అక్షరాలతో ... అని, నేను ముద్రకొట్టినట్లు ... తారుతో రాశాను. ఒక ప్రక్క ... 'బుంయిబుంయి' మని ఊళ్లో తిరు... ఉంది. మేము దాన్ని తప్పించుకు ... సైకిలెక్కి ఊరంతా తిరుగుతూ, మ... మధ్య ముఖ్యమయిన ఆఫీసులున్నచోట ఆగి, గోడలమీద 'క్విట్ ఇండియా' ముద్ర వేసి సాగిపోయాము. తాలూకాఫీసు, రిజిష్ట్రారుఆఫీసు, మునసబుకోర్టు, సబు కోర్టు గోడలు చూసుకొని కలక్టరాఫీసు ప్రవేశించి, ఆఫీసుగోడలను తా... యథాలాపంగా సత్కరిస్తున్నా... అప్పటికే అర్ధరాత్రి ఒంటిగం...

"శ్రీరాగి"

కొడవస్తూ ఉంటుంది. ఇంతలో వెనుకనుంచి మామీద బ్యాటరీలైటు పడ్డది. ఎవరో వెనకనుంచి 'ఏయ్? ఎవరది? ఆగండి' అని దబాయింపుగా కేక వేశారు. మేము వినిపించుకోకుండా సైకిలులాగి ముందుకు పోనిచ్చాము. కాని రెండు గజాలు పోయినామో లేదో ముందొక పోలీసు దారి కడ్డంగా పెద్ద కర్రనొకదానిని అడ్డు వేశాడు. ఇంక మాకు దిగక తప్పింది కాదు.

ఇంతలో వెనకనుంచి నలుగురయిదుగురు పోలీసులువచ్చి కలుసుకున్నారు.

"ఏయ్? మీరేం చేస్తున్నారు కలక్టరాఫీసులో ఇంత రాత్రి వేళ?"

"ఇప్పుడే సినిమా రెండో ఆట అయిపోయింది. అడ్డదోవ గదా అని ఇలా వస్తున్నాము" అన్నాను నేను.

"మీదగ్గ రేమున్నయి?"

"మా దగ్గరా? మా దగ్గరేముంటయి. ఏమీ లేవు."

"పోనీయండిరా వాళ్ళని పాపం!" అన్నాడు వాళ్లల్లో ఒక పోలీసు.

మేము మళ్లీ సైకిలెక్కి జోరుగా పోవటం మొదలెటాం. పంచెలో దాచిన బ్రష్షూ, తారుడబ్బా వాళ్ళ కళ్ళబడలేదు.

ఇంతలో ఆ పోలీసులు ఏమనుకొన్నారో, ఏమో మళ్ళీ వచ్చి, మమ్మల్ని పోనీయకుండా అటకాయించి 'ఏయ్ మీ దుస్తుల్లో ఏముందో చూడాలి" అని దబాయించారు.

"మహ చక్కగా చూసుకోవచ్చు, అసలు ఏమన్నా ఉంటేగా" అని నేను లేని ధైర్యంతో బూకరించాను.

పోలీసు నా చెయ్యిపట్టుకు లాగాడు. తారుడబ్బా, బ్రష్ బయటపడ్డాయి.

పోలీసు లవి చూసి తీసుకొన్నారు.

వాళ్లలో ఒకడు విజిలూదాడు. ఫర్లాంగు దూరంలో నే ఉన్న పోలీసువాను రివ్వున వచ్చి మా ముందు ఆగింది.

గోపీ గుండెలలో రాయి పడ్డది. నేను మాత్రం ధైర్యంగా నే వున్నాను.

రిజర్వు పోలీసులు వానులోనుంచి దిగి లాఠీకర్రలతో మమ్మల్ని నాలుగయిదు పోట్లు పొడిచారు. నే నా పోట్లను మౌనంతో స్వీకరించాను. గోపీ ఆ దెబ్బలకి చిన్న మూల్గు మూల్గాడు.

'ఊఁ ఎక్కండి! చూస్తారేం!' అని ఇంకో పోటు పొడిచారు నన్ను లాఠీతో.

'ఉండవయ్యా, ఎక్కుతున్నారులే. ఎందుకట్లా గోల చేస్తావు?' అని దబాయిస్తూ నేనూ, గోపీ వానులో ఎక్కాం.

పోలీసువాను పోలీసుస్టేషనులో ఆగింది. మేము వానునుంచి దిగి పోలీసుల వెంబడి లోనికి పోయినాము. సబ్ఇన్‌స్పెక్టరు కుర్చీలో ఆసీనుడై యున్నాడు. నన్ను చూసి కొంచెం చకితుడయ్యాడు.

"ఏం క్రిష్టారావు? ఏమిటీ వేషం" అని ప్రశ్నించాడు. నేను మాట్లాడలేదు. ఊళ్లో గోడలన్నిటిమీదా 'క్విట్ ఇండియా' అని తారుతో ముద్రించినట్లు పోలీసులు సబ్ఇన్‌స్పెక్టరుతో చెప్పారు.

సబ్ఇన్‌స్పెక్టరు మా నాన్నగారి నెరుగును కొద్దో గొప్పో పరిచయముంది.

'కృష్ణారావ్, ఇప్పటికయినా మించిపోయిం దేమీ లేదు. మీ యిద్దరూ మీరు చేసిన పనికి, క్షమార్పణ కోరుకున్న బేషరతుగా వదిలిపెట్టేస్తాను' అని ఎంతో సేపు బోధించాడు. గోపీకి లోపల 'అపాలజీ' ఇచ్చి 'బ్రతుకు జీవుడా' అని బయటపడదామనే ఉంది. కాని అందుకు నామన సంగీకరించలేదు. తెలిసే మన మీ ఉద్యమంలోకి దిగాము. ఇంక వెనక్కి—



తిరగటం పురుష లక్షణం కాదను కొన్నాను.

'మేము చేసినపని ఒప్పుకొంటున్నాము. అందుకు 'అపాలజీ' ఇవ్వాల్సిన అవసరం ఏమీ లేదు' అని ఇన్‌స్పెక్టరుతో చెప్పాను.

ఆ రాత్రి మమ్మల్ని సబ్‌జైలులోకి తోశారు. అదివరకే మన స్నేహితులు కొంతమంది జైలులో ఉన్నారు. వాళ్లు నన్నభినందించారు. తెల్లవారగానే ఈ వార్త మా యింట్లో తెలిసింది. మా అమ్మ తెగఏడ్చింది. కాని నేను అధైర్యం చెంద లేదు. మా నాన్నగారు తోటి ఉద్యోగస్థులను జైలుకుపంపి నన్ను ప్రోత్సహించారు. ధైర్యంతో ఉండమన్నారు. ప్రాణం పోయినాసరే అపాలజీ కోరవద్దన్నారు. ఇంక నాకేం గావాలి?

అలా వారంరోజులు మావూరి సబ్‌జైలులో గడిపాము. అప్పటికి ఆ ఊరిలోనివాళ్లు దాదాపు మూడువందలమంది జైల్లో ఉన్నారు. ఈ వారంరోజులూ మాకు తిండితిప్పలు బాగానే గడిచినయి. ఎందుకంటే మా గురువుగారు గూడా మేము వచ్చిన మరునాడే జైలుకు వచ్చారు. వారి ద్వారా మాకు కావలసిన సిగరెట్లు, కాఫీలు, ఏకధాటిగా జైలులోకి ప్రవహించినయ్. ఏమూల ఉన్నా డబ్బు ప్రభావం ఎవరు కాదనగలరు?

వారంరోజులు గడచినతర్వాత మా యిద్దర్నీ కోర్టులో సబ్‌డివిజనల్ మేజస్ట్రేటు ఎదుట హాజరు పెట్టారు.

స. డి. మే: ఏమయ్యా, నీ మీద పోలీసువారు 'ఊరిగోడలనిండా 'క్విట్ ఇండియా' అని తారుతో వ్రాసినట్లు నేరం మోపారు. నీకు తెలుసునా?

నేను: నాకు తెలుసునండి.

స. డి. మే.: నీవూ, నీ స్నేహితుడూ గోడలమీద 'క్విట్ ఇండియా' వ్రాసిన మాట నిజమేనా?

నేను: యథార్థమేనండి.

స. డి. మే: ఆ చర్య దేశద్రోహం క్రింద వస్తుందని తెలుసునా?

నేను: తెలుసునండి.

స. డి. మే: అయితే మీ రిద్దరూ, మీ మీద పోలీసులు మోపిన నేరం ఒప్పుకొన్నట్లేనా?

నేను, గోపి: ఒప్పుకొన్నట్లేనండి.

ఒక పావుగంటతర్వాత మేజస్ట్రేటు తాము వ్రాసిన తీర్పు కోర్టులో చదువుతూ మా కిద్దరికీ, దేశద్రోహ చట్టంక్రింద ఒకటిన్నర సంవత్సరాలు కఠినశిక్ష విధించినట్లు ప్రకటించారు.

అది విని గోపీ క్రుంగిపోయినాడు.

నా ధైర్యం ఏమాత్రం సడలలేదు. భారతదేశ దాస్యవిముక్తికి మనమూ పాటు పడుతున్నామని నాలో ఒకవిధమైన తృప్తిగలిగింది.

ఆ వేళ సాయంకాలము నన్ను, గోపీని, ఇంకా అయిదుగురిని ఆలిపురం సెంట్రలు జైలుకు తీసుకువెడతారని తెలిసింది. నా భార్యా, తండ్రీ తదితర చుట్టాలు ఆరోజు ఉదయం మాకు కన్నీళ్లతో వీడ్కోలు ఇచ్చారు. నా భార్యకనేకవిధాల ధైర్యం చెప్పి ఓదార్చాను. అప్పుడప్పుడు క్షేమసమాచారాలను ఉత్తరాల ద్వారా తెలపవలసిందని కోరాను. కొద్దిగా డబ్బు కూడా తండ్రిదగ్గర తీసుకున్నాను. కొంచెం దుస్తులు, పక్క చుట్టూ మొదలైన సరంజామా తీసుకొన్నాను.

మొత్తం మా గ్రూపులో ఏడుగుర మున్నాము. మమ్మల్ని ఆలిపురం జైలుకు తీసుకు వెళ్లటానికి నలుగురు పోలీసులు మా వెంట వచ్చేటట్లు ఏర్పాటయింది. పరిపాలన తెల్లవాళ్ళదే అయినా ఉద్యోగులంతా తెల్లవాళ్లు కాదుగా. ఆ పోలీసులు మాఊరివాళ్ళే. మాకు బాగా పరిచయమున్నవాళ్ళే. పొట్టకూటికి ఉద్యోగం చేస్తూ తెల్లవాళ్ళ మాట వింటూఉన్నా లోని దేశభక్తి ఎక్కడికి పోతుంది? పోలీసులతో మేము ముందుగానే ఏర్పాటు చేసుకొన్నాము. రెండుమూడు మజిలీలు చేసుకుంటూ కులాసాగా కాలక్షేపం చేస్తూ, ప్రయాణం సాగించటానికి నిశ్చయించుకొన్నాము. మాలో మేము కారాగార జీవితం గడపబోతున్నామనే చింత యేకోశానా లేదు. ఏదో పెళ్లికి వెళుతున్నట్లు సంబరపడుతున్నాము. అందరూ తలాకాస్త డబ్బులు తీసుకొన్నారు వాళ్లవాళ్ళదగ్గిరనుంచి.

ఆదినం నాకు బాగా జ్ఞాపకముంది. ఆ తేదీ 1942 సం॥ ఆగస్టు 17 వ తేదీ ఆ రోజున సాయంకాలము ఆరయ్యేసరికల్లా గుంటూరు చేరుకొన్నాము. ఇద్దరు పోలీసులను తీసుకొనిమాలో నలుగురు గుంటూరులో సినిమా చూడటానికి వెళ్ళారు. గుంతకల్లు పోయేబండి రాత్రి రెండుగంటలదాకా రాదు. హోటలులో భోజనంచేసి ప్లాటుఫారంమీదే యీసామానుతో విశ్రమించాము. రాత్రి రెండుగంటలకు గుంతకల్లువైపు పోయే బండి వచ్చింది. ఇంతలో సినిమాకు వెళ్లినవాళ్ళుకూడా తిరిగి వచ్చారు. అందరం బండిలో ఎక్కాము. మరునాటి ఉదయం పదిగంటలకల్లా, ఏదో స్టేషనులో భోజనంచేసుకొని మళ్ళీ ప్రయాణం సాగించాము. రైల్లో చాలా కులాసాగా కాలం గడిచింది. త్రాగినసిగరెట్లకు కాఫీలకు లెక్క లేదు. కాలం గడిచిన కొద్దీ మేమున్న ఊరికి దూరమైపోతున్నాము. లోపల ఏమూలో తిరిగి మన ఊరుకు వస్తామో రామో అనే భయం నక్కి ఉంది కాని బయటపడకుండా లోపలే అదిమిపెట్టి ఉంచాను. దేశంకోసం ఎంతమంది గడచిపోయినకాలంలో తమరక్తాన్ని ధారపోశారో, ఇంకా ధారపొయ్యనున్నారో? ఏనాటి లెక్కమిటి ఇంతమంది ముందు?

18 వ తేదీ చీకటిబడేవేళకి ధనికొండ చేరుకున్నాము. ఆ రాత్రికి అక్కడ మకాము వేయాలనుకొని, ఊళ్లోకిపోయి చక్కగా ఊరంతా చూశాము. విసుగు పుట్టేందాకా తిరిగాము. చివరికి ఎనిమిది తొమ్మిదిగంటలకు భోజనం చెయ్యటానికి పూటకూళ్ళయింటికి వెళ్ళాము.

ఆపూటకూటిల్లు ప్రొప్రయిటరు మేము 'ఫలానా' అని తెలుసుకొని మమ్మల్ని యెంతో ఆదరించాడు.

"మీరే నిజమైన దేశభక్తులు" అని పొగిడాడు. ఆ రాత్రి మాకు చక్కటి భోజనం పెట్టాడు. ఆ భోజనం యివ్వాల్టికికూడా నాకు మరుపు రాదు. డబ్బియ్యపోతే తీసుకోలేదు. తిరిగి ధనికొండ స్టేషను ప్లాటుఫారంమీద ఆరాత్రి మేము విశ్రమించాము. మరునాటి ఉదయం తిరిగి ప్రయాణం సాగించి రాత్రికి గుంతకల్లు చేరుకొన్నాము. ఆరాత్రి అక్కడ మకాము వేశాము.

ఇరవయ్యోతారీఖు ఉదయం కాలకృత్యాలు తీర్చుకొని కాఫీ త్రాగి ఏడు గంటలకు రైలు ఎక్కాము రైలు బళ్లారిలో ఆగగానే ముందు ఊళ్ళోకిపోయి అంతా చూసుకొని, అప్పుడు పోలీసు స్టేషనుకు వెళదాము అనుకొన్నాము. కాని మా ఆలోచన తారుమారయింది. రైలుబండి బళ్ళారిలో ఆగిందో లేదో, పోలీసు సూపరింటెండెంటు, వానుతో మాకోసం ఎదురు చూస్తున్నాడు. మేము రైలుదిగగానే మమ్మల్ని ఏడుగురిని మావూరి పోలీసులవద్ద నుంచి ఛార్జీ తీసుకొని పోలీసువానులో ఎక్కించారు.

వాన్ ఆలీపురం సెంట్రలుజైలుకు శర పాటు తో పోయి మొదటి సింహద్వారాన్ని వుంటూ రెండవ గేటుదగ్గర ఆగింది. రెండవ విచార్[illegible]టెండెంటుఆఫీసుఉంది. వాణ్ణి[illegible]వా ?" తోపాటు, కర్నూలు, వెధవ[illegible]" [illegible]చ్చిన డిటెన్యూలు ఒక "ఇల్లాంటిదా[illegible] ఉన్నారు. మేమంతా [illegible]ండి వచ్చే[illegible] దిగాము మా మూటా

"ఎం[illegible]సులో చాలా బెంచీ లున్నయి. ఒక వున్న[illegible] జైలు సూపరింటెండెంటు కూర్చొ పెడ[illegible]న్నడు. ఆయనముందు ఒక టేబిలు, ఆ టేబిలుమీద కొన్ని రిజిష్టర్లు పెట్టిఉన్నయి. టేబిలుచుట్టూ మూడు నాలుగు కుర్చీ లున్నయి. ఒక కుర్చీలో జైలు గుమాస్తా కూర్చున్నాడు.

మేమంతా ఆఫీసులోకి వెళ్ళి బల్లలమీద ఆసీనుల మయినాము. నేను, గోపీ అందరికన్నా చివరిబెంచీమీద దూరంగా కూర్చొన్నాము.

మా మూటాముల్లె అంతా సూపరింటెండెంటు ప్రాపర్టీ రిజిష్టరులో వ్రాసి స్వాధీనం చేసుకొంటున్నాడు. ఆఖరికి కట్టుకున్న దుస్తులు కూడా విప్పించారు. రెండు పొట్టి లాగూలు తెల్లవి, రెండు తెల్లటోపీలు, రెండు బనీనులు, రెండు తుండ్లు, ఒక కంబళి — అందరికీ పంచిపెట్టారు. డబ్బుగూడ దగ్గర ఉండ

నియ్యటం లేదు. ఇది నేను గమనించి, యేమిటి దారి అని ఆలోచించాను. చివరికి తట్టిం దొక ఊహ. లాగుపట్టికి చిల్లు పెట్టి దాంట్లో పదమూడురూపాయి నోట్లు దూర్చాను. ఎవరూ చూడకుండా. ప్రక్క వాళ్లకు గూడ డబ్బుఉంటే అలా దాచుకోండని సలహా ఇచ్చాను. అందరూ అలాగే చేశారు.

మా సామానులు అన్నీ సూపరింటెండెంటు లిస్టు వ్రాసుకొని జైలు దుస్తులు మాకు ఇచ్చి, మాచేత సంతకం చేయించుకొని, ఎప్పుడడిగితే అప్పుడు అన్ని దుస్తుల్ని చూపించాలని హెచ్చరిక చేశాడు. ఈ తంతు అంతా గడిచేటప్పటికి మధ్యాహ్నం రెండుగంటలయింది. కడుపులో ప్రేగులు అరవటం మొదలు పెట్టినయి.

తరువాత మమ్మల్నందరినీ జైలులోకి తీసుకొనివెళ్లి, ఎనిమిదో బ్లాకులో, సి క్లాసులో పడేశారు. ఆ బ్లాకు అర ఫర్లాంగు పొడవు ఆరేడు గజాలు వెడల్పు ఉంటుంది. చుట్టూ రెండు ప్రక్కలా ఇనుప కటకటాలు.

ఆలిపురం జైలు ఒక చిన్న పట్టణమంత పెద్దది. దానిలో అగస్టు ఉద్యమంలో విధ్వంసక చర్యలు జరపినవాళ్ళని పట్టుకొచ్చి మందలు మందలుగా పడేశారు. దానిలో అన్ని రకాల వాళ్ళూ ఉన్నారు. ఒకప్రక్క దొంగతనం చేసి పట్టుబడినవాళ్లూ, హత్యలు చేసినవాళ్లు, క్రిమినల్ కోర్టులలో శిక్షబడినవాళ్ళు ఉన్నారు. ఆ జైలులో పగలు ఆరు గంటలనుంచీ సాయంకాలం ఆరు గంటలదాకా ఏ మూలతిరిగినా తిరగొచ్చు. సాయంకాలం ఆరింటికి మాత్రం అట్టెండన్సు చూసేటప్పుడు మన బ్లాకులో మనముండాలి.

ఆ జైలులో చాలా బ్లాకులున్నాయి. దాంట్లో 'ఎ' క్లాసు 'బి' క్లాసు బ్లాకులున్నయి. స్నానానికి పెద్ద పెద్ద తొట్లలో నీరు ఉంటుంది. ఈ తొట్లు ఒక్కొక్కటి అరఫర్లాంగుపొడుగు, రెండు గజాలు వెడల్పునా ఉంటయి. ఈ తొట్ల లోనికి పంపులద్వారా అక్కడికి పదిమైళ్ల దూరంలో ఉన్న నదినుంచి నీరు సప్లయి అవుతూ ఉంటుంది. ఈ నీరు జైలులో ఉన్నవాళ్ళ స్నానం చెయ్యటానికి, వంటచెయ్యటానికి సరిపోతుంది. ఒక్కొక్క రోజు పంపులుచెడి నీరు సప్లయి అయ్యేదికాదు. అప్పుడు వంటకే నీరు సరిపొయ్యేదికాదు. నానా అవస్థలు పడేవాళ్ళు వంటవాళ్లు.

రెండుగంటలకు సత్తుగిన్నెలో నాలు గవుస్సుల సంకటి కూడు పప్పు పులుసులో వేసి మా మొహాన వేశారు. ఇంకొక సత్తుగిన్నెతో కొద్దిగా మజ్జిగ ఇచ్చారు. ఆ గిన్నెలోని అన్నం చూసి అది తినటానికి నాకు మనసొప్పలేదు. ఆ పులుసులో అర అంగుళము పొడుగున పురుగులు విహారం చేస్తున్నయి. ఆ పులుసు రంగు ఫలానా అని చెప్పటం రసాయనశాస్త్రజ్ఞులకు కూడా కష్టమేనేమో. అన్నంలో మట్టిగడ్డలకు లెక్కలేదు. మా బృందమంతా ఆపూట పస్తే. మజ్జిగ మాత్రం త్రాగి ఎలాగో కడుపు నింపుకొన్నాము. తిరిగిరాత్రి ఏడుగంటలకు ఆ సంకటికూడే పడేశారు ఆ రాత్రి కూడా మేమంతా పస్తే. కాని ఎన్నాళ్లని కడుపు మాడ్చుకోగలము? పురుగులు ఏరి కంచము క్రిందపడేసి ఆ సంకటికూడే తినేవాళ్లము. తింటుంటే కళ్ళవెంబడి నీళ్ళు తిరిగేవి. ఇంటిదగ్గర హాయిగా కుడిచి కూర్చొనక ఎందుకొచ్చిన శ్రమ యిది? ప్రొద్దునపూట ఆరుగంటలకే వేడివేడిగంజి ఇచ్చేవాళ్ళు. అదే కాఫీ అనుకొని మహా ఆప్యాయంగా త్రాగేవాళ్లము. గంజిలోకి నంజుకోటానికి కొద్దిగా అరతులమెత్తు కందిపచ్చడి వేసేవాళ్ళు. ఈ కందిపచ్చడి గంజితో నంజుకోటానికి చాలా గందరగోళం జరిగిందిట. జైలులోకే రాకపూర్వం కందిపచ్చడి ఇస్తేగాని వీల్లేదని డిటెన్యూలంతా సత్యాగ్రహం చేశారుట. పోలీసులు సత్యాగ్రహులమీద కాల్పులు సాగించవలసిన పరిస్థితి ఏర్పడిందిట. ఈ కాల్పుల ఫలితంగా ఒక సత్యాగ్రహి కందిపచ్చడి కోసం తన అమూల్యమైన ప్రాణాల నర్పించాడు. ఈ కాల్పుల ఫలితంగా గంజిలో కందిపచ్చడి నంజుకోను వెయ్యటానికి అధికారులు సమ్మతించారు.

మేము ఉన్న బ్లాకులో షుమారు అయిదు, ఆరువందలమందిదాకా డిటెన్యూలు ఉన్నారు. మేము జైలుకువెళ్ళిన మరునాడు ఘోరమైన ఉదంతం జరిగింది. డిటెన్యూల నందరినీ బ్లాకులలో బంధించి విపరీతంగా కుక్కలను కొట్టినట్లుగా లాఠీ ఛార్జీ చేశారు. ఆ దృశ్యం తలుచుకుంటే ఇప్పటికీ నా గుండె ఝల్లుమంటుంది. నిరాయుధులైన మామీద పోలీసులు తంబలు తంబలుగా పడి లాఠీఛార్జి చేశారు. లాఠీఛార్జీ జరిగిన మరుక్షణానికి జైలంతా హాహాకారాలతో మిన్నుముట్టింది. రక్తం వరదలై ప్రవహించింది. చెవులు తెగిపోయిన వాళ్లు, కాళ్లు విరిగినవాళ్ళు, కళ్లుపోయిన వాళ్లు విలపిస్తుంటే ఆ దృశ్యం చూడటానికి భయంకరంగావుంది. ఈ భీభత్సం బహుశా బయటివారిని భయపెట్టటానికి అయి వుంటుందని మేమూహించాము. ఈ లాఠీ

ఛార్జీలో నే నెలాగో ఒక్క దెబ్బా తిన కుండా తప్పించుకొనగలిగాను. తరువాత జైలు డాక్టర్లు వచ్చి దెబ్బలు తగిలినవాళ్లకు కట్లు గట్టారు. ఆ డాక్టర్లలో మొన్న మొన్న దాకా మన జిల్లాలో పనిచేసిన డాక్టరు 'సా' గారు కూడా ఉన్నారు.

మా బ్లాకులో ఒక మూల గ్రంథాలయ ముంది. అక్కడ నిర్బంధితులకు కావల సిన పుస్తకాలు ఇస్తారు. కాని అక్కడ మనకు పనికొచ్చే పుస్తకం ఒక్కటీ ఉండదు.

మేము జైలుకువచ్చిన వారంరోజులలో 'క—' రాష్ట్రానికి యిప్పుడు ఆర్థిక శాఖామాత్యులైన 'గ—'గారు జైలుకు విచ్చేశారు. వారికి ప్రభుత్వం 'బి' క్లాసు ఇచ్చింది. వారు కాంగ్రెసు నాయకు లని పించుకొన్నా, జైలులో అందరితో కలిసి తిరిగేవారు కాదు. కష్టసుఖాలు మాట్లాడే వారు కాదు. అవును మరి వారు దేశా నికి నాయకులు. అదివరకు మంత్రిత్వం నెరపి, తిరిగి స్వతంత్రభారతంలో మంత్రి త్వం నెరపబోయేవారు సామాన్యులా? వారిని మాబోటి సామాన్యులతో కలిసి తిరగమంటే తప్పుగాదూ?

నేను మా స్నేహబృందం జైలులో మా బ్లాకులో, ఒక చివర మూలగా కటకటాల దగ్గరగా కంబళ్లు పరుచుకొని నివాసం యేర్పరచుకొన్నాం.

రోజుకు అయిదారు సిగరెట్లపెట్టెలవ లీలగా కాల్చేసే నాకు సిగరెట్టులేకుండా ఉండటంకన్న నరకం మరిలేదనిపించింది. టిఫిన్లకు జైలులో అవకాశమేదీ? అటు సిగరెట్లకు ఇటు చిరుతిండ్లకు మొగం వాచి పోతున్నాము. మా బృందానికి షుమారు ఏడెనిమిది మందికి, లీడరును నేనే. ఇప్ప టికేవారం రోజులనుంచీ సిగరెట్లవస్తు.

బ్లాకుకు అయిదారుగురు వార్డర్లు ఉండేవారు.

మెల్లగా ఒక వార్డరుతో ఎలాగో స్నేహం చేసుకొన్నాను. అతనికొక రోజున రూపాయి ఇచ్చి ఒక సిగరెట్టుపెట్టె, ఒక సోలెడు శనగపప్పూ, బెల్లం తెచ్చిపెట్టమన్నాను. సాయంకాలానికి అతను అవి తీసుకొచ్చాడు మిగతా చిల్లర మేము అడగలేదు. అతను ఇవ్వలేదు రెండుమూడు రోజులలాగే అతనికి డబ్బు యిస్తూ మాకు కావలసినవి బయటినుంచి తెప్పించుకొనేవాళ్ళము. కాని మేము తెప్పించుకొనే సిగరెట్లూ చిరుతిండ్ల ఖర్చుకన్న అతని కాజేసే లంచం ఖరీదు ఎక్కువగా ఉంది. ఈ వార్డరు లాభం లేదు. ఇంకెవరినయినా స్నేహం చేసు కోవాలనుకొన్నాను.

మా బ్లాకు హెడ్‌వార్డరు ముఖం చూడ టానికి చాలా భయంకరంగా ఉంటుంది. అతనికళ్లు తీక్షణంగా ఉండి చూసే వారికి బెదురు పుట్టిస్తయి. అటువంటిమని షితో మాట్లాడడానికి నేను మొదట్లో జంకాను. కాని ధైర్యంచేసి ఒకరోజున ఆయన నిలా అడిగాను.

'వార్డరుగారూ, మీ పేరేమిటండీ'

"జోసఫ్"అని అతను బదులు చెప్పాడు. తరువాత నే వేసిన ప్రశ్న ఇది

'మీరు రూపాయకు ఎంత తీసు కొంటారు?'

"అరణాలు" అని అతని జవాబు.

అంటే మేము బయటినుంచి రూపాయి సరుకు అతనిచేత తెప్పించుకొంటే అరణాలు అతని కివ్వాలన్నమాట. ఈ రేటు మొదటి వార్డరు రేటుకన్న చాలా తక్కువ.

మా బృందం మొత్తంమీద ఉన్నడబ్బు సేకరిస్తే ఇరవైరూపాయలు మాత్రం అయి నయి. డబ్బు జోసఫ్‌చేతికి ఒక్కసారి

ఇచ్చేసి, రోజూ మాకు కావలసిన వతని ద్వారా తెప్పించుకొంటున్నాము. జోసఫ్ మమ్మల్ని ఏ క్షణాన మోసగించినా మోసగించవచ్చు. కాని అతను చాలా నమ్మకస్థుడుగా కనిపించాడు. రోజులు గడిచినకొద్దీ మా కతనిమీద, అతనికి మామీద గౌరవం ఏర్పడింది. ఒక వారం రోజులు మేము జల్సాగా గడిపాము. సిగరెట్లు మేము త్రాగడమే కాకుండా అడిగినవారికల్లా పంచిపెట్టాము. పండ్లపొడి, మొహం తోముకునే పుల్లలు, శనగపప్పు, బెల్లం మొదలైనవి చాలా ప్రోగుచేసి ఒక సంచిలో నిల్వచేసిఉంచాము ఎప్పుడు కావలసినా అందుబాటులో ఉండేటట్లు. ఈ సంచీర మా బ్లాకు గోడమీద ఒక పెద్ద రంధ్రం ఉంటే దాంట్లో దాచాము. కాని మా దురదృష్టంకొద్దీ జైలధికార్లు మరునాడే ఖైదీలనందరినీ తనిఖీ చేయటానికి వచ్చి, మా సంచీని కూడా పట్టుకొని, వశంచేసుకొన్నారు. ఆ గోడమీది రంధ్రంలో సరుకులు అదివరకు ఖైదీలు దాచుకొనే సంగతి జైలధికార్లకు తెలుసుకామోలు.

పది రోజులకు జోసఫ్ కిచ్చిన డబ్బు పూర్తిగా అయిపోయినట్లు చెప్పాడు. ఇంక ఇప్పుడేమిటి గత్యంతరం? అలాగే కడుపు కాల్చుకోవాల్సిందేనా? నా బుర్రలో ఒక ఉపాయం తట్టింది.

జోసఫ్‌ను పిలిచి ఇలా చెప్పాను.

“నేను మా నాన్నగారికి జైలు సూపరింటెండెంటుపేర ప్రతి నెలా డబ్బు పంపమని వ్రాస్తాను. మా నాన్న తప్పకుండా పంపిస్తాడు. ఆ డబ్బు సూపరింటెండెంటు దగ్గర ఉంటుంది. నీకు నమ్మకం ఉంటే ఒక మాట చెప్తాను. నాకు, కావలసినవి ఎప్పటికప్పుడు, నీ రేటు ప్రకారం తెచ్చిపెడ్తూ ఉండు. అదంతా లెక్క వ్రాయి ఏ రోజు కారోజు. నేను జైలునుంచి విడుదలయిన తక్షణం, సూపరింటెండెంటు దగ్గర నా కొచ్చిన డబ్బు తీసుకొని, నీ బాకీ అణా పైసలతో తీర్చేస్తాను”.

జైలులో ఉన్న ఖైదీకి జైలువార్డరు అప్పు పెట్టేవిడ్డూర మెక్కడన్నా వుందా? కాని ఈనాడు మనలను పరిపాలిస్తున్న నాయకులకంటె జోసఫ్‌కి దేశభక్తి, ఎక్కువే ఉండి ఉండాలి. లేకపోతే ఖైదీకి దాదాపు ఒకటిన్నర సంవత్సరాలు అప్పుపెట్టడానికి అంగీకరిస్తాడా? అత ననుకొని ఉంటాడు: ‘వీళ్ళు దేశంకోసం పరాయి ప్రభుత్వాన్నెదిరించి జైలులో మ్రగ్గుతున్నారు. మన దేశభక్తిని ప్రకటించుకోటానికి వీళ్లకు చేతనయినంత సహాయం చేయటంకన్న వేరు మార్గంలేదు’ అని.

మాకు కావలసినవి ఏరోజు కారోజు తెచ్చి ఇవ్వడానికీ, విడుదల అయిన తర్వాత డబ్బు నావద్దనుంచి తీసుకోడానికీ జోసఫ్ అంగీకరించాడు. అత నందుకు ఒప్పుకోకపోతే జైలులో మాపరిస్థితి యేమయి ఉండేదో ఈనాడు ఊహించటం కష్టం.

ప్రొద్దున ఆరుగంటలకు మా బ్లాకులో మమ్మల్ని వదిలిపెట్టేవారు. సాయంకాల మారింటిదాకా మాయిష్టంవచ్చినట్లు తిరిగేవాళ్లము. ఇలా రోజులుగడిచిపోతున్నయి.

మా బ్లాకులో ఒక మలబారుయువకుడు ఆగస్టు ఉద్యమంలో పాల్గొని జైలుకు వచ్చాడు. అతను గ్రాడ్యుయేటు. అతనిని జైలునుంచి తప్పించవలసినపరిస్థితివచ్చింది. తల్లి మరణావస్థలో ఉన్నట్లు అతనికి ఉత్తరం వచ్చింది. తల్లికోసం అతను చాలా విచారించాడు. ఎలాగైనా తనని ఆజైలు నుంచి తప్పించేమార్గం చూడవలసిందని మా బృందాన్ని బ్రతిమాలేడు. దానికి నేనే ఉపాయం ఆలోచించాను. ఒక జైలు వంటవానితో స్నేహంచేసి అతని సహాయమపేక్షించాను. అతను సహాయం చెయ్యటాని కంగీకరించాడు. మలబారు యువకుని పేరు రామన్. రామన్ రోజూ వారం రోజులపాటు వంటగదులదగ్గరకు వెళ్ళి వాళ్ళకు వంటలో సహాయం చేస్తున్నట్లు నటించాడు. వంటవాళ్లు దాదాపు వందమందిదాకా ఉంటారు. బళ్ళకు బళ్ళు కూరలు గోంగూర అరటికాయలు మొదలైనవి సప్లయి అయ్యేవి. వచ్చినవి వచ్చినట్లుగా అవసరమయితే ముక్కలు తరిగి ప్రొయ్యిమీదికి ఎక్కించేవాళ్లు. పులుసులో వేసిందిఫలానాకూర అని తెలుసుకోటానికి గవర్నమెంటు యనలిస్టుకు సాధ్యమవుతుందేమో? కొన్ని సమయాలలో పచ్చిగడ్డే పులుసులో కూర క్రింద చలామణి అయ్యేది అంటే మీకు ఆశ్చర్యంగా కనపడవచ్చు గాని ఆ తిండికి మేం అలవాటుపడినాము. ఆ జైలువాళ్ళ ధర్మాన ఇప్పుడింట్లో యే కూరచేసినా అవలీలగా నోట్లోకి పోతుంది.

వంటగదులకు ముప్ఫయినలభయి గజాలలోనే జైలుచుట్టూ వేసిన ముళ్ళకంప తగులుతుంది. వంటవాళ్ళ ఇళ్లు ఆ కాంపౌండుకి అరఫర్లాంగు దూరంలో ఉన్నాయి. ఆవేపు వంటవాళ్ళు వెళ్ళడానికి చిన్నగేటు ఉంది. దీనిగుండా ఎల్లాగో రామన్ బయటపడి మాకు సహాయం చేస్తున్న వంటవానింటికి పరుగుతీసి ఇంట్లోకి జొరబడి దాక్కున్నాడొక రాత్రివేళ. చుట్టూ పోలీసులు పహరా తిరుగుతునే ఉంటారు. కాని పోలీసు లటువేపు లేని సమయం చూసి రామన్ జైలు నుంచి బయటపడ్డాడు. వంటవానియింట్లో ఆ రాత్రి రామన్ గడిపి అతని సహాయంత మరుచటిదినం తన గ్రామం సురక్షితంగా చేరుకొన్నాడు.

కాని రామన్ జైలునుంచి తప్పించుకొన్న మరునాడే జైలధికార్లకు తెలిసి వంటవాడిని అనుమానించి వారంరోజుల్లో రామన్‌ను తిరిగి అప్పగించకపోయినట్లయితే అతనిని ఉద్యోగంనుంచి తొలగిస్తామని అధికార్లు బెదిరించారు. ఆ వంటతను గత్యంతరం లేక సంగతి వివరిస్తూ రామన్ తనకు ఇచ్చిన చిరునామాకు ఉత్తరం వ్రాశాడు. రామన్ ఇంటివద్ద తల్లిని ఓదార్చి, తిరిగి అధికార్లు పెట్టిన గడువు

(48–వ పేజీ చూడండి)



మరువరాని బాలుడు

జె. జానకి.

గంట స్తంభం ఐదుగంటలు కొట్టింది.
గణాగణామని బడిగంట మ్రోగింది.
గంతులు వేస్తూ,
పరుగులు తీస్తూ,
ఈలలు వేస్తూ,
గోలను చేస్తూ,
కాకి మూకలా
కేకలు వేస్తూ,
కోతి గుంపులా
చేతలు చేస్తూ,
పొట్టీ, పొడుగూ
లావూ, సన్నం
నలుపూ, తెలుపూ
కలగాపులగపు,
రంగుల పిల్లలు
బంగరు పాపలు.
కల్లా, కపటం
మాయా, మోసం
ఏమీ ఎరుగని
పది పన్నెండేడుల
బడి బాలకులూ,
భావి పౌరులూ
సంతోషంతో
సంత గోల చేస్తూ
ఇంటి ముఖం పట్టారు
వచ్చేలారీ, పోయేకారూ
పోయేజట్కా, వచ్చేసైకిల్
వచ్చేవారూ, పోయేవారూ
నిండివున్న రోడ్డును
ఆవలి నుండీవలికి
స్వంతంగా దాటలేక
మూడుకాళ్ళ ముసలిదొకతె
వచ్చేపోయే వారిని
'బాబు దాటిస్తావ ?
అమ్మా దాటిస్తావ?'
అని దీనంగా యాచిస్తూ
సాయంకోసం చూస్తున్నది.
అవ్వనుచూసిన పిల్లలు
సవ్వడి చేశారే కాని
సాయం చేయలేదు
పరిహాసం చేశారు
రాము అవ్వని చూశాడు
వాళ్ళవ్వ జ్ఞాపక మొచ్చింది.
దిక్కులేనిదని, చేయి పట్టుకుని
అవ్వను తృటిలో దాటించాడు
'వేయేళ్ళు వర్ధిల్లమని'
అవ్వ ఆశీర్వదించింది.
"రామూ-ఆ-అవ్వ
మీ సొంతవ్వా ?"
అని హేళన చేశారు
అది చూసిన బాలురు.
"ఎవరవ్వయితే నేం ?
ఎవరో ఒక రవ్వేగా ?
సాయంచేస్తే, పోయేదేమిటి ?"
అన్నాడు రాముడు
మరువరాని బాలుడు.







పంచతంత్రం


మిత్రభేదం

కర్త... విశ్వాత్ముల నరసింహమూర్తి





































సిగరెట్ల అలవాటు

శ్రీ చిలుకలపల్లి రామకృష్ణారావు

నేను మూడో ఫారమ్ చదివే రోజులవి. హాఫియర్లీ శలవల తరువాత మళ్లీ బడి తెరిచారు. మా క్లాసులో అప్పటికే యిరవై సంవత్సరాలకు మించిన వయస్సు వున్న స్టూడెంటొకడుండేవాడు. వాడికి నిజంగా బలముండేదో లేదో గాని "నాకున్న బలం గామాకి గాని, కోడి రామ్మూర్తికి గాని లేదని" డబ్బాలు కొట్టుకుంటుండేవాడు. మరొక పదిమంది వాడి జట్టు వాళ్లు దానికిపక్కతాళంవేసేవారు. మేమంతా 'ఊ' కొట్టేవాళ్లం. 'ఊఊ' అంటే, వాళ్లంతా నడుం విరగ్గొట్టేవారు. ఇంగ్లీషు టీచరు వాణ్ణే మానేటరుగా నియమించారు. నిజంగా వాడంటే అందరికీ భయమే. క్లాసులో మేష్టారున్నప్పుడైనా గుసగుసలాడే వాళ్లమేమో గాని, వీడు టేబుల్ దగ్గిర నిలబడ్తే, సూది పడినా వినబడేటంత నిశ్శబ్దం.

ఓ రోజు సాయంత్రం బడి వదలాం. యింటికి వెళ్లి పుస్తకాలు డ్రాయర్లో పడేసి బయలుదేరాను పెవిలియనుకుపోదామని. త్రోవలో 'శనిసంకటం'లా ఎదురయ్యాడు ఈ మైనారిటీ తీరిన మన్రాడు, వాడి మిత్రబృందంతో సహా. "ఎక్కడికోయ్! వెడుతున్నావ్?" అని కేకేశాడు అందులో ఒకడు. "వూరికే అల్లా తిరిగివద్దామని" అనేశాను. నిజానికి నేను ఎక్కడికెడుతున్నానో వాణ్ణి చూచేసరికి మరచేపోయాను.

"ఓస్! తిరగడానికే కదా! అయితే పద మాతో; మేం కూడా తిరగటానికే పోతున్నాం." అంటూ నాభుజం మీద చెయ్యేశాడు ఎంతో స్నేహంగా!

వాడు మంచిగా వుంటమే పది వేలనుకుని వాడితో నడవసాగాను. వాళ్లు రోజూ సాయంకాలం ఎక్కడికి వెళ్లేదీ నాకు తెలుసు. నాకు ఒక్కడికే ఏమిటి? మా క్లాసు కుఱ్ఱాళ్లందరికీ తెలుసు. వూరవతల పాడుపడ్డ దేవాలయంలోనో, తప్పితే దాని ప్రక్కనే వున్న మామిడి తోటలోనో చీకటిపడేదాకా వీళ్లంతా సమావేశమౌతుండేవారు. ఆరోజు మేం చేరుకున్నది కూడా ఆ చీకటితోటకే! ఒక్కొక్కడొక్కొక్క మామిడి కొమ్మపై సర్దుకున్నాం. వాళ్లందరిలోనూ నేను కొత్తవాణ్ణి గనక నన్ను ప్రక్కనే కూచుండబెట్టుకున్నాడా లీడరు. "ఇహ తీయవోయ్!" అని లీడరు ఆజ్ఞయివ్వటంతోనే సిగరెట్టుప్యాకట్టు సరికొత్తది జేబులోంచి తీసి ప్రతి వొక్కరికీ ఒక్కొక్క సిగరెట్ చేతిలో పెట్టాడు అందులో వొకడు. నాకూడా ఈయబోతే, "అబ్బే! నాకు అలవాటు లేదు" అనేశాను. "ఇవ్వాళ్ల సేవిస్తే రేపటికి అదే అలవాటౌతుంది." అని తక్కున సమాధానం యిచ్చాడు. చేయి



మాత్రం దించకుండా సిగిరెట్టు నావేపు చూపిస్తూ. రెండోమారు చెప్పినా లాభం లేదని వాడిచేతిని వెనక్కి త్రోసేను. "నే చూసుకుంటాలే, ఇలా ఇవ్వు" అంటూ వాడి చేతిలో సిగరెట్ లాక్కున్నాడు లీడరు.

"శాల్చెయ్యవోయ్! భయపడుతున్నావా యేం? ఎవ్వరితోనూ చెప్పంలే. ఒరే: ఇది మీరంతా సీక్రెట్‌గా వుంచాలి" అని అందరిని శాసించాడు.

"అబ్బే! ఇదేమలవాటూ పాడు అలవాటు" అని ముహం ముడుచుకుంటూ నేను కసిరాను.

"ఈ అలవాటు కీవేళనుండి మొట్లు కడుదువులే" అని మొహం చీదరించి మళ్ళీ నోట్లో పెట్టాడు. వలలోపడ్డ పక్షికి మల్లే అక్కణ్ణుంచి తప్పించుకోలేకపోయాను. కాని లొంగలేదు. ఇది చూసి, "పీల్చకపోతే వీపు ఇక్కడే డోలు మోగుతుంది తెలుసా?" అనిగదమాయించి, భయపెట్టి, ఆఖరుకి బలవంతాన ఆరుఘంట లయ్యేసరికి నాచేత పీల్పించారు, అందరూ చేరి.

అంతా అయ్యాక ఇంటికి వస్తున్నాం. నాకొక ప్రక్క విచారం,—తప్పుచేశానని; రెండోవేపు భయం,—ఈ వెధవ లెవరికేనా వూదేస్తారేమో నని. మళ్లీ నన్ను పిల్చి లీడరు, "రేపు తప్పకుండా మాతో రావాలి సుమా! మీ యింటికి వచ్చి పిలుస్తాం, ఒకవేళ మేం తప్పినా నీవు తోటలోకి వచ్చి కలుసుకోవాలి లేకపోతే నీ గుట్టు పూర్తిమీద వురుముతుంది. అందరితోనూ పొగ పీల్చావని చెప్పేస్తాం తెలుసా?" అని గర్జించాడు.

ఒంట్లో చైతన్యం లేకపోవడాన్ని ఊకొట్టి వూరుకున్నాను. ఎవరిళ్ల వేపు వాళ్లు వెళ్లాం.

ఇల్లు దగ్గరపడుతున్న కొద్దీ నాకు భయం ఎక్కువయింది. మెట్లెక్కే సరికి కాళ్లూ చేతులూ వణక సాగాయి.

"ఈలోగా ఎవరేనా వచ్చి మా అమ్మతో వూదేశారాయేం చెప్మా? లేక నేను వాళ్ళతో వెళ్ళడం చూసి మాఅమ్మ వెనకాతలే తోటలోకొచ్చి నన్ను కనిపెట్టిందేమో! మానాన్నగారు ఆవేపు గాలికోసం వచ్చి నన్ను పోలిక పట్టారేమో! నా నోటినుండి వెలువడిన పొగ గాలికి కొట్టుకుని వచ్చి యింట్లో దూరిందేమో! మా చెల్లాయి డాబాపై నుండి ఎగిరి తోటలోకి తొంగి చూసి నాసంగతి ఇంట్లో చెప్పేసిందేమో! లేబరేటరీలో సైన్సు మేష్టారు భూతద్దం లోంచి నన్ను కనిపెట్టారేమో!" అని ఒకటేమిటి—దొంతరలు దొంతరలుగా వొకదాని వెనుక మరొకటి—నామనసులో అనుమానాలు జనించి, కలవర పెట్టాయి.

తీరా ఇంట్లో అడుగు పెట్టేసరికి ఎవరూ నట్టింట్లో కనబడలా! ప్రతి రోజూ నేను వెవిలియనునుండి వచ్చేసరికల్లా గుమ్మం మీద కూచుని "అన్నయ్యా! పిప్పళమొంతు" అంటూ నామీది కెగిపాకే చెల్లాయి యీవేళ అక్కడ లేదు. అంతా కొత్తగా వుందే! ఎప్పుడూ సందడిగా వుండే యిల్లు ఇవ్వాళింత చిమ్మరగా వుండటానికి కారణం? నా బండార మేమైనా బైట బడ్డదేమో?" అని నాలో నేనే శతకోటి అనుమానాలతో తల క్రిందులౌతున్నాను.

అప్పుడే మాఅమ్మా, చెల్లాయి పెరట్లోంచి ఇంట్లోకి వచ్చారు. నా దగ్గరకు వచ్చీ రావటంతో మా అమ్మ, "ఏమిటీ వాసనా?" అంటూ గాభరాగా అడిగింది. ముఖంలో ఏదో కొత్తదనం కనుపించింది. "చచ్చానురా భగవంతుడా!"

అనుకొన్నా. జీవం పోయినవానికి మల్లే ముఖంలో కళంతా ఒక్కమారుగా ఎక్కడికో ఎగిరిపోయింది. కళ్లు చీకట్లు కమ్మాయి. కాళ్లు వణికాయి.

"లేదమ్మా! వాడు బలవంత పెట్టాడు. లేకపోతే నేనలా చేసే వాణ్ణి కాదు. ఒంటరిగాణ్ణి అవటం చేత దెబ్బలికి భయపడ్డాను. అయినా మరెప్పుడూ చెయ్యను, క్షమించు." అని బ్రతిమాలు దామనుకున్నాను.

ఇంతలో అల్మారా వేపు మళ్లింది మాఅమ్మ చూపు. బెత్తం తేడానికి వెడుతోందా లేక నాసంగతి మరచిందాఅని నాకు భయంఅనుమానం కలిగాయి.అల్మారా తలుపులు తీసే సరికి ఇంత గాభరాలో వున్న నాకూడా నీలగిరి యూకలిప్టస్ తైలంవాసన గుప్పున కొట్టింది. అల్మారాలో తిరగబడిన సీసాని నిలబెడ్తూ, "ఎవరు చేశారు యీ పాడుపని" అని గట్టిగా కోప్పడ్డది; నేనేమో అనుకొని 'పాడుపని' అనటంతోనే నాసంగతి తేలిందేమో నని మళ్ళీ భయంవేసి, గాభరా పడ్డాను. ఛటుక్కున ఇంతలో జ్ఞాపకంవచ్చింది–అసలీ పొగవాసన పైకి రాకుండా మామిడాకులు తోటలో నమలే వచ్చానని.

తరువాత వడ్డిస్తూ మా అమ్మ భోజనానికి రమ్మంది. కాళ్లు కడుక్కుంటూ ఎందుకేనా మంచిదని ఆచీకట్లో పక్కా అరఘంట నీళ్లు పుక్కిలించి నోరు కడుక్కొన్నాను. రుచింపని భోజనంతో ఓ అరనిముషం పోట్లాడి మజ్జిగ పోసుకున్నాను.

"ఏం? అంతకంతకూ తిండి పడిపోతూవుందే! ఏమైనా సాయంకాలం పైన......" అంటూంది అమ్మ.నాకప్పుడే వొళ్లు చల్లబడింది. మాఅమ్మ అంతా తెలిసుకునే ఇలా నటిస్తుందేమో నన్న భయం పట్టుకుంది. ఆమెముఖంలోకి భయంతో చూశాను. ఆ ముఖంలో మటుకు నా విషయం పసిగట్టినట్లు తోచటం లేదు. ఎందుకేనా మంచిదని, "నావంట్లో బాగా లేదే పక్కవేయి పడుకుంటా" అంటూ చేయి కడుక్కున్నాను–మానాన్నగారి కంట పడకుండా మెల్లిగా తప్పుకోటానికి.

పక్కపై చేరబడ్డానే కాని నిద్ర పట్టలా. ఇంతలో మానాన్నగారు రావడం మా అమ్మేదో చెప్పగా, నా నుదటిమీద అరచేయి వేసి, "వళ్లు వెచ్చగా లేదే" అంటూ అవతలకు వెళ్లటం — అంతా బాగా జ్ఞాపకమున్నాయి.

రాత్రంతా మరునాటి ప్రోగ్రాం గురించి ఆలోచించాను, "ఆ వెధవలతో తోట్లోకి వెళ్లటమా, మానటమా? వెళ్తే ఒకబాధ–పాడు సిగరెట్టు అలవాటు అవుతుంది. వెళ్లకపోతే– అంతకంటే బాధ. వాడితో వైరం మంచిది గాదు. వూళ్లో నా గుట్టు మట్టు దండోరా వేస్తాడు. ఎందుకేనా మంచిది. రేపొక్కరోజు వాడితో వెళ్లి 'ఇహ మరి అలా చేయలేనని బ్రతిమాలుకుంటాను.'' అని నిశ్చయానికి వచ్చాను. అప్పటికి వీధిలో కాకులు అరవటం మొదలెట్టాయి. "తెల్లవారిందిరా బాబూ అనుకుంటూ" లేచిపోయాను.

ఆరోజు ఆదివారం పగలంతా కదలకుండా పుస్తకం చేత పట్టుకున్నాను ఇంట్లో వాళ్లని మెప్పించటానికి. సమంగా సాయంత్రం నాలుగయ్యే సరికి, "రమణారావ్! రమణారావ్!" అంటూ వీధిలోనుంచి పిలుపులు. శలవరోజవటంచే మా నాన్నగారు కూడా ఇంట్లో నే వున్నారు. నేను వినిపించుకోలా. మళ్ళీ, "రమణారావ్! వోయ్! రమణారావ్!" అంటూ బిగ్గరగా కేకలు వినబడ్డాయి.

కొంప ముంచాడు. ఈ రాడీ బాధవే! వాణ్ణి చూస్తేనే మా నాన్నకు వళ్లు మంట. పైగా నా స్నేహితుడిలా ఇంటికొచ్చి మరీ పిలుస్తున్నాడు. అనుకుంటూ బైటికి వచ్చాను. దేవుడి దయవల్ల ఆ గ్రహం కనబడలా. వాడి ఆసామీ మాత్రం నాకోసం కాచుకొని వున్నాడు. బృందం అంతా అపుడే సందు తిరిగారు. రాత్రి చేసుకున్న నిర్ణయం ప్రకారం బయలుదేరాను.

"వచ్చావటోయ్" అంటూ అందరూ పలకరించారు, వాళ్ళ సైన్యంలో చేరానన్న సంతోషంతో.

"తక్కిన ఎలకలకి మల్లే కాదు మన రవణ. బలే ధైర్యశాలి. అందుకనే మన ముఠాలో చేర్చాం. ఎవ్వరినీ లెక్కచేయడు" అంటూ లీడరు నా భుజంమీద జట్టుకట్టాడు. యధాప్రకారం తోటలోకి వెళ్లాం. ఈమారు మరో చెట్టుమీద అంతా ఆసీనులమయ్యాం.

"వూ! చూస్తావేం? తీయవోయ్!" అనేసరికి మరో కుఱ్ఱాడు (నిన్నటివాడు కాదు) సిగరెట్ ప్యాకట్టు విప్పాడు. అందరికీ వొక్కొక్కటి 'ఆఫర్' చేశాడు. నావంతు వచ్చేసరికి కొంచెం జంకాను.

"పెళ్లికూతుర్లా భయపడుతున్నావేం?" అని వాడనేసరికి నాకెక్కడలేని పౌరుషం వచ్చింది. నాజీవితంలో రెండోసారి వెలిగించాను. ఆ సిగరెట్లు కొంతమటుకు కాలి నుసి నా షర్టుమీదపడి చిన్న కన్నం పడింది. ఐనా రంగుగళ్ల షర్టని ఎవరూ పోలిక పట్టలేరనీ ధైర్యం చేసుకున్నాను.

"వోయ్! రవణా! నీవేదో భయపడుతున్నావు గాని, సిగరెట్టు కాల్చడంలో ఏమీ తప్పు లేదు. తప్పంటే మే మెందుకు కాలుస్తామూ? చెప్పు, మేం మాత్రం జ్ఞానంవున్న మనుషులం కామూ? అంతెందుకు ప్రపంచంలో ఇంతమంది పొగ పీలుస్తారు, వాళ్లంతా నీ దృష్టిలో చెడ్డవాళ్ళేనా?"

"అంతవరకెందుకు? వాళ్ల నాన్నగా రెందు క్కాలుస్తారో కనుక్కో" అంటూ వీడికి 'కీ' యిచ్చాడు మరొకడు.

"నిజమే! మీనాన్నగారెందు క్కాలుస్తారో తెలుసా? అది లేకుండా మీ నాన్నగారు ఆఫీసులో పని తొందరగా చెయ్యలేరు. ఎకౌంట్లు తప్పులేకుండా వేయ్యలేరు. కావాలంటే అడిగి చూడు. మన టీచరు పెళ్లాం ముందు కాల్చడు గాని, ఎవరినో ముట్టెత్తి క్లాసుకు వచ్చేముందు దమ్ము లాగేస్తాడు. గొప్ప గొప్పవాళ్ళంతా పొగపీల్చేవాళ్లే. మన లీడరు ప్రధాని నెహ్రూ పక్కా స్మోకరు. విద్యాశాఖమంత్రి అజాద్ అంటే అందరు మేష్టార్లకీ పెద్ద కదా— అలాంటివాడే సిగిరెట్టు లేకపోతే ఆఫీసుకే వెళ్లడట. చర్చిల్ చుట్ట పాగే ఆయన్ను అంతగాతీయ

వ్యక్తిగా చేసింది. స్టేలిన్ పైపు, అతన్ని డిక్టేటరుగా మార్చింది..." అంటూ ఇంకేదేదో హిత బోధ చేశాడు. వీడికింత జనరల్ నాలెడ్జి వుందని నాకప్పుడు తెలిసింది.

"అందుచేత మనం కూడా వాళ్లలాగే కావాలంటే, నీవు నాజట్టులో చేరాలి. రోజూ నీకు కొన్ని 'ఫీట్స్' నేర్పుతాను. దాని వల్ల బలం వస్తుంది. పొగ త్రాగడం వల్ల బుద్ధి వస్తుంది ఏదేనా జ్ఞప్తికి రాకపోతే ఒక్క పీల్పుతో తలలో నున్న భాండాగారమంతా బైట పడుతుంది. అంచేత నీవు రోజూ మాతో రావాలి ఒక్క శుక్ర వారం మాత్రం నీవంతు ప్యాకెట్టు కొని తేవాలి. మిగతా వారాల్లో తక్కినవాళ్లు తెస్తారు." అంటూ బకాసురుడిలా నిర్దేశించాడు. ఆ సాయంకాలం అలా గడిచింది. ఎవరిళ్లకు వాళ్లు వెళ్లాం. క్రిందటి రోజంత భయం లేకపోయింది యీ రోజు. ఎందుకేనా మంచిదని ఎవరూ చూడకుండా తమలపాకులు వేసు కున్నాను.

మరునాడు సోమవారం. క్లాసులో కెళ్లాను. ప్రతీ స్టూడెంటూ నన్నేదో క్రొత్తవాణ్ణి చూసినట్టు చూస్తున్నారు. దానికితోడు నేను సీటు మార్చేశాను. వెనక సీట్లో మా నేటరు ప్రక్క కూచున్నాను. కొంతమంది చూపులో అసహ్యం మరికొంతమంది చూపుల్లో భయం వున్నట్టు గోచరించింది. నేను రౌడీజట్టుతో చేరానని కామోసు ఆ అసహ్యం! నాజట్టు గాడు బలవంతుడని కామోసు ఆ భయం! ఫస్టుబెల్ చెవిలో రింగు మన్నది. టీచరు క్లాసులోకి వచ్చారు. ఎటెండెన్సు తీసుకుంటూ నాగొంతు దూరాన్నుండి విన బడ్డాన పోలికపట్టి "ఏరోయ్! అంత వెనక్కు పోతున్నావ్" అనడంతో నే ముందుకు వచ్చేద్దామనినిలబడబో బోయాను. ఛటుక్కున కమీజు పట్టుకుని నొక్కేడు మా నేరుట. లేవ లేక పోయాను. మళ్ళీ లేవటానికి ప్రయత్నించలా.

ఆరోజు సాయంత్రం బడివదలారు. ఎవడో కుఱ్ఱకాయ వచ్చి నన్ను, "వుండు మీ యింట్లో చెప్పేస్తా" నని పలకడంతో, ఏమూలనుండి విన్నాడో మా 'గామా' వాడిని తుక్కు తుక్కుగా తన్నాడు. "శరణు, శరణు" అనే దాక వదల్లేదు. "భేష్! వీడితో స్నేహం కూడా బాగుంది. ఎవడేనా కల హిస్తే వాడిపని బాగా పట్టొచ్చు" అనుకుంటూ ఇంటికెళ్లి కాఫీ త్రాగి కుర్చీలో కూలబడ్డాను. సమంగా అరఘంటయ్యేసరికి తలనొప్పి, వళ్లు నొప్పి ప్రారంభం. ఒక్క

మారు మళ్ళీ పొగ త్రాగుదామని కోరిక పుట్టింది. తోటకి పయనమయ్యాను. ఆఖరుకి సిగిరెట్టు పొగ పడకపోతే నావాళ్లు తేలిక కాకుండా వుంటూ వచ్చింది. సిగరెట్టు అలవాటుగా మారింది. రోజుకి రోజూ ఒక్కొక్క సిగరెట్టు చొప్పున హెచ్చు పీల్చాలనిపిస్తూండేది. అట్లానే జరిగేది కూడా. నెల రోజులయ్యేసరికి 'ఫస్ట్‌క్లాస్ స్మోకర'ని స్కూలు కుర్రాళ్ళందరిలోనూ పేరువచ్చేసింది. అంతేగాదు. రౌడీగా మారానని టీచర్లు చెప్పుకుంటున్నట్టు పుకార్లు. ఇంట్లో తెలుస్తుందేమో నన్న భయం కూడా పోయింది నాకు.

ఐతే, యీ మధ్య ఖర్చెలా భరించేవాణ్ణో తలచుకుంటే నాకే సిగ్గేస్తుంది - ఎక్సర్సైజు పుస్తకాలు కొనాలనీ, వినాయకచవితికి చందా తెమ్మన్నారనీ, పూర్ స్టూడెంట్స్ ఫండనీ - ఒక టేమిటి, ఇంకెన్నో రూపాల్లో డబ్బు పిండేవాణ్ణి అమ్మదగ్గర నుండి.

రోజు రోజుకీ చదువు కుంటుపడింది. చదివే వేళ సన్నగిల్లింది. నా ప్రోగ్రెసు బాగా లేదని, క్లాసులో టీచర్లు రిమార్కు చేయడం మొదలెట్టారు. పెద్ద పరీక్షలు యింక నెల రోజుల్లోకి వచ్చాయి. ఆఖరుకి ఇంట్లోకూడా ఎలాగో తెలిసిపోయింది; నేను రౌడీవాళ్లతో తిరుగుతూ చదువుకు స్వస్తి చెప్పుతున్నానని. ఆ రాత్రి మానాన్న చావ మోదారు. కాళ్లూ చేతులూ గట్టిగా కట్టేశారు. మా అమ్మ అడ్డురాకపోతే ఏ నూతిలోనో గోతిలోనో పారవేయటానికి సిద్ధమయ్యారు. మా అమ్మ అప్పుడు పోల్చి వుంటుంది - గడియారం బల్లమీది చిల్లర డబ్బులు రోజుకి రోజూ ఎందుకు తగ్గుతుండేవో! అయినా ఆమె మనస్సు వెన్నపూస వంటిదామె. మళ్ళీ యెన్నడూ సిగిరెట్లు వూదనని దేవుని యెదుట ప్రమాణం చేయించి కట్లువిప్పేసింది.

ఏది ఏలా వుండనీ నాకు మాత్రం దేవుడంటే బలే భయం. 'ప్రమాణం' అంటే వళ్లు వణుకుతుంది. పరీక్షలింకా వారం రోజులున్నాయి. ఉన్న అలవాటు ఒక్కమారుగా తప్పించడాన్న, తలనొప్పి, వళ్లునొప్పి, అజీర్తి, ఒకటేమిటి— అన్నీ కలిసి ఒక్కమారుగా వచ్చాయి. ఆఖరికి తీవ్రమైన జ్వరం కూడా వచ్చింది.

డాక్టర్ని పిలిపించారు మా నాన్న. టైఫాయిడ్ అని తేలింది. జాగ్రతగా వుండాలని భయపెట్టాడు డాక్టరు. నన్నావేళ గట్టిగా కొట్టినందుకు మానాన్న పశ్చాత్తాప పడ్డారు. నాతో మాట్లాడినపుడల్లా

(39-వ పేజీ చూడండి)



విజ్ఞానవీధులు


"డాక్టర్"



12. స్వాతి వాన చినుకు ముత్యమౌతుందా ?

సూర్యుడు స్వాతి నక్షత్రానికి దగ్గరగా వున్నట్టుతోచే పదిహేను రోజులూ స్వాతికార్తి. ముత్యపు చిప్పలు సముద్ర గర్భమునుంచి పైకి తేలి, సముద్రపు కెరటాలమీద ఊగుతూ వుంటాయనీ, స్వాతి కార్తిలో పడే వానచినుకులు ఈ ముత్యపు చిప్పలో పడితే, అది వెంటనే ముకుళించుకు పోయి, మునిగి పోతుందనీ, తరవాత్తరవాత ఆ వానచినుకే ముత్యమౌతుందనీ ఒక నమ్మకము ఉంది మనవాళ్లకి. ఈకథ వినటానికి ఎంత చిత్రంగా ఉన్నాదో, నమ్మడానికి అంత వీలుగా లేదు. ముత్యపుచిప్ప, ఒక రకపు గుల్లచేప, రక్షణకు గాను దానిచుట్టూ ఏర్పడిన కవచము(ఆలి చిప్ప వంటిది). ఈ చేపశరీరము నుండి స్రవించు ద్రవమే గట్టిపడి ముత్యపుచిప్ప అవుతుంది. ఈ చిప్పల బరువువల్లనే వాటితో పాటు గుల్లచేప సముద్రము అడుగుకి చేరుకుంటుంది. ఈ చిప్పలు తెరుచుకోడానికీ మూసుకోడానికీ వీలుగా వుంటాయి. ఏదేనా పరాయి పురుగుగాని, కణముగాని దీనిలోపడితే చిప్పల్ని మూసేసి, ఆ కణము చుట్టూ ముత్యపు ద్రవాన్ని స్రవించి, అది అపాయకారి కాకుండా కాచుకుంటుంది ఆ గుల్ల చేప. ఆద్రవము గట్టిపడి, ఒక కణము చుట్టూ ఏర్పడడము చేత గుండ్రంముగా తయారై ముత్యమౌతుంది.

'చిప్పలోన బడ్డచినుకు ముత్యం బాయె' నన్న ఊహ ముత్యము గుండ్రంగా వుండడమువల్ల జనించిన అపోహ. వాన చినుకు కూడా గుండ్రంగానే వుండడము నించి, ఈ చినుకు చిప్పలోపడి ముత్యమౌతుందనే అపోహ పుట్టింది. జపానులో ముత్యపు చిప్పలను కృతకంగా రేపి, కావలసిన రూపాల్లో ముత్యాల్ని తయారు చేయించు కుంటున్నారు ముత్యపు చిప్ప తెరుచు కున్నప్పుడు ఇసుక కణము లాంటి అవకతవక రూపము కాక, గుండ్రని కణమును దానిలో పడవేస్తారట. ఈకణము చుట్టూ ఏర్పడిన ముత్యము మనము చూశే ముత్యాల లాగు కాక చక్కగా గుండ్రముగా ఉంటుంది. గుండ్రని కణమును కాక చిన్నబొమ్మ లాగున్న కణమును ముత్యపు చిప్పలో పడేస్తే, ముత్యాలు కూడా ఆ ఆకారముతోనే తయారౌతాయి, కావలిసినదల్లా ఏదో సాధనము వల్ల గుల్లచేప శరీరానికి దురద పుట్టించడమే. ఎక్కడ దురద పుట్టుతుందో ఆచోటు చుట్టూ ముత్యపు ద్రవ మూరుతుంది. ఈద్రవము గట్టిపడి ముత్యమౌతుంది. నీటిచుక్క నీటిలోనే నివసించే గుల్ల చేపకి దురద కలిగించగల పరాయికణము కాదు గదా! ★



డాన్ క్వీక్సెట్

పూర్వ కథ

లామంచా అనే గ్రామానికిచెందిన డాన్ క్విక్ సెట్ అనే వెర్రి వెంగళప్ప ఒకడుతనుకూడా ఒకవీరుడు (నైట్) గా పేరుపొందాలని వుబలాటపడి, 'రోజినాంటి' అనే ఒక కుంటిగుర్రాన్ని ఎక్కి బయలుదేరాడు. ఒకానొక స్త్రీమూర్తిని ఎంచుకొని ఆమెకుతానే 'డల్ సీనియా' అనేపేరు పెట్టుకొన్నాడు. ఆమెమన్నన సంపాదించటం కోసమే తాను ధర్మరక్షణమనే కఠోరదీక్ష స్వీకరించాలని నమ్మాడు. ఒకానొక హోటల్‌కి వెళ్లి ఆహోటల్ యజమానిచేత వీరాభిషేకం చేయించుకొన్నాడు. ఆమరునాడే గుంపుగా పోతున్న పదిమంది వర్తకులను చూచి, వారు భయంకర రాక్షసులను కొని వారిమీదకి విరుచుకు పడ్డాడు. అక్కడ చావుదెబ్బలు తిని ఒళ్లు తెలియక పడివుంటే వీళ్ల వూరిరైతు ఒకడు చూసి జాలిదలచి కొంపకు చేరవేశాడు.

3

ఆరోజు ఆ పదిమంది వర్తకులతోనూ యుద్ధంచేసి చావు దెబ్బలు తిని యింటికి చేరిన డాన్ క్విక్ సెట్ పదిహేను రోజులపాటు ఏవ్రాసూ ఎత్తకుండా యింటి పట్టునే వుండిపోయాడు. ప్రతిరోజూ ప్రొద్దునా, సాయంకాలం వంటిమీద గాయాలన్నిటికీ అతి శ్రద్ధగా మందు పట్టించుకు పొద్దస్తమానం కదలకుండా పక్కమీద పడుకొనేవాడు. ఇంతవరకు యీయన పోయిన పోకడల విషయం కర్ణాకర్ణిగా విన్న వూరి వారందరూ ఒకరి తరువాత మరొకరుగా వీళ్లయింటికి వచ్చి మంచం ఎక్కిన యీ వీరుణ్ణి పరామర్శలు చేసి వెళ్లారు.

ఈయన యింట్లో దాది ఒకామె వున్నది. ఎన్నో ఏండ్లుగా యీ యింట్లోనే పని చేస్తున్న కారణం చేతనూ, ఆ యింట్లో వేరే ఆడ దక్షత లేని కారణం చేతను ఆమెకు ఆయింటి వ్యవహారాలలోని అనుపానులన్నీ తెలిశాయి. ఇప్పుడు ఆమె ఒక విధంగా ఆయింటికైన మనుష్యులలో ఒకతె అన్నట్లుగానే వ్యవహరిస్తోంది.

ఆ యింట్లో పన్నెండు పదమూడేండ్ల చిన్న అమ్మాయి కూడా వున్నది. ఈ అమ్మాయి డాన్ క్విక్ సెట్ తోబుట్టువు కూతురు. ఆపిల్ల తల్లి తండ్రులు చనిపోయినప్పటి నుంచీ యీమేన మామ దగ్గిరే వుంటున్నది. డాన్ క్విక్ సెట్ కూడా తనకు పెళ్లామూ పిల్లలూ ఎవరూ లేకపోయి నందువల్ల, యీ పిల్లను తీసుకొని వచ్చి తన దగ్గిరే అట్టే పెట్టుకు పెంచుతున్నాడు.

కాబట్టి ఆయింట్లో డాన్ క్విక్ సెట్‌ను గురించి ఆందోళన పడేవాళ్లు ఆ ముసలమ్మ, యీ పసిపిల్ల తప్పించి వేరే ఎవరూ లేరు. వీళ్లిద్దరూ అసలు జరిగిన విషయమంతా ఆనోటా ఆనోటావిని దిగులు పడ్డారు. దెబ్బలు తిని యింటికి తిరిగి వచ్చాక డాన్ క్విక్ సెట్ మళ్ళీసాహస కార్యాల వూసు ఎత్తకుండా కుదురుగా వుంటున్నందుకు వాళ్లిద్దరూ లోలోపలే ఎంతో సంతోషించారు. ఎంత సంతోషంగా వున్నా, యీ కయ్యాళి మనిషికి మళ్లీ పురుగు ఎప్పుడు తొలుస్తుందో, ఎప్పుడు చెప్పకుండా పోయి చావుదెబ్బలు తిని వస్తాడోనని వాళ్లల్లో వాళ్లే దిగులు పడుతూ వున్నారు.

డాన్ క్విక్ సెట్ ఆ పదిహేను రోజులూ పైకి మాత్రం ఎంతో బుద్ధిమంతుడల్లే వేళకి మం

అనువాదం: శ్రీ విశ్వాత్ముల నరసింహమూర్తి

పుచ్చుకొంటూ పత్యంపానం చూసుకొంటూ వున్నాడు. ఒక్కొక్క గాయం నయమై, ఆ పుళ్ళన్నీ కొంచెం కొంచెంగా చెక్కులు కట్టటం మొదలయ్యే సరికి అబ్బాయిగారికి కాలి దురద ఎక్కువైంది. ఒక రోజు మధ్యాహ్నం పత్యం పుచ్చుకొని మంచంమీద పడుకొని చూరుకేసి చూస్తున్నాడు. ఇంట్లో వుండే ఆయిద్దరూ దొడ్డివేపున ఏవో పనులు చూసుకొంటున్నారు. అతని ఆలోచనలకు భంగం కలిగించే ధ్వని ఏదీ ఆచుట్టుపట్ల ఎక్కడా లేదు. ఇంకేం—తన కురుపులన్నీ నయమై, తనకు మళ్లా యథాప్రకారం బయటతిరిగే శక్తి వచ్చాక చేయవలసిన సాహస కార్యాల విషయమై ఆలోచనలు చేయటం ప్రారంభించాడు. ఈసారి తాను జైత్రయాత్ర చేయబోయేలోగా తానొక బంటును సంపాదించుకోవటం అత్యవసరమని అతనికి తోచింది. బంటు ఎందుకంటారా? ఆయన చదివిన ప్రతి పుస్తకంలోనూ ప్రతి వీరుడికీ ఒక బంటు తోడుగా వున్నట్లు వర్ణించబడి వుంది. వీరాభిషేకం కూడా చేయించుకొని వీరుడన్న ముద్ర వేయించుకొన్న తరువాత అందరు వీరులకు మల్లే తనకూ ఒక బంటు వుండటం అవసరమేనా మరి! ఏమైనా సరే యీసారి వీర విహారానికి పోయేటప్పుడు తన ప్రక్కను ఒక బంటు వుండక తప్పదని మనస్సులో నిశ్చయం చేసుకొన్నాడు.

పదిరోజులు గడిచాక మంచం మీదనుంచి లేచి యింట్లోనే నాలుగు అడుగులు వేయటం మొదలు పెట్టాడు. ఇలా రెండు మూడు రోజులు గడిచేసరికి మరి కొంత ఓపిక వచ్చింది. వీధి ముఖం చూశాడు. వీధిలోకి ఎప్పుడైతే రాగలి


(శాంకో పాంజా)

గాడో, నమ్మతగిన బంటుకోసం వెదకటం. అప్పుడే ఆరంభించాడు. అలా వెదుకగా వెదుకగా ఒక్క వ్యక్తి వచ్చాడు అతడికి. ఆ వ్యక్తి పేరు శాంకో పాంజా. వాడేదో వాడిమానాన కూలీనాలీ చేసుకొంటూ పెళ్లాం బిడ్డలను పోషించుకొంటూ వున్నాడు. మనిషి స్వతహాగా నమ్మకస్తుడు; అయితే ఏం? అమాయకుడు. అటువంటివ్యక్తిమీద డాన్ క్విక్ సెట్ గారి దృష్టి పడింది.

తాను యిలాగు లోక సంరక్షణార్థం ధర్మ సంస్థాపనార్థం వీరుడుగా వ్యవహరించ బోతున్నానన్నీ, యిట్టి పవిత్ర వుద్యమంలో తనకు తోడుగా వుండి తనకు రాగల కీర్తిలో కొంతభాగం పంచుకోమనీ డాన్ క్విక్ సెట్ వాణ్ణి ఆహ్వానించాడు. వాడికి యీయన చెప్పేది ఏమీ బోధపడలేదు. అక్కడికీ, ఎన్నెన్నో రకాలుగా ఆ డాన్ క్విక్ సెట్ పవిత్ర వుద్యమాన్ని గురించి వర్ణించి చెప్పాడు. అలా చెప్పగా చెప్పగా వాడికి డాన్ క్విక్ సెట్ తలపెట్టిన పని గొప్పదనే అనిపించింది. కానీ యిలా అర్ధాంతరంగా చేస్తున్న పని వదిలివేసి, ఆయన వెంటపోతే తనకు ఏమిటి వస్తుందో—డాన్ క్విక్ సెట్ ఎంత చెప్పినా కూడా—వాడికి బోధపడలేదు. చివరకు యిదేమీ కాదని డాన్ క్విక్ సెట్ ఒక విషయం నిక్కచ్చిగా చెప్పివేశాడు. తనకు ఎలాగూ వీరాభిషేకంవగైరా అయిపోయినవి కనుక తాను యిక ముందు అరనిముషమైనా ఆగకుండా ప్రపంచం అంతా తిరుగుతూ ఎన్నెన్నో రకాల సాహసకార్యాలు చేయబోతున్నాడనే విషయంలో ఎంత మాత్రం సందేహం లేదన్నాడు. అలా ప్రపంచంలో తను దిగ్విజయ యాత్రలుచేసి అనతి కాలంలోనే సకల సంపదైశ్వర్యాలకు ఆలవాలమైన దీవి నొకదానిని తన వశం చేసుకు తీరుతానన్నాడు. అప్పుడు ఆ దీవికి తప్పకుండా ఈ శాంకో పాంజాగారినే గవర్నరుగా చేసి పారేస్తానని వాగ్దానం యిచ్చాడు. ఎన్నిరకాల ఆశలు చూపించినా లొంగని శాంకో పాంజా 'నిన్ను గవర్నరును చేస్తా'ననే సరికి ఎందుకో యిట్టే లొంగిపోయాడు. అప్పుడే తానొక గవర్నరు అయిపోయినట్లు, తన నెందరో గౌరవిస్తున్నట్లు ఈ వెర్రి బాగులవాడు వూహించుకోసాగాడు.

సరే—డాన్ క్విక్‌సెట్ గారు వీర విహారానికి ఈసారి బయలుదేరినప్పుడు ఆయనను అనుసరించటానికి శాంకో పాంజా యిష్టపడుతున్నట్లు తేలిపోయింది. కాని శాంకోపాంజా ఒక్కటే ఒక్క షరతు పెట్టాడు. అదేమిటంటే—ఈ వీర విహార యాత్రలకు పోయేటప్పుడు తనను తన గాడిదను ఎక్కి ప్రయాణం చేయ నివ్వాలని. బంటు దొరికాడని చంకలు కొట్టుకొంటున్న డాన్ క్విక్‌సెట్ గారికి ఈషరతు వినేసరికి గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లు అయింది. ఏ మంటారా?— తాను యిన్ని వీరుల గాథలు చదివినా వాటిలో ఏ ఒక్క గాథలోనూ వీరుడి వెంట వెళ్ళే బంటు గాడిద నెక్కిపోయినట్లు ఎక్కడా చెప్పబడి వుండలేదు. అలా ఆ పుస్తకాలలో లేనప్పుడు వీణ్ణి గాడిదను ఎక్కనీయటం ఎలాగు? ఎక్క వద్దంటే వాడు అసలు తన వెంట రాను పొమ్మంటాడేమో! వీణ్ణి తనవెంట రావటానికి ఒప్పించేసరికే తాతలు దిగివచ్చినంత పనైందే! ఇప్పుడు వాడు పెట్టిన ఆ ఒక్క షరతుకూ ఒప్పుకోకపోతే యింత దూరం వచ్చిన వ్యవహారం మళ్ళీ మొదటికి వస్తుంది కదా అని అతనికి భయంకూడా వేసింది. సరే—తను వీర విహారాని కంటూ బయలుదేరాలి కానీ, బయలుదేరిన తరువాత ఎవడో మరొక పొగరుబోతు వీరుడు ఎదురు కాకపోతాడా, వాడిని సునాయాసంగా ఓడించి వాడి పొగరడిచి, వాడి తాలూకు మాంచి గుర్రాన్ని కాస్తా తాను వూడలాక్కో లేకపోతాడా అని తనకు తనే ధైర్యం చెప్పుకొన్నాడు. ఆ విధంగా సునాయాసంగా సంపాదించే జాతి గుర్రాన్ని తన నమ్మిన బంటు శాంకో పాంజాకు బహూకరించ వచ్చునని నిశ్చయం చేసేసుకొన్నాడు. అంతటితో ఆ సమస్య తీరిపోయింది.

మళ్ళీ యిల్లువదిలి బయలుదేరటానికి అన్ని ఏర్పాట్లూ ముగిశాక, డా॥ క్విక్‌సెట్ గారికి కాలిదురద మరీ ఎక్కువైంది. ఒంట్లోకూడా మామూలుకంటే ఎక్కువగానే ఓపిక చేరుకొన్నట్లు తోచింది. ఇంకేం? ఒకనాటి అర్ధరాత్రివేళ ఎవ్వరికీ చెప్పకుండా గుట్టు చప్పుడు కాకుండా వీళ్లిద్దరూ యిల్లు విడిచి బయలుదేరారు. డా॥ క్విక్‌సెట్ తన కవచం, వుక్కుటోపీ ధరించి, తన ముద్దులముసలిగుర్రం 'రోజినాంటీ' మీద ఎక్కాడు. శాంకో పాంజామాత్రం వున్నపళంగానే వచ్చేశాడు. డాలు, డవాలూ యితదేమీ తగిలించుకోకుండా, బూడిదరంగు గాడిద 'డాపుల్'ను ఎక్కి చక్కా వచ్చాడు.

గుర్రంమీద ఒకరూ, గాడిదమీద ఒకరూ ఎక్కి అర్ధరాత్రి దాటాక బాగా 2, 3 గంటలు వూరికి దూరంగా ప్రయాణం చేశారు. తెల్లవార వచ్చేసరికి వీళ్లు తమ ఆవాసాలకు ఐదారుమైళ్ల దూరంలో తేలారు. మంచుతెరలు యింకా విప్పని ఆ వాతావరణంలో డా॥ క్విక్‌సెట్ కళ్లకు అల్లంత దూరాన చే[illegible]లు చాచుకొని ముప్ఫయి నలభై రాక్షసులు ఆకాశం అంటేలా అంత ఎత్తున నిల్చొని వున్నట్లు ఓదృశ్యం కనిపించింది. పోతూ పోతూ వున్న గుర్రాన్ని ఒకసారిగా నిలిపివేసి ఆదిక్కే మళ్లా పరీక్షగా చూశాడు. ఆ రాక్షస సమూహం బారలు చాపిన చేతులను తెగవూపుతు తనను యుద్ధానికి రమ్మని పిలుస్తున్నట్లు అతనికి తోచింది. వెన్నంటి వస్తున్న బంటు శాంకో పాంజా వైపుకు తిరిగి "ఆ వృక్ష సందోహముల పైనుండి కనుపించు ఆ రాక్షససమూహమును గాంచితివా; శాంకో? ఆ రాక్షసులు ఒకరు కాదు; యిద్దరు కాదు; కనీసము నలుబదిమంది అయినను అందే నిలబడియున్నారు. మదమావహించియున్న యీ ప్రముక్కడుల కరముల నన్నిటినీ నా కరవాలమునకు ఎరలుగా జేసెద చూడు మిదే నా ప్రతాపము." అంటూ రోజినాంటీని అదిలించబోయాడు.

ఈలోగా శాంకో పాంజా పుసులు కట్టివున్న కళ్లను ఒకసారి గట్టిగా నలుపుకొని ఆ రాక్షసులున్న వైపుకు పరీక్షగాచూశాడు. అలా కొంతసేపు పరీక్షగా చూసి, "మీకు కనుపిస్తున్నవి రాక్షసులుకావు. అవి గాలికి నడిచేమరలు." అని సవినయంగా చెప్పుకొన్నాడు. ఈమాటలు వింటూవుంటే డా॥ క్విక్‌సెట్‌కు కోపం వచ్చింది.

"వీరులు, వీరోచిత కార్యములు అనిన ఏమూ ఎరుగని నీ మందబుద్ధికి ఈ భయంకర రాక్షస సమూహము సాధారణమైన గాలి మరలుగా తోచుటలో అబ్బురమేమున్నది! మన కట్టెదుట తోచు ఆకారములు రాక్షసులవే. ఈ భయంకర రాక్షసులు నిర్దాక్షిణ్యముగా మానవాళిని సదా పీడించుచున్నవి. ఈ

క్షణంబున లోకభయంకరులైన యీ రాక్షసుల దును మాడి లోకకళ్యాణమునకు నాంది వాచకము పలికెద గాక! అంతియగాక యీ దుష్కరుల యెడగల అశేష సంపదలను కైవస మొనరించు కొనెదగాక! ఆ దుండగీండ్రతో నేను యుద్ధక్రీడలో నిమగ్నుడనై యుండగా వీరికి పంతమైన నీవు కనుచూపు మేరలో ఎచ్చటనూ కానరాకుము." అంటూ శాంకో పాంజాను విసిరికొట్టాడు.

ఆయన ఎంత విసిరికొట్టినా వెర్రిబాగుల శాంకోపాంజా తన స్వామికి ఏ ఆపద వస్తుందో అన్న దిగులుతో ఆయనను సాహసించవద్దని హెచ్చరికలు చేశాడు.

వీరావేశంలో మునిగి తేలుతున్న డాన్ క్విక్ సెట్ యివన్నీ ఏమీ లెక్క చెయ్యకుండా గుర్రాన్ని అదిలించి యీటెపుచ్చుకు ఆ ఆకారాల వైపుకి మాంచి వేగంతో వెళ్లాడు. దగ్గిరవున్న ఒక ఆకారాన్ని వుద్దేశించి "అలనాడు రావణునికివలె మీరు యిరువదికి మించి ఎన్ని చేతులు త్రిప్పిననూ మీ ఒక్కొక్క చేతిని శత సహస్ర ఖండములుగా కోసి కుప్పలు కుప్పలుగా పోసితీరెద. కాచుకొనిడి: యిదే మీపాలిటి యముడను వచ్చుచున్నాను." అంటూ తన యీటెను విసరబోయాడు. ఆ యీటె కొన, వడివడిగా తిరుగుతున్న గాలి మర తాలూకు ఆకులసందున యిరుక్కొన్నది. ఆ ఆకులు తిరుగుతున్న వేగానికి యితని యీటె పూచికపుల్ల విరిగినంత తేలికగా ఫుటిక్కున విరిగి మూడు ముక్కలు అయింది. అంతటితో పోయినా బాగుండును! ఆ ఆకులు మాంచి వేగంతో తిరుగుతున్నాయేమో, ఆ యీటెను వదలకుండా పట్టుకొనివున్న డాన్ క్విక్ సెట్ గారి కుడి భుజం కలుక్కుమన్నది. అంతేకాదు. ఆ వూపుకు గుర్రం వీపుమీద కూర్చొనివున్న యింత మనిషీ అమాంతం ఎగిరి క్రిందపడ్డాడు. పడీ పడటంతో దారపువుండ దొర్లినట్లుదొర్లాడు. బాగా 50 గజాలదూరం దొర్లుకొంటూ పోయి అక్కడఆగాడు కానీ, లేచేందుకు పిసరంతైనా ఓపిక లేక గుడ్లప్పగించి చూస్తూ అక్కడే కట్టెలా పడివున్నాడు.



ఇదంతా దూరంనుంచి చూస్తున్న శాంకోపాంజా తన

(47-వ పేజీ చూడండి)

ఇంగిత జ్ఞానం

కె. వి. శకుంతల

ఒక గ్రామంలో నర్సయ్యా అనే ఒక కాపు వుండేవాడు. అతనికి రాముడు నాగులు అని యిద్దరు కొడుకులు. అందులో పెద్దవాడైన రాముడు వట్టి తెలివితక్కువ దద్దమ్మ. ఎవరితో ఎలా మాట్లాడాలో కూడ తెలియదు. నర్సయ్య ఎప్పుడూ "యీ రాముడు ఎలా బ్రతుకుతాడా" అని దిగులు పడుతూండేవాడు. నాగులు మాత్రం చాలా చురుకైన వాడు. అన్ని పనులూ అతినేర్పుతో చేసుకుపోయేవాడు.। తండ్రికి వాడినిగురించి ఏ దిగులూ వుండేది గాదు.

కొన్ని రోజులకి నర్సయ్యా చనిపోయాడు. చనిపోయేటప్పుడు నాగులని పిలిచి 'నాయనా! పెద్దవాడు ఒట్టి తెలివితక్కువవాడురా. వాడికేమీ పెద్ద పెద్ద పనులు వప్పజెప్పకుండా అన్నీ నువ్వే సర్దుకుపోరా బాబూ," అంటూ కంట తడిపెట్టాడు.


రాముడూ, నాగులూ ప్రతిరోజూ పొలం వెళ్ళేవాళ్ళు. నాగులు పొలం గట్టుమీద కూర్చుని వచ్చేపొయ్యే వార్ని పరామర్శించి ఎవరితో ఎలా మాట్లాడాలో అలా మాట్లాడుతూ వుండేవాడు. రాముడు మాత్రము ఎప్పుడూ పొలం పనుల్లోనే మునిగి తేలుతూ వుండేవాడు.

ఒకరోజు యిలాగే నాగులు పొలం గట్టుమీద కూర్చుని వుండగా అల్లంతదూరంలో మాధవయ్య పోతున్నాడు. ఆయన్ను నాగులు పిలిచి 'ఏం మాధవయ్యా! బొత్తిగా కనిపించడమే మానేశావ్' అని పరామర్శించాడు. మాధవయ్య 'యీమధ్య మా అమ్మ పోయిందిరా' అంటూ కన్నీళ్ళు పెట్టుకున్నాడు. నాగులు 'అలాగా పాపం! చ్ఛ...చ్ఛ...చ్ఛ. నిజంగా ఎంత వుత్తమ యిల్లాలురా మీ అమ్మగారు. నీకే కాదు వూరివాళ్లందరకూ కన్నతల్లిలాగా మెలిగేది కదురా''అని ఓదార్చాడు. ఇదంతా రాముడు వింటూనే వున్నాడు.

మర్నాడుమామూలుగా అన్నదమ్ములిద్దరూ పొలం వెళ్లారు. రాముడికి తాను ప్రతిరోజూ వళ్లు వంచి పని చేస్తూ వుండడమూ, తమ్ముడు గట్టుమీద కూర్చొని కబుర్లు చెప్తూ వుండటమూ కష్టంగా తోచింది. అందుకని మెల్లగావచ్చి 'ఒరేయ్ తమ్ముడూ! రోజూ పనంతా నేనే చెయ్యాలిట్రా? యివ్వాళ్టికి నువ్వు

(46 వ పేజీ చూడండి)





(గత సంచిక తరువాయి)

కథలు చెప్పుతున్న గడియారం కడుపులో దేవటం పూర్తిఅయి, అది కొంచెం తమాయించుకోవటమే తడవుగా మళ్లీ ధోరణి మొదలు పెట్టింది. సుందరం యింత చక్కగా ప్రతి కథనూ ఆప్యాయంగా వింటూవుంటే కథలు చెప్పాలని గడియారానికి కూడా వుత్సాహంగానే వున్నది.

"అవునా! సుందరం, మఱ్ఱిచెట్టు కథ చెప్పుతా నన్నాను కదూ?" గడియారం హెచ్చరించింది.

"అవును చెప్పుతా నన్నావు. చెప్పు మరి." అని సుందరం తొందర చేశాడు.

"మఱ్ఱిగింజ సైజు ఎంత వుంటుంది?"

"ఆవగింజ అంత."

"మరి మఱ్ఱిచెట్టో"

"ఓయబ్బ! మన పేటఅంత వుంటుంది."

"చూశావా మరి! ఆవగింజ అంత చిన్న విత్తనం భూమిలో నాటితే పూరంత చెట్టు మొలిచింది. కాబట్టి ప్రకృతిలో చిన్న వస్తువులో నుంచి పెద్ద వస్తువు పుట్టుకు రావటం ధర్మమన్న మాట. అలాగే మనుష్యులు చేసే పనులు కూడా ముందు చిన్న చిన్నవిగా ప్రారంభించి రానురాను ఆ పనులను భారీఎత్తుమీద చేస్తారు. ఇళ్ల విషయం చూడు. మొదట్లో రెండు నిట్టాళ్ల ఇళ్లు కట్టుకొని అంతతోనే సరిపెట్టుకొనేవారు. తరువాత తరువాత డాబాలు, మేడలు కట్టారు. ఏదో ఒకటో రెండో అంతస్థులతో సరిపెట్టుకోక యిప్పుడు అమెరికాలో నూరు అంతస్థుల భవంతులు కూడా కట్టారు."

"అబ్బా; నూరు అంతస్థులే!"

"ఆ! ఏమనుకొన్నావు మరి. నూరు అంతస్థులు."

"రోడ్డుమీద నుల్చొని నూరో అంతస్థుకిటికీలో ఏమున్నదో చూడాలంటే మనం మెడ ఎంత విరుచుకోవాలో!"

"మెడ ఎంత విరుచుకొన్నా లాభం లేదు. రోడ్డుకు అడ్డంగా క్రింద పడుకొని పైకి చూడవలసిందే."

సుందరానికి భలే నవ్వువచ్చింది. నవ్వటం సాంతం అయ్యాక "యిదంతా ఎందుకు చెప్పుతున్నావ్?" అని అడిగాడు.

"ఎందుకూ లేదు! మిగిలిన వస్తువులన్నీ ఆరంభంలో చిన్నవిగా వుండి కాలం గడిచినకొద్దీ, పరిశోధనలు పెరిగినకొద్దీ అంతకంతకు పెద్దవి అయితే, గడియారాలు అలా కాక, మొదట్లో పెద్ద పెద్ద గంగాళంత సైజులో వుంటూ, రానురాను చిన్నవై, యింకా చిన్నవై చివరకు చేతి వుంగరంలోకి యిరికించుకొనేటంత నలుసులై పోయాయని చూపెట్టటానికే."

"ఏమిటీ! చేతి వుంగరంలో గడియారమా?"

"చేతి వుంగరంలోనే కాదు, చొక్కా బొత్తాంలో కూడా గడియారాలు యిరికించిన మేధావులు వున్నారు. ఇంగ్లీషురాజుల్లో ఒకడైన మొదటి జేమ్సును ఒక డేనిష్ రాకుమార్తె పెళ్లాడింది. ఆమె చేతికి వున్న వుంగరంలో

ఒక చిన్న గడియారం వున్నదట. ఆగడియారంలో మరొక విశేషం. అది గంటలు కూడా కొట్టేది."

"గంటలు కూడా కొట్టేదా? ఇప్పుడు మా గోడ గడియారాలు కొట్టినట్లే టింగ్ టింగ్ మని కొట్టేదా?"

"ఆ...హాఁ. గంటలు కొట్టేది కాదు. ఆ వుంగరం-గడియారంలో చిన్న సుత్తి ఒకటి వుండేది. ఎన్ని గంటలైతే అన్ని దెబ్బలూ ఆ సుత్తి వచ్చి ఆ సుకుమారపు వేళ్ల మీద నింపాదిగా తట్టేది.'"

"బలే గమ్మత్తుగా వున్నదే యీ గడియారం."

"అవును యిప్పుడు కొందరు ధనవంతులు పెట్టుకొనే చేతి గడియారాలలోనే అలారం కొట్టేవి కూడా వుండటం లేదూ; అలాగే."

"అవును. మా క్లాసులో వున్నాడే కుమార భూపతి వరప్రసాద బహుదూరు, అదే — ఆ జమీందారుగారి అబ్బాయి; వాళ్ల నాన్నకు యిలాటి గడియారం వుందట. వాడికి బలే గర్వం."

గడియారం ముసిముసి నవ్వులు నవ్వింది. "గంటలు కొట్టే గడియారాల విషయం చెపుతుంటే వెనుక ఫ్రెంచి దేశంలో జరిగిన ఒక విషయం నాకు జ్ఞాపకానికి వస్తున్నది."

"ఊఁ! చెప్పు."

"ఆ రోజుల్లో యిప్పటి లాగా యంత్రాలు లేవుగా! అందుచేత ఒక్కొక్క గడియారం చేయాలంటే అంతా చేతితోనే చెక్కవలసి వచ్చేది. అంటే ఒక్కొక్క గడియారం తయారు చెయ్యటానికి ఎంతకాలం పట్టేదో, అంత కష్టంతో తయారైన గడియారం ఒక్కొక్కటి ఎంత ఖరీదు చేసేదో నీవు వూహించుకోవచ్చు. ఆర్లియన్స్ రాకుమారుడు ఒకాయన యిలాగే ఎంతో డబ్బు పెట్టి ఒక జేబుగడియారాన్ని కొనుక్కొన్నాడు. అది ఎంచక్కా గంటలు కూడా కొట్టేది. ఇలా వుండగా ఆయన ఒకరోజు తన రాజ్యంలో వుండే ఘరానా వ్యక్తులను పిలిపించి పెద్ద విందు ఒకటి చేశాడు. విందు జరుగుతూ వుండగా రాకుమారుడు టైం ఎంతైందో నని జేబులోకి చెయ్యి పోనిచ్చి చూచుకొంటే గడియారం కనుపించలేదు. గుండె గతుక్కు మన్నది. ప్రక్కనే వున్నా ఆయన తాబేదారుల్లో ఒకడు యీయనముఖంమీది రంగులు మారిపోవటం గ్రహించి, సంగతి ఏమిటని అడిగి తెలుసుకొన్నాడు. విందుకు వచ్చిన యీ పెద్ద మనుష్యులలోనే ఎవడో ఒకడు ఆ గడియారాన్ని కొట్టివేసి వుంటాడని ఆ తాబేదారు అనుమానించి, వున్నపళంగా అన్ని తలుపులూ మూయించి, ఒక్కపిట్ట కూడా బయటకు పోకుండా చూస్తాననీ, విందుకు వచ్చిన ప్రతి వక్కరి జేబులూ సోదాచేస్తే గడియారం దొరికిపోతుందనీ సలహా యిచ్చాడు."

"సోదా చేశారా? గడియారం దొరికిందా?"

"ఉండవోయ్; సుందరం. చెప్తున్నాగా. రాకుమారుడు కొంచెం సేపు ఆలోచించాడు. విందుకు పిలిచి పెద్దవాళ్లను యిలా సోదా చేస్తే వారిని అవమానించినట్లు అవుతుంది కదా అని సంకోచించాడు. ఏం చేస్తే బాగుంటుందా అని ఆలోచిస్తుండగా అతనికి ఒక ఆలోచన తట్టింది. తన గడియారం గంటలు కొట్టుతుంది కదా! విందు జరుగుతున్న హాలులో అంతటా తన నౌకర్లను నిల్చోబెట్టి ఎవరి జేబులోనుంచీ యీ గంటలు వినవచ్చేదీ పట్టుకోమని పురమాయించాడు. తనగడియారం యింకా గంటలు కొట్టుతుందేమో, యింకా గంటలు కొట్టుతుందేమో అని

ఎన్నో గంటలకొద్దీ ఆ పెద్ద మనుష్యులను మాటల్లో పెట్టి తిండ్లు తినిపించి ఎంతోసేపు అక్కడనుంచీ కదిలి పోనీకుండా వుంచాడు. ఎంతసేపటికీ గడియారం గంటలు కొట్టలేదు. చివరకు తనకే ప్రాణం విసికి, అయిన ఖర్చు చాలక యింకా యీ తిండిబోతులకు మేత పెట్టటం దండుగనిపించి, విందు ముగింపచేశాడు."

"మరి ఆగడియారం ఎందుకు గంటలు కొట్టలేదు.?"

"ఆ గడియారాన్ని దొంగిలించిన వాడు యీ రాకుమారుడి కంటే తెలివైనవాడే. ఈ గడియారం యిలా గంటలు కొట్టుతుందనీ, తన జేబులో వుండిగా యిలా యిది గంటలు కొట్టిందంటే తన ప్రాణం మీదికి వస్తుందనీ ముందుగానే గ్రహించాడు. ఆ గడియారం అలా తన జేబులో వుండగానే చేతులు జేబులోకి పోనిచ్చినట్లే పోనిచ్చి, గడియారం పనిచేయకుండా ఆపివేసి వుంటాడు."

పరుపుల చుట్టను ఆనుకొనివున్న సుందరం చిరాకుగా కదిలాడు.

"అదేమిటోయ్ సుందరం! ఏమైందేమిటి?"

"పీటి, దుంప తెగ! వెధవ నల్లులు యీ పరుపుచుట్టనిండా తట్టెడు నల్లులు. ఐస్ ఫ్రూట్ చీకినట్లు యివన్నీ చేరి నావంట్లో రక్తాన్ని జుర్రుతున్నాయి." అంటూ సుందరం వీపుమీద ఒక్కటి చరుచుకొన్నాడు. (ఇంకావుంది)

భిక్షువులు

(15 వ పేజీ తరువాయి)

బిచ్చగాళ్ళంతా యీ పోశ్లే ప్రవాహం ఒడ్డున కూర్చున్నారు. పావులా—దాని పని అది చేసింది.

ఒకడివెంబడి ఒకళ్లు బయల్దేరారు—గుడ్డివాడికి కుంటివాడూ, ముసిల్దానికి పడుచుదీ, కాళ్లులేని వాళ్ళూ కళ్ళులేనివాళ్ళూ, ముక్కులేనివాళ్ళూ, పండ్లులేనివాళ్ళూ, గుడ్డలేనివాళ్ళూ, కూడులేనివాళ్ళూ—"పాండి, మళ్ళొద్దాం"

* * * *

పైసందు వెంబడి తిరిగి వచ్చా. గడప ముందు వీళ్ళందరు కూర్చొని వున్నారు. "వాళ్ళకు పెట్టలేదా, మాకూ పెట్టండి తల్లిగారూ" అంటోంది కుంటిది.

"మీపేరు అడ చెప్పకుంటే యింత దూరం వచ్చాం తల్లీ" అంటున్నాడు గుడ్డివాడు. నన్ను చూసి "నేను అందరికీ అణా యిస్తానన్నానట, యీ మూకంతా వచ్చింది. అంత దూరంనుంచి వచ్చారట" అంది యింటావిడ.

"పాపం తలాఒక అణా అన్నా యివ్వకపోతే బ్రతికేదెలా వాళ్లు?"

"మీ రే పంపించారా ఏం?"

"నేనేం బ్రహ్మనా లేనివాళ్ళని పుట్టించటానికీ, ఫలానాచోటికి పంపటానికి?" ★

సిగరెట్ల అలవాటు

(30–వ పేజీ తరువాయి)

'క్షమించు' అంటున్నట్లు ఆయన ముఖంలో నాకు కనుపించేది. నాకు మాత్రం పరీక్షలమీదనే ధ్యాస. వెళ్లకపోతే ఫేలవుతా నేమో నన్న భయం. పరధ్యాసలో అంటూ వుండే వాణ్ణట-పరీక్ష కెట్లాగయినా వెళ్తానని — నూటనాల్గు డిగ్రీల వుష్ణంలో. "వద్దు. పరీక్షలు పది రోజులపాటు పోస్టుపోన్ చేశారు; నీవు వెళ్లలేదని" అంటూ బుజ్జగించారు మా అమ్మా నాన్నా. ఎప్పుడూ "పిప్పరమెంటిప్పూ" అని దేబురించే మా చెల్లాయి "పిప్పరమెంటు తినూ" అంటూ నాకు తన లేత చేతుల్తో ఒక పిప్పరమెంటిచ్చి నన్ను తినమని బతిమాలేది. పన్నెండోరోజుకి నాజ్వరంపూర్తిగా తగ్గింది. ఒంట్లో నీరసం మాత్రం హెచ్చుగావుంది. సాయంత్రం గాలికోసం నాకు అరుగుమీద పక్క వేశారు. రోడ్డుమీద బడి కుర్రాళ్లు మందలు మందలుగా నడుస్తూ వున్నారు, గోల చేస్తూ.

"నేను ప్యాసుకావడం ష్యూరు"

"లెక్కల్లో నే నాకు చిన్న డౌటు"

"వాడు ప్యాసైతే నేనూ తప్పక ఔతాను"

"నేను ప్రైవేటుజీతం ఎగ్గొట్టేను. ఏమౌతుందో ఏమిటో"

అంటూ ఎవళ్ల అనుమానాలు వాళ్లు చెప్పుకుంటున్నారు. అపుడు పోల్చాను "పెద్ద పరీక్షలయిపోయాయనీ, అమ్మానాన్నాలతో జాంకేశారనీ, నాపరీక్ష పెద్దసున్నా అనీ, అన్నింటికీ మించిన సిగరెట్ల అలవాటుమాత్రం టైఫాయిడ్‌తో తప్పిందనీ......" ★



రోహిణీవారి "సంక్రాంతి"లో గిరిజ

అనపిల్లి దంపతుల సంతృప్తి కొరకు చందనరాజు భార్యా స్వేచ్ఛకై బయలుదేరుతారు.

విజయవారి "చంద్రహారం"లో మాలి (ఎస్. వి. రంగారావు) చందనరాజు (ఎన్. టి. రామారావు) ఆశాదేవి (సూర్యకాంతం) రాణి (వెంకుమాంబ) రాజు (శ్రీవాత్స)

పక్షిరాజావారి "కాంచన"

ఒక కాలం క్రితం తమిళనాడులో విడుదలైన పక్షిరాజావారి "కాంచన" చిత్రం ఇప్పుడు తెలుగు భాషలోకి డబ్ చేయబడి సుమారు 20 ఆంధ్ర కేంద్రాల్లో విడుదలై నడుస్తున్నది. ప్రొడ్యూసరు, డైరెక్టరు ఎస్. ఎమ్. శ్రీరాములు నాయుడు. డాక్టర్ లక్ష్మి అనే తమిళ రచయిత్రి వ్రాసిన నవల ఆధారంగా చిత్రం నిర్మించబడింది.

మానాపురం జమీందారు రాజేశ్వర రావు తల్లిమాట పెడచెవిని పెట్టి మోసగాడైన గిరీశం సలహాతో మిల్లు వ్యాపారం ప్రారంభిస్తాడు. భానుమతి అనే వేశ్య కన్య తన ఉంపుడు కత్తెగా ఉండగానే కాంచన అనే పేదపిల్లను ప్రేమించి పెళ్ళి చేసుకుంటాడు. కాంచన జమీందారు భార్య నయ్యానుగదా అని మొదట మురిసి పోతుంది గాని క్రమంగా అత్తవారింట్లో అనేక కష్టాలు ఆమెకు సంప్రాప్తమౌతాయి. తన భర్త వేశ్యతో కాలం గడపటం, ఇంట్లో భర్త, అత్తగారు తన్ను తక్కువ తరగతిపిల్ల అని అవమానిస్తూ ఉండటం మూలాన ఆమె చివరికి గుండె రాయిచేసుకుని బిడ్డను తీసుకొని ఇల్లు వదిలి వెళ్ళి పోతుంది. కాని రాజేశ్వరరావు ఆమెను వెంటాడి బిడ్డను వెనక్కి తెచ్చుకుంటాడు. కాంచన దుఃఖంలో బావిలో దూకి ఆత్మహత్య చేసుకోవాలనుకుంటుంది. ఆమెను డాక్టర్ సీత అనే ఆమె రక్షిస్తుంది. ఈ సీతను కాంచన అన్న ప్రసాద్ అదివరకే ప్రేమించి పెళ్ళి చేసుకొందామనుకుంటున్నాడు. కాంచన సీత సంరక్షణలోనే కొంత కాలం ఉంటుంది. ఈలోగా జమీందారు రాజేశ్వర రావుకు, అతని తల్లికి మనస్సు పరివర్తన కలిగి పశ్చాత్తాప పడతారు. తిరిగి కాంచనను కలుసుకొని క్షమాపణ చేసుకొని అన్యోన్యంగా ఉంటారు. రాజేశ్వర రావు తన్ను గాఢంగా ప్రేమించిన వేశ్య కన్య భానుమతిని కూడా కాంచన అంగీకారంతో పెళ్ళి చేసుకుందామనుకుంటాడు. కాని భానుమతి తానింతగా రాజేశ్వరరావు కాంచనను పెళ్ళి చేసుకొన్నాడు గదా అనే మనోవ్యాధితో మంచం పడుతుంది. తాను స్థితిలో వివాహం చేసుకోలేనని చెప్పి ఆమె మనో

[illegible] సంగ్రహంగా ఇదీ కథ.

ఈ చిత్రంలో [illegible] గా డా. శివరామకృష్ణయ్య [illegible] ఎస్. వి. రంగారావు [illegible] [illegible]

ఈ చిత్రంలో తెలుగు [illegible] తెలుగు [illegible] [illegible]

"పెళ్ళిచేసి చూడు"
శతదినోత్సవం

విజయావారి "పెళ్ళిచేసి చూడు" చిత్రానికి ఈనెల 8వ తేదీన విజయవాడలో శత దినోత్సవం జరిగింది. ఈ చిత్రం విడుదలైననాటినుంచీ ఇప్పటి వరకూ ప్రదర్శిస్తున్న 11 కేంద్రాల తరఫు (విజయవాడ, గుంటూరు, తెనాలి, బందరు, ఏలూరు, రాజమండ్రి, విజయనగరం, విశాఖపట్నం, నెల్లూరు, గుడివాడ, కాకినాడ) డిస్ట్రిబ్యూటర్లయిన విజయా డిస్ట్రిబ్యూటర్స్ వారితో కలిసి ఈ ఉత్సవం ఏర్పాటుచేశారు. విజయా ప్రొడక్షన్స్ తరఫున నాగిరెడ్డి, చక్రపాణి, కె.వి. రెడ్డి, ప్రసాద్, గోఖలే, కళాధర్, ఘంటసాల, కె. రామలింగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, సావిత్రి, ఋష్యేంద్రమణి, జోగారావు, వంగర, దొరస్వామి, డా॥ శివరామకృష్ణయ్య మున్నగువారు ఉత్సవానికి హాజరయ్యారు. [illegible] ఏర్పాటు చేయబడిన సభకు కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ [illegible] అధ్యక్షత వహించారు.

ఘంటసాల ప్రార్థనా గీతంతో సభ [illegible] [illegible] తెలుగులో ఎవరూ [illegible] తెలుగులో సినిమాలకు [illegible] [illegible] ☆

వరకటాటికి [illegible] దృశ్యం చాలా [illegible] చిత్రించబడింది. ఇలాంటివే మరికొన్ని ఘట్టాలున్నాయి.

[illegible] సినిమాలుగా తీయటం చాలా [illegible] [illegible] విజయవంతమైన చిత్రాలు [illegible] [illegible]

[illegible] (కాంచన) [illegible] రాజా [illegible] శివరావు, [illegible], [illegible], దొరస్వామి (నటులు)




"పెళ్ళిచేసి చూడు" శత దినోత్సవానికి [illegible]

ప్రారంభమైంది. నిర్మాతలకు, నటీనటులకు, టెక్నీషియన్లకు, ఉత్సవ కర్తలతరఫున అభినందన పత్రాలు చదువబడినవి; వివిధ బహుమతులుకూడా ఇవ్వబడినవి. తమ చిత్రాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతా సూచకంగా విజయావారు పదివేల రూ. ల ఖరీదైన 11 పతకాలు శ్రమ ఉన్నవారికి బహూకరించారు. నాగిరెడ్డి, ప్రసాద్, ఘంటసాల, శివరామకృష్ణయ్య మున్నగువారు సభలో ప్రసంగించారు.

అధ్యక్షుడు శ్రీనివాసన్ గారు మాట్లాడుతూ "తమిళ చిత్రాలకంటె తెలుగు చిత్రాలే అన్ని విధాలా మెరుగని నా అభిప్రాయం. కాని దక్షిణ భారత చిత్రాలన్నిటిలోను ఒక పెద్దలోపం కనిపిస్తున్నది. చిత్రాలు ఇంతంత పొడుగు ఉండటం సమర్థించరాని విషయం. అనవసరమైన పాటలవల్ల కాలక్షేపంగాని వినోదంగాని ఏ మాత్రమూ వృద్ధికావు. మరొక లోపమేమంటే మనవారు హిందీ సినిమాపాటలను అనుకరించటం. మన కర్నాటక సంగీతం సినిమాలకు పనికిరాదనుకోవటం భ్రమ," అన్నారు.

సభ అనంతరం దుర్గామహల్ (కే. శే. కాశీనాథుని నాగేశ్వరరావు గారి గృహం) లో విందు జరిగింది. ☆



పీపుల్స్ వారి "పల్లెటూరు"లో ఎస్. వి. రంగారావు.

సినిమా వార్తలు

కృష్ణాపిక్చర్సువారి "అమ్మలక్కలు" చిత్రం సగంవరకూ పూర్తయింది. దర్శకుడు యోగానందం. ఎన్. టి. రామారావు, కొత్తనటుడు అమరనాథ్, లలిత, పద్మిని, సుధాకర్ మొదలైనవారు నటిస్తు



ప్రతిభా వారి "చిన్నకోడలు"లో జి. నారాయణరావు, కుమారి.

న్నారు. పాటలు, మాటలు సముద్రాల జూనియర్, సదాశివబ్రహ్మం రాస్తున్నారు.

* * *

విజయావారు రంగుల చిత్రం తీయాలని ఆలోచిస్తున్నారు. ఈ విషయమై నిర్మాత నాగిరెడ్డిగారు ఇదివరకు బొంబాయి వెళ్లివచ్చారు. విజయా వారి తెలుగు తమిళ చిత్రం ఈనెల 17న విడుదల చేస్తున్నారు. నిపుణులు కొన్ని వారాల పాటు యంత్రాలతో పరీక్షించి చివరకు ఫ్యూజీ కలర్, అన్సుకలర్, ఇంగ్లండులో టెక్నికలర్ పద్ధతుల నిర్మాణ పద్ధతులు పరిశీలించి వచ్చారు.

* * *

బొంబాయి కాంతి లోక "హమ్ ... " ... ముందు విడుదల చేయాలని వారు

వస్తున్నారు. ఇది ముందు విడుదల అయితే ఇది ప్రథమ భారతీయ టెక్నికలర్ చిత్రం అవుతుంది. కో ప్రొడక్షన్ చిత్రం ఆగస్టు 15న విడుదల కావటం తప్పదని ప్రకటించబడింది. ఈ చిత్రం మద్రాసులో అశోక్, ... కుమారి ... వస్తున్నది.

* * *

ఈనెల 1వ తేదీతో హిందీ తార నర్గీసు 23 ఏళ్లు నిండాయట. ఈమె ఇప్పుడు ఒకేసారిగా 7 చిత్రాల్లో నటిస్తున్నది. ఇప్పటికే కుమారి 48 చిత్రాలలో కూడా నటించింది.

* * *

మద్రాసులో ఇండియన్ ఫిల్మ్స్ అనే సంస్థ కొత్తగా ప్రారంభింపబడినది. దాని యజమానులు ... ఒక నవలను ... కూడా ...

సంస్థవారు ఏర్పాట్లు చేసుకొంటున్నారు. వీరు రెండు భాషల్లో ఒక చిత్రం తీయడానికి నిశ్చయించారు. స్క్రిప్టు, నటీనటులు అంతా నిర్ణయమైనట్లు తెలుస్తున్నది.

* * *

ప్రగతి పిక్చర్సువారు "నాగు" అనే చిత్రం తెలుగులోను, అరవంలోను తీస్తున్నారు. నాగయ్య, డా॥ వి. వి. సుబ్బారావు, రామశర్మ, శివరావు, అద్దాల, నల్ల రామమూర్తి, జగన్ (కొత్తనటి), సీత, సురేఖ, రాణి, జయలక్ష్మి మొదలైనవారు నటిస్తున్నారు. డైరెక్టరు అద్దాల నారాయణరావు; కెమెరా రహమాన్; సంగీతం పెండ్యాల; అద్దుకూరి కోటేశ్వరరావు, కథ, డైలాగ్స్, పాటలు తాపీ ...; పర్యవేక్షణ శివరావు. వచ్చే నెల చిత్రీకరణ ప్రారంభం.

ప్రొడ్యూసర్లు:

నానాటికీ సినిమా పరిశ్రమ నశించిపోతోంది.
చిత్ర నిర్మాణం మరీమరీ దుర్భర మౌతోంది.
ప్రభుత్వం మామీద వేసింది లెక్కకన్ను.
లేదా దోచుకోవాలని వేస్తోంది పన్నుపై పన్ను.

అయినా ప్రజాక్షేమం మాకు ప్రధానం కాబట్టి
ఎలాగో ఈ కష్టాలోర్చుకున్నాం ఇన్నాళ్లు పట్టి.
మేం లేకపోతే గడిచేదెట్లా రోజులు లోకాలు
కావలిస్తే మానేసి చూడండి ఒక్క సినిమాలు.

సినిమాల పేరాలు తెలిపాడు ప్రతివాడు
నిష్కరుణంగా మమ్మల్ని తిట్టేవాడే అన్నాడు.
ప్రజలకోసమే కదా మేం సినిమాలు తీసేది?
అయినా నష్టం వస్తుంటే మేం ఏం చేసేది?

పడితోట్లు ఫలం ఏమి ప్రభుత్వానికి
ముట్టజెబుతున్నాం అట్టి పన్నులకి.
మంచి వినోదం పన్ను ఇంకే దేశంలో ఉంది?
ఏం చెప్పాలింక ప్రభుత్వ ప్రోత్సాహం లేంది?

ప్రతిదానికీ ప్రభుత్వందే తప్పనికాదు మా ఉద్దేశం
తిండి కరువైందంటే అది దేవుడు చేసిన మోసం.
బట్ట కరువైందంటే దానికి కార్మికుల దోషం.
కాని నీతి ప్రబలిందంటే ప్రజలదేకదా భాగం?

కాని మా చిత్రోద్యమాలు పడిపోటానికి
ప్రభుత్వంకే బాధ్యతే మొత్తానికి.
మామీద పన్నులు తీసేసి చూడమనండి
మా స్థాయి పెరగకపోతే అప్పుడనండి.

ప్రేక్షకులు:

మా మీద పన్నులు వెయ్యటం ఎవరికోసం?
మేం కదా అందరికీ అడుగున ఉండేవారం,
ఎంత వినోదం పన్నయినా పడేది మామీద.
ఎన్ని టన్నుల పన్నులైనా భరించేది మనమేవ.

—సినీశాస్త్రి.



ఆనాక్ ఇందిరా బాని 'సాయబ్బు' లో లాసవతాంశి.

ధర తగ్గింది

(5-వ పేజీ తరువాయి)

అర్థములేని ఆలోచనలకు అమరయ్య దిట్ట కోటాతీసుకునేవాళ్లు లేరని మిల్లువాళ్లు, యిచ్చేవాళ్లు లేరని కొట్టువాళ్ళు. ఇందులో ఏది నిజం. అమెరికానుంచి ఆహారధాన్యాలు వస్తూనే ఉన్నై, మిల్లులలో గుడ్డ మూల్గుతూనే ఉంది. రేషను షాపుల్లో గోధుమలు కాని, సరసమయిన ధరలకు సన్నగుడ్డ కాని తేవటం సామాన్య మానవుడికి సాధ్యం కావటంలేదు.

అమరయ్య ఆలోచనలో ఉన్నా పరిచితమయిన పాదాలు కొట్టుకు చేర్చినై.

"షావుకారుగారూ! ఇంట్లో చాలా యిబ్బందిగా ఉంది ఈవేళ జీతం యిప్పిస్తే చాలా సంతోషిస్తాను. జీతంతో పాటు నాకు యివ్వాల్సిన బోనసుకూడా యిస్తే చాలా సహాయము చేసినట్లవుతుంది"

"నాగాలు పోను మీకు నలభయిరూపాయలు వస్తయి ఇవిగో తీసుకోండి. ధరలన్నీ పడిపోయినయి. వ్యాపారము వెల్లకిలా పడేటట్టుంది. వచ్చే నెలనుంచి యిదివరకటి జీతం నలభైచొప్పన వాగుకోండి. ఈ సంవత్సరం బోనసుకూడా యివ్వలేను" అన్నాడు.

అమరయ్య నెత్తిన పిడుగు పడినట్లయింది. పాలు, పెరుగు, యింటిఅద్దె, చిల్లరకొట్టుబాకీ, చాకలి... ఖర్చులనుగురించి ఆలోచించలేకపోయాడు. భార్య అడిగిన చిట్టిపాప చిన్నచొక్కాసంగతి స్ఫురణకు వచ్చింది. కళ్ళనీళ్ళతో కాళ్ళీడ్చుకుంటూ కొంపజేరాడు. భర్త చేతిలోని ఖాళీసంచి, కళ్లనీళ్లు చూచి భార్య భ్రమరాంబ భయపడ్డది "అదేమిటండి అలా ఉన్నారు" అంది ఆదుర్దాగా.

"నీవు చెప్పింది అక్షరాలా నిజం. ధర తగ్గింది" అన్నాడు భార్య ముఖంలోకి పిచ్చిగా చూస్తూ.

"మీరు చెప్పేది సరిగ్గా చెప్పండి నాకు అర్థంకావటంలేదు"

"బజార్లో వస్తువుల ధరలు ఆకాశాన్ని అందుకుంటూనే ఉన్నై. అధికార్ల ఆందోళన, వర్తకులహంగామాల ఫలితంగా నా బోటివాళ్ళ జీవితపు ధరలు తగ్గినై. అమ్మే సరుకులో అణా తగ్గించని మా షావుకారు, ధరలు తగ్గినయ్యని నా జీతం తగ్గించి, బోనసు ఆపివేశాడు. అన్నాడు ఎదురుగా కన్పించే షావుకారు మూడవ అంతస్థుపై ఎగిరే మూడురంగుల జండావైపు చూస్తూ. ★

ఇంగిత జ్ఞానం

(26-వ పేజీ తరువాయి)

పని చెయ్యి, నేను గట్టుమీద కూర్చుంటాను'' అని నాగుల్ని బ్రతిమిలాడాడు. నాగులు అన్నగారు కదా అని అందుకు వప్పుకొని తాను పనిలోకి వెళ్లాడు.

ఇంకేం! రాముడు వెళ్ళి పొలం గట్టుమీద ఠీవిగా కూర్చున్నాడు. ఇంతలో ఆ దారిన గవరయ్య పోవడం చూచి రాముడు అతన్ని పిలచి 'ఏమండీ గవరయ్య గారూ! యీ మధ్య బొత్తిగా కనుపించడమే మానేశారు' అని పరామర్శించాడు. గవరయ్య పుట్టెడు దుఃఖంతో 'యీ మధ్య నాభార్య చనిపోయిందండీ! ముఖం చెల్లక బయటికి రావటంలేదు' అని చెప్పాడు. వెంటనే రాముడు అందుకొని 'అయ్యో! అలాగా పాపం, నిజంగా ఎంత గొప్ప యిల్లాలు అండీ ఆవిడ! ఆవిడ మీకే గాదు, ఊరి వారందరికీ భార్యలా మెలిగిందంటే నమ్మండి' అంటూ సానుభూతి ప్రకటించబోయాడు. తమ్ముడిలాగే. కాని రాముడి మాటలు వినగానే గవరయ్య మండిపడి 'ఓరి వెధవా! నా భార్యని పట్టుకుని ఊరి వారందరికీ భార్య అంటావా?' అని చెడామడా నాలుగు తన్నాడు. నాగులు కూడావచ్చి 'బాగా బుద్ధివచ్చిందా' అని నాలుగు చీవాట్లు వేశాడు దాంతో రాముడు లెంపలు వేసుకుని 'సోమూ! నాకీ ముళ్లకంచె పని వద్దులే! ఆపొలంపనే నాకు చాలని తనపని చేయుడానికి వెళ్ళిపోయాడు. ★

వ్యాఖ్యలు, విమర్శలు

(3-వ పేజీ తరువాయి)

ప్రాయోపవేశం ప్రారంభించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని గూర్చి పలువురికి ఆందోళన కలిగించారు. స్వరాష్ట్ర స్థాపన వంటి వుద్యమాలలో నిరశనవ్రతం వంటివి ప్రయోగించరాదని కాంగ్రెసు పెద్దలు అంటున్నారు. ఒక్కరుగాగాక ప్రజా వుద్యమంగా నడిపిస్తేనేకాని ఆంధ్రరాష్ట్ర స్థాపన సాధ్యపడేది కాదని కమ్యూనిస్టు నాయకులు ప్రకటనలు చరుస్తున్నారు.

ఇప్పటి కెన్నిసార్లో ఆంధ్రరాష్ట్రం వచ్చేస్తుందని అనిపించింది. ఎప్పటికప్పుడు ఏదో కాస్తపని జరిగిందంటే ఆంధ్ర రాష్ట్రం అవతరించటం సంభవమని తోచింది. ఇప్పుడు కూడా అలాగే ఆంధ్ర రాష్ట్రస్థాపన వాంఛిస్తున్న అన్ని పార్టీల వారూ మద్రాసుపై హక్కు వదులుకొంటున్నామంటూ సంయుక్త ప్రకటన ఒకటి చేస్తే ఆంధ్రరాష్ట్ర విభజన కలాపానికి ప్రభుత్వం పూనుకోవచ్చునని పిస్తున్నది. కానీ అన్ని పార్టీలవారూ యిలాటి ప్రకటన చేయటానికి కలిసి వస్తారా అనేది మాత్రం, ఎప్పటిలాగే అనుమానాస్పదం. పట్టుదలలకుపోయి, రాజధానికోసం పెనుగులాడి రాష్ట్రాన్నే వదులుకోవటం ఎంత అవివేకమో అందరూ గుర్తిస్తే అంతే చాలు. ★

డాన్ క్విక్ సెట్

(35-వ పేజీ తరువాయి)

యజమానికి పట్టిన దుర్గతికిచింతిస్తూ, ఆయన పడివున్నచోటికి చప్పున చేరుకొందామని తన గాడిదను అదిలించాడు. ఆ గాడిద పోగలిగినంత వడిగాపోయింది. డాన్ క్విక్ సెట్ పడివున్నచోటికి చేరాక శాంకో పాంజా డిగ్గున తన గాడిదమీదనుంచీ దిగి గబగబా "పోవద్దండీ అంటే విన్నారూ? అవి రాక్షసులు కావండీ. మామూలు గాలి మరలండీ అని నెత్తిన నోరు పెట్టుకు అరిచానే; విన్నారు? ఎంతలావు దెబ్బ తగిలిందీ? ఎంతలావు దెబ్బ తగిలిందీ!" అంటూ కంట తడిపెట్టుకొన్నాడు.

"వదరకుము. వదరకుము. రాక్షసులతో నే తలపెట్టిన యీ ఘోర యుద్ధమునందు అంతిమ విష యము నాదియేనని గుర్తించిన భూపాల మాంత్రికుడెవడో, నాకు రాబోవు కీర్తిని గురించి ఈర్ష్య వహించిన వాడై, అంతవరకును రాక్షసరూపములలో నున్న యీ దుండగీండ్రను, నేను ఈటె నెత్తుసరికి గాలి మరలుగా మార్చివేసినాడు. ఇందులకు సందియము లేదు. ఒక్కడైననూ రాక్షసుడు మిగులక వీరెల్లరూ క్షణకాలంబున గాలిమరల రూపము ధరించుట యనిన అది మంత్ర ప్రభావమే కాక అన్యమార్గంబుల సాధ్యమగునే!" అంటూ యింకా ఏమేమో అనబోతుంటే వంట్లో విరిగిన ఎముకఒకటి వున్నట్టుండి పెద్దగా బాధ పుట్టించింది.

శాంకో పాంజా తంటాలుపడి తగినన్ని వుపచారాలు చేసి వుండ చుట్టుకుపోయిన ఈ మనిషిని నింపాదిగా సరిదీసి 'రోజినాంటీ' వీపుమీదకి ఎక్కించాడు. మళ్ళీ యిప్పట్లో యింట్లోనివాళ్లకు తమ ముఖం చూపగూడదన్న అభిప్రాయంతో బయలుదేరిన మనుష్యులైన కారణంచేత, ఏమైతే అదే అవుతుందని యింటికి పోకుండా 'లాపిస్' వైపుకు దారి తీశారు. ఆవైపుకే వీళ్లు పోవటానికి కారణంలేక పోలేదు. ఆ ప్రాంతంలో అన్నిచోట్ల కంటే జన సమర్దం ఎక్కువ. జనసమర్దం ఎక్కువగా వుంటేనే అన్యాయాలు ఎక్కువగా జరిగేది. అలాంటి చోటికి పోతేనే డాన్ క్విక్ సెట్ వంటి వీరాగ్రే సరుడుకు చేతినిండా పని తగిలేది.

(ఇంకా వుంది)

రెండు మహానగరాలు

(7-వ పేజీ తరువాయి)

తిండిలేక చచ్చిపోయాడు—ఆడే యేవిఁటెలెండి—అన్నంలేక చస్తుండవోళ్ళు ఇంకా శానామంది వుండారు—చావాలిసినోళ్ళు కూడా ఇంకా శానామంది వుండారు—'

'అయితే యేమంటావ్? వాళ్ళందర్నీ నన్ను మేపమంటావా?'

'ఆళ్ళకి తిండెవరు బెట్టాలో దేవుడికి తెలియాలిగానీండి!— అదిగాదు దొరా నేను అడుగుతా వుండది; నా పెనివిఁటి పేరు మీద ఆణ్ణి పాతేసినచోట కుశంత రాయో కొయ్యముక్కో పాతించండి—ఏడ పాతేసిన్రో తెలీడానికి; అంతే; లేకుంటే, తిండి లేక నేను కూడా చస్తే ఆణ్ణి పాతేసినచోటే యెవరికీ గుర్తుండదు. రోజురోజుకీ తిండిలేక గుంపులుగుంపులుగా సత్తావుంటే యెవుణ్ణి యేడ పాతేసిన్రో యెట్టా తెలుస్తది.'

ఆ పిచ్చధోరణి విని బండివాడు ఆ స్త్రీని వెనక్కి పడ దోశాడు. కొరడాతో కొట్టి గుర్రాల్ని ముందుకు తోలాడు. ఆ స్త్రీ రిది ఆ స్మశానభూమిలోనే, ఆత్మలేని గుడ్డబొమ్మలా తిరుగాడుతోంది.

వసంతరాత్రి; మధుర మధురంగా పూలవాసనలు వ్యాపించుతున్నయ్. ఆ వాసనలు ఒక్క జమీందారుచుట్టూనే వ్యాపించటం లేదు; వర్షం మోస్తరుగా వీరూ వారూ అనే పక్షపాతం లేకుండా అందరి చుట్టూ వ్యాపించుతున్నయ్. పోస్టాఫీసుముందు కూర్చుని యింకా ఆ భూతాన్ని గురించి పలవలు చిలవలుగా అ వర్ణించుతున్న రోడ్డు కూలీచుట్టూ, అతని కబుర్లు వింటూన్న నాటుజనం చుట్టూకూడా వ్యాపిస్తూనేవున్నయ్. ఆ దయ్యం కథ వినగా వినగా భయమెత్తి ఒకరొకరే జారుకుంటున్నారు. గుడిసెల్లో దీపాలు కొంచెంసేపు మినుకు మినుకుమంటూ వెలిగి ఆపయిని ఆరిపోయినై. దీపాలు ఆరటం, ఆకాశాన నక్షత్రాలు పొడమటం చూస్తే ఆ దీపాలే జనాన్ని విడిచి ఆకాశానికి యెగిరిపోయాయేమో ననిపిస్తోంది.

ఒక బ్రహ్మాండమైన భవంతి ఆకాశంలోకి లేచివుంది. దానినీడలోకి వచ్చి జమీందారుబండి ఆగింది. ఆ భవంతి సింహద్వారం తెరుచుకుని లోపలనుంచి దీపాలు కనుపించుతున్నయ్. సింహద్వారం తెరుచుకుని బయటికివచ్చిన నౌకరుతో, జమీందారు.

'ఇంగ్లండునుంచి చార్లెస్ దొరగా రొచ్చాడా'— అన్నాడు.

'ఇంకా రాలేదండి.' 

అయిదెకరాలకోసం?

(22-వ పేజీ తరువాయి)

లోగా నరేంద్రుడయినాడు. అన్న మాటకు కట్టుబడ్డ రామన్‌ను ఎవరు శ్లాఘించరు?

జైలులో మన ఆంధ్రులతోబాటు మలబారువాళ్ళను కూడా మా బ్లాకులో త్రోసేరు. మలబారువాళ్ళకీ మాకూ పొత్తు కుదిరేది. మేము రాకపూర్వం ఆ బ్లాకులో అరవవాళ్ళను కూడా ఉంచితే, అరవవాళ్లూ, ఆంధ్రులూ కొట్టుకొన్నారట. అప్పటినుంచీ అరవలనీ, ఆంధ్రులనీ వేరు వేరు బ్లాకులలో ఉంచుతూ వచ్చారు.

నాలుగయిదు సంవత్సరాలతర్వాత మనకు దేశం వప్పగించి తెల్లవాళ్లు వెళ్లి పోతారని, మన కాంగ్రెసుప్రభుత్వమే దేశాన్ని పరిపాలిస్తుందని, జైలుకెళ్ళిన రాజకీయబాధితులకు భూములు పంచి పెట్టారనే ఆశ జైలులో ఉండగా నాకెప్పుడూ కలగలేదు. మరి నా సహచరులు తమకు రాబోయే దశనుగురించి కలలు కన్నారేమో నాకు తెలియదు. ఎలాగయినా అప్పుడు జైలులోని సహచరులంతా తమ జైలు నివాసంవల్ల బాగు పడ్డవారే. కొందరు ప్రభుత్వములో ఉన్నతోద్యోగాలు సంపాదించారు. మరి కొందరు తలకొక అయిదు, పది ఎకరాలు దానం స్వీకరించారు మరి నా కర్మమేం కాలిందీ? అడిగితే నీకూ పదెకరాలు రాక పోయిందా అని మీ రడగవచ్చు కాని నేనెప్పుడూ ఈ అయిదెకరాలు, పదెకరాల కాశపడి శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్ళ లేదు. ఫలమపేక్షించకుండా నా కర్తవ్య మనుకొన్నది చేశాను. మనకు స్వరాజ్యం వచ్చింది. మన మాశించిన ఫలమదే. దీనిలో వ్యక్తిగత లాభంకోసం ప్రాకులాడటం పరమనీచము అని నా అభిప్రాయము.

ఒకటిన్నర సంవత్సరాల జైలు జీవితాన్ని జోసఫ్‌దయవల్ల హాయిగా నెట్టుకు రాగల్గాను. నా శిక్షాకాలం పూర్తి అయిన తర్వాత నేను విడుదలపొందాను. జైలుదుస్తులు, పరికరాలు అధికార్లకు అప్పగించి నా పెందటిదుస్తులు, సామానులు అధికార్లవద్దనుంచి తీసుకొన్నాను. నూపరింటెండెంటు, నా పేరుతో వచ్చిన మని యార్డర్ల డబ్బు ఇచ్చాడు. ఆ డబ్బునుంచి జోసఫ్‌కు నేను ఇవ్వవలసిన బాకీ అణా పైసలతో ఇచ్చివేశాను బాకీ సుమారు నాలుగువందల రూపాయలదాకా అయింది. జోసఫ్ వెంటనే ఇంటికి పోనివ్వలేదు. బలవంతంచేసి రెండు మూడు రోజులు వాళ్ళ ఇంట్లో ఉంచి, తృప్తిగా భోజనం అతను నాకు చేసిన సహాయానికి ఎన్నో పెట్టాడు. ధన్యవాదాలు అర్పించాను. ఎన్ని నమస్కారాలు పెట్టి, ఎంతడబ్బు ఇచ్చినా, అతను నాకు జైలులో చేసిన సహాయానికి, ఋణంతీరుతుందా?

మా వూరు వెళ్ళి తిరిగి రెండువారాలలో వస్తానని జోసఫ్ కుమాట యిచ్చాను. చేబ్రోలు పొగాకు, గోంగూర మొదలైన రెండు మూడు వస్తువులు తిరిగి వచ్చేటప్పుడు తీసుకొనిరమ్మని అతను కోరాడు. నాతోపాటు గోపీ కూడా విడుదలయినాడు. ఇంకా జైలులో చాలామంది నా స్నేహితులకు శిక్షాకాలం పూర్తి కాలేదు. వాళ్ళందరికి ఇంటిదగ్గరనుంచి అనేకమయిన తినుబండారములు తెచ్చి ఇస్తానని వాగ్దానము చేశాను.

1944 సంవత్సరము మార్చి నెలలో నేను జైలునుంచి ఇంటికి తిరిగివచ్చినప్పుడు మా తల్లిదండ్రుల సంతోషానికి మితి లేదు. సరిగా రెండు వారములకు, జైలులో స్నేహితులకు వాగ్దానము చేసినప్రకారము, వారికి కావలసిన వస్తువులు తీసుకొని, చేబ్రోలు పొగాకుతోను, గోంగూరతోను, జోసఫ్ వద్దకు ఆలీపురం జైలుకు వచ్చాను. నేను తెచ్చినవన్నీ జోసఫ్‌కు చూపించి, ఈ వస్తువు ఫలానావారి కివ్వాలి, ఈ వస్తువు ఫలానావారి కివ్వాలి అని వివరముగా చీటీ వ్రాసి ఇచ్చాను. వాటినన్నిటినీ ఒక్కొక్కటే జైలులోనివాళ్ళకి చేర్పించటానికి జోసఫ్ ఒప్పుకొన్నాడు. ఒకడికి అవకాయ, ఒకడికి చింతకాయ—ఇలా అందరికీ అన్నివిధాల తినుబండారాలు పచ్చళ్లు తీసుకొచ్చాను.

కాని పాపం! దురదృష్టవంతుడు జోసఫ్. రెండు మూడురోజులు చిన్న వస్తువులు వరుసగా తన తలమీద టోపీలో పెట్టుకొని లోపలవాళ్ళ కందించాడు. వాళ్లు తమకు ఏయే వస్తువులు తెచ్చానో ఆ చీటీ చూపించమని జోసఫ్‌ను కోరారు. నాలుగవ రోజున జోసఫ్ ఆ చీటి జేబులో పెట్టుకొని తలమీద టోపీలో కొన్ని వస్తువులు పెట్టుకుని వెళ్తుండగా జైలు అధికారుల చేతిలో పట్టుబడ్డాడు. ముందు ఉద్యోగంనుంచి సస్పెండు చేసి విచారణ జరిపారు. జోసఫ్ నేరస్థుడని ఋజువయింది. డిస్మిస్ చేయటానికి అధికార్లు ప్రయత్నించారు. కాని పైఅధికార్ల నెలాగో ఆశ్రయించి శిక్ష తప్పించుకొన్నాడు. అతనిని చివరికి విశాఖపట్టణంలో పిచ్చిఆస్పత్రికి బదిలీ చేశారు. ఈ దెబ్బతో జోసెఫ్ మతి చలించింది. తరువాత నేను అప్పుడప్పుడు విశాఖ పట్టణం వెళ్లి జోసెఫ్‌ని చూసి వస్తుండేవాడిని.

బ్రిటిషు ప్రభుత్వం క్రింద నౌకరీ చేసినా, జోసెఫ్ నిజమైన దేశభక్తిని ప్రదర్శించాడని నేను అనుకుంటూ ఉంటాను. లేకపోతే తన ఉద్యోగం పోతుందేమో అని కూడా లెక్కచేయకుండా జైలుఅధికారుల కళ్లల్లో కారంకొట్టి మాకు సహాయం చేయగలిగేవాడా?"

కృష్ణారావు తన జైలుగాథను ముగించాడు.

అప్పుడు విధిలేక జైలుకు వెళ్లినవారు, ఆ అవకాశాన్ని ఇప్పుడు స్వార్థంకోసం ఉపయోగించుకొన్నారు. జైలుకు పోనివారుకూడా ఆ ఆగస్టుఉద్యమంలో జైలుకు పోయినట్లుగా దొంగసర్టిఫికెట్లు సృష్టించి ప్రభుత్వం భూములు దానం తీసుకొన్నారు కాలవైపరీత్యము!

ఆగస్టు ఉద్యమంలో పాల్గొని, స్వార్థరహితంగా దేశసేవచేసి, శ్రీకృష్ణజన్మస్థానాన్ని దర్శించి, ఆ అవకాశాన్ని ఇప్పుడు తమ స్వార్థంకోసం ఉపయోగించుకోకుండా ఉన్న కృష్ణారావు లాంటి దేశభక్తులు, భారతదేశంలో ఎంతమంది ఉన్నారో మనకెలా తెలుస్తుంది? ఇప్పుడు అధికారంలో ఉన్న మననాయకులే, తాము ప్రజల సేవకులము అని చెప్పుకొనే ఈ మంత్రులే, జైళ్లలోని తోటి దేశసేవకునితో ఈనాడు మాట్లాడటంగాని, వ్యవహరించటం గాని తక్కువ అనే భావనలో ఉన్నారు. ఇలాంటి గోముఖవ్యాఘ్రాలయిన నాయకులవల్ల ప్రజలు ఏమేలును ఆశించినా అది వ్యర్థమే.



Edited, Printed&Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St Madras.



వార్ధక్య రేఖలు

—ఛాయాచిత్రకారుడు : టి. వెంకటరామయ్యశాస్త్రి. (మద్రాసు

Regd. No. M. 4479.